RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :164 శనివారం , అక్టోబర్ 04, 2025, పేజీలు -20 వెల :5/-

## దసరా ధమాకా.. రాష్ట్రంలో రికార్డుస్థాయిలో మద్యం అమ్మకాలు



(తెలంగాణ పత్రిక ప్రతినిధి): దసర పండగ అంటేనే తెలంగాణ వ్యాప్తంగా ఫుల్ మద్యం అమ్మకాలు జరుగుతాయి. మందుబాబులు మత్తులో మునిగి తేలుతుంటారు. అయితే ఈసారి దసరా పండగ, గాంధీ జయంతి ఒకే రోజు రావడంతో మద్యం షాపులు మూతబడ్డాయి. కానీ, చాలా వరకూ ముందే రోజే మద్యం కొనుగోలు చేసి పండగ రోజు ఎంజాయ్ చేశారు. దీంతో మరోసారి రాష్ట్ర వ్యాప్తంగా మద్యం కొనుగోళ్లు రికార్డు స్థాయిలో జరిగాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఏకంగా రూ.419 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. ఇందులో సెప్టెంబర్ 30వ తేదీన రూ. 333 కోట్ల మద్యాన్ని మందుబాబులు కొనుగోలు చేయగా, అక్టోబర్ 1వ తేదీన రూ. 86 కోట్ల మద్యం- మిగతా2లో

## హైదరాబాద్ నుంచి స్వగ్రామాలకు

చౌటుప్పల్‌లో బారులుదీరిన వాహనాలు



(తెలంగాణపత్రికప్రతినిధి)

విజయదశమి పండుగకు స్వగ్రామాలకు వెళ్లే ప్రజలతో హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారి పై వాహనాల రద్దీ నెలకొంది. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా - మిగతా2లో

# స్వగ్రామంలో దసరా వేడుకలు

## పాల్గొన్న సీఎం రేవంత్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) దసరా ఉత్సవాలను సీఎం రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో ఘనంగా జరుపుకున్నారు. నాగర్ కర్నూలు జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డపల్లికి హెలికాప్టర్‌లో కుటుంబసభ్యులతో కలిసి ఆయన చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతోపాటు గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికి.. ఆయనపై పూల వర్షం కురిపించారు. అనంతరం ఆ గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత తన నివాసానికి రేవంత్ రెడ్డి చేరుకున్నారు. సాయంత్రం గ్రామంలోని దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. - మిగతా2లో






## బేగంపేటలో రక్షణ శాఖ మంత్రిరాజ్ నాథ్ సింగ్ కి స్వాగతం పలికిన అధికారులు, రాజకీయ నాయకులు..

-రక్షణశాఖ మంత్రికి లేఖ అందజేసిన ప్రజా ప్రతినిధులు.,
-సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు నిర్వహించాలి..
-కంటోన్మెంట్ నుండి తెలంగాణ ప్రభుత్వానికి యూజర్ ఛార్జీలు రూ.1,000 కోట్లు చెల్లించాలి మంత్రి పొన్నం..



(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్ పర్యటనలో భాగంగా బేగంపేట విమానాశ్రయంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కు పుష్ప గుచ్చాలు అందజేసి మర్యాద పూర్వకం గా స్వాగతం పలికిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్,లక్ష్మణ్,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్,బిజెపి అధ్యక్షులు రామ్ చందర్రావు,మేయర్ గద్వాల విజయలక్ష్మి,సిపి సజ్జనార్,జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, డిసిపి సాధన రష్మీ పెరుమాళ్, డిఫెన్స్ ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు..ఈసందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ కు లేఖ ఇచ్చిన హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్..హైదరాబాద్‌లోని కొన్ని రక్షణ భూములను కీలకమైన ప్రజా ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి విడిచిపెట్టడానికి సానుకూలంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని రక్షణ మంత్రిత్వ శాఖకు - మిగతా2లో

## కామారెడ్డిలో కత్తిపోట్ల కలకలం.. ఐదుగురికి గాయాలు..




(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

జిల్లా కేంద్రంలో అర్ధరాత్రి కత్తిపోట్ల కలకలం రేపాయి. స్థానికంగా ఏర్పాటు చేసిన శాస్త్రి దుర్గామాత దాండియా వద్ద రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో మద్యం మత్తులో ఉన్న యువకులు ఒకరిపై ఒకరు పరస్పరం కత్తులతో దాడి చేసుకున్నారు. ఈ దాడిలో ఐదుగురు యువకులకు చేతులు, పొట్ట, వీపు భాగలలో గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు - మిగతా2లో

## దసరా వేడుకుల్లో పాల్గొన్న మాజీ సీఎం కేసీఆర్




(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలుగు రాష్ట్రాల్లో దసరా సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్దఎత్తున ఆలయాలకు తరలివెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖులు సైతం పూజా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సైతం దసరా వేడుకల్లో పాల్గొన్నారు. దుర్గమ్మకి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌస్‌లో జరిగిన ఆయుధ పూజా కార్యక్రమంలో తన భార్య శోభతో కలిసి కేసీఆర్ పాల్గొన్నారు. తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కేసీఆర్ ఈ సందర్భంగా అమ్మవారిని కోరుకున్నారు ⟶ మిగతా2లో

# అలయ్ బలయ్...

## సంప్రదాయం కాదు.. తెలంగాణ ఆత్మ

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్, కిషన్ రెడ్డి, అర్జున్ రామ్ మేఘ్వాల్, జయంతి చౌదరి, బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ, బీజేపీ ఎంపీ లక్ష్మణ్, బీజేపీ ఎమ్మెల్యే సుజనా చౌదరి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, సీపీఐ నేత నారాయణ, ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎంపీ వి.హనుమంతావు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, టాలీవుడు ప్రముఖ నటులు నాగార్జున, బ్రహ్మానందం తదితరులు




(తెలంగాణ పత్రిక ప్రతినిధి) తెలంగాణ ఉద్యమ సమయంలో రాజకీయ నాయకుల మధ్య ఐక్యత కోసం బండారు దత్తాత్రేయ ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రతి ఏటా దసరా మరునాడు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. తెలంగాణ సంస్కృతి, ఆహారపు అలవాట్లను చాటిచెప్పేలా అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటారు. అయితే ఈసారి మాత్రం ఆపరేషన్ సిందూర్ థీమ్‌తో ఈ కార్యక్రమం జరుగుతోంది.తెలంగాణ ఆత్మ..అలయ్ బలయ్ ఒక సంప్రదాయం మాత్రమే కాదని.. తెలంగాణ ఆత్మని ఈ కార్యక్రమం నిర్వాహకులు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అభివర్ణి -మిగతా2లో

## దసరాకు వెళ్లొస్తూ.. అన్నదమ్ములు మృతి..




(తెలంగాణ పత్రిక ప్రతినిధి)

తుంగతుర్తి మండలం బండరామారం వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బైకు అదుపుతప్పి కిందపడటంతో.. బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలసులు సంఘటనా స్థలాని చేరుకున్నారు. అనంతరం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతి చెందిన వారిని తిరుమలగిరి మండలం మాలిపురం గ్రామానికి చెందిన వేముల నాగరాజు (26), వేముల కార్తీక్ (24)గా గుర్తించారు.మృతులిద్దరు-2లో

## కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు కీలకం: కిషన్‌రెడ్డి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు చాలా కీలకమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతి శాఖ అనేక రిఫార్మ్స్ తీసుకువస్తోందని చెప్పుకొచ్చారు. కొత్త సమస్యలు వచ్చే అవకాశం ఉందని... వాటిని సమర్థవంతంగా ఎదుర్కొవాలని సూచించారు. బ్రిటిష్ చట్టాలు ఇప్పటికీ అమలు అవుతున్నాయని తెలిపారు. వర్తమాన ప్రజల ఆలోచనలకు అనుగుణంగా చట్టాలు తేవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ -మిగతా2లో

## వచ్చే ఎన్నికల్లో నేను పోటీ చేయను

### జగ్గారెడ్డి షాకింగ్ కామెంట్స్

(తెలంగాణపత్రికప్రతినిధి) అంబేద్కర్ స్టేడియంలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రావణ దహనాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జగ్గారెడ్డి దంపతులు, టిపిసిసి సీనియర్ నేత జెట్టి కుసుమ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లా డుతూ, వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేయబోనని స్పష్టం చేశారు. తన భార్య నిర్మల సంగారెడ్డి నియో జకవర్గం నుంచి పోటీ చేస్తారని తెలిపారు. పదేళ్ల తర్వాత మళ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని -మిగతా2లో







## తెలంగాణకు భారీ వర్ష సూచన

### అన్ని జిల్లాలకు అలర్ట్

(తెలంగాణపత్రికప్రతినిధి) ఉత్తర వాయువ్య దిశలో కదిలే వాయుగుండం దక్షిణ ఒడిస్సా, ఉత్తర ఆంధ్రకోస్తా తీరాన్ని దాటింది. దీని ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై పడనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. అక్కడక్కడ తేలికపాటి ఉరుములు, మెరుపులతో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో-2లో

## పాత రూల్స్‌కు గుడ్‌బై..

### చెక్ క్లియరెన్స్‌కు కొత్త విధానం



(తెలంగాణపత్రికప్రతినిధి) చెక్ క్లియరెన్స్ విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త నిబంధనలను అమలు చేయనుంది. ఈ కొత్త విధానం ద్వారా చెక్‌లు కేవలం కొన్ని గంటల్లోనే క్లియర్ అవుతాయి. గతంలో చెక్‌లు క్లియర్ కావడానికి రెండు పని దినాలు పట్టేవి. కానీ, అక్టోబర్ 4 నుంచి అమలులోకి వచ్చే కొత్త విధానంతో, ఒకే రోజులో కొన్ని గంటల్లోనే మీ చెక్ క్లియర్ అవుతుంది. ఈ విధానం చెక్ ట్రంకేషన్ సిస్టమ్ ఆధారంగా పనిచేస్తుంది. చెక్‌ను భౌతికంగా బ్యాంకుకు పంపాల్సిన అవసరం లేదు. చెక్ ఫోటో వివరాలు డ్రాయీ బ్యాంకుకు పంపబడతాయి. దీనివల్ల క్లియరెన్స్ వేగవంతం అవుతుంది. బ్యాంక్ వంటి ప్రైవేట్ బ్యాంకులు ఈ మార్పును స్వాగతిస్తూ, తమ కస్టమర్లకు కొత్త విధానాల గురించి సమాచారం అందిస్తున్నాయి.చెక్‌ల భద్రతను పెంచడానికి పాజిటివ్ పే సిస్టమ్‌ను తప్పనిసరి చేసింది. ఈ విధానంలో రూ.50,000 కంటే ఎక్కువ విలువైన చెక్‌ల కోసం కస్టమర్లు ముందుగానే కొన్ని వివరాలు బ్యాంకుకు సమర్పించాలి. -మిగతా2లో

## దసరా ధమాకా.. రాష్ట్రంలో రికార్డుస్థాయిలో మద్యం అమ్మకాలు

-మొదటిపేజీ తరువాయి

అక్టోబర్ 1వ తేదీన రూ. 86 కోట్ల మద్యం సేల్స్ జరిగాయి. ఇక సెప్టెంబర్ 26 తేదీ నుంచి మద్యం అమ్మకాలు రెట్టింపు అయ్యాయి. శుక్రవారం మళ్లీ మద్యం దుకాణాలు తెరుచుకోవడంతో మద్యం విక్రయాలు ఊపందుకున్నాయి. ఈ ఒక్కరోజే రూ.300 కోట్ల మద్యం కొనుగోళ్లు జరగవచ్చని అంచనా వేస్తున్నారు.

## దసరా వేడుకుల్లో పాల్గొన్న మాజీ సీఎం కేసీఆర్

-మొదటిపేజీ తరువాయి

తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కేసీఆర్ ఈ సందర్భంగా అమ్మవారిని కోరుకున్నారు. ఈ పూజలో కేటీఆర్ దంపతులతోపాటు కుటుంబసభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ఇక ఫామ్ హౌస్‌లో కేసీఆర్‌తో మాజీ హోంమంత్రి మహబూబ్ అలీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు మహబూబ్ అలీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## కామారెడ్డిలో కత్తిపోట్ల కలకలం.. ఐదుగురికి గాయాలు..

-మొదటిపేజీ తరువాయి

వెంటనే స్థానికులు పోలీసులకు సమచారం అందించారు. సమాచారం అందుకన్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని రెండు గ్రూపులను చెదరగొట్టారు. అనంతరం గాయపడిన యువకులను చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డ వారిని రాహుల్, మణిరాజు, మణికంఠ, కిరణ్, బాలాజీలుగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. దీంతో స్థానికులు.. భయాందోళనకు గురయ్యారు.

## దసరాకు వెళ్లొస్తూ.. అన్నదమ్ములు మృతి..

-మొదటిపేజీ తరువాయి

మృతులిద్దరు అన్నదమ్ములుగా పోలీసులు చెప్పారు. నాగరాజు హైదరాబాద్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. తుంగతుర్తిలో అమ్మమ్మ ఇంటికి దసరాకు వచ్చి తిరిగి వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో జరిగినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. అన్నదమ్ముల మృతితో మాలిపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## వచ్చే ఎన్నికల్లో నేను పోటీ చేయను

-మొదటిపేజీ తరువాయి

అదేవిధంగా యువతకు పిలుపునిస్తూ, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. వాటికి బానిసలయి జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. అంతేకాదు అతివేగంతో వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## బేగంపేటలో రక్షణ శాఖ మంత్రిరాజ్ నాథ్ సింగ్ కి స్వాగతం

-మొదటిపేజీ తరువాయి

రక్షణ మంత్రిత్వ శాఖకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న హైదరాబాద్,సికింద్రాబాద్ లో నివసిస్తున్న ప్రజలకు కీలకమైన మౌలిక సదుపాయాల అవసరాలను తీర్చడంలోపౌర సౌకర్యాలను మెరుగుపరచడంలో రక్షణ శాఖ భూములు ఎంతగానో ఉపయోగపడతాయి అన్ని కంటోన్మెంట్ నుండి తెలంగాణ ప్రభుత్వానికి యూజర్ ఛార్జీల భాగం కింద దాదాపు రూ.1,000 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి.ఈ బకాయిలను సకాలంలో క్లియరెన్స్ చేయడం వలన రక్షణ శాఖ పరిధిలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ప్రజా మౌలిక సదుపాయాలు కల్పించడం వారికి అవసరమైన పౌర సేవలు కొనసాగించడంలో రాష్ట్ర ప్రభుత్వానికి మద్దతు లభిస్తుంది.ప్రజా వినియోగం కోసం కొన్ని రక్షణ భూములను ఇవ్వడానికి అంగీకరించినందుకు భారత ప్రభుత్వానికి మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. అయితే ఈ భూములను అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని అభ్యర్థించారు.నగర అభివృద్ధికి మరియు ప్రజా సౌకర్యానికి అధిక ప్రాముఖ్యత కలిగిన కొనసాగుతున్న మౌలిక సదుపాయాలు , మొబిలిటీ ప్రాజెక్టులను అమలు చేయడానికి ఈ భూమార్పిడి కీలకం,గత కొన్ని సంవత్సరాలుగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికలు జరగడం లేదని మీ దృష్టికి తీసుకెళ్లారు.ప్రజాస్వామ్య పాలన,స్థానిక ప్రాతినిధ్యం దృష్ట్యా, ఈ ఎన్నికలను వీలైనంత త్వరగా నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని లేఖ లో పొన్నం ప్రభాకర్ కోరారు..

## ఘనంగా విజయదశమి వేడుకలు

**దేవరుప్పుల, అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక):**





మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం ప్రజలు విజయదశమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రధాన కూడలీల వద్ద దసరా పండుగ వేడుకలను సొరకాయ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. కొన్ని గ్రామాలలో యాటను నరికే ఆనవాయితీ ఉన్నప్పటికీ, దసరా పండుగ గాంధీ జయంతి రోజున రావడం వల్ల జీవహింస చేయరాదనే విషయంతో సొరకాయలను కట్ చేసి పండుగను జరుపుకున్నారు. అదేవిధంగా మద్యం షాపులు బంద్ ఉన్నప్పటికీ ముందు రోజే సమకూర్చుకున్నారు. ఆయా గ్రామాల్లో విజయదశమి ఉత్సవాలు జరుపుకొని జమ్మి చెట్టు వద్దకు వెళ్లి జమ్మి తీసుకొని వచ్చి ఒకరినొకరు జమ్మి పెట్టుకొని సోదరా భావాన్ని తెలియజేశారు. ఆలయాల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# స్వగ్రామంలో దసరా వేడుకలు.. పాల్గొన్న సీఎం రేవంత్

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత తన నివాసానికి రేవంత్ రెడ్డి చేరుకున్నారు.దసాయంత్రం గ్రామంలోని దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక కట్టమైసమ్మ దేవాలయంలో ఆయన పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి జమ్మిచెట్టు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు స్వగ్రామంలో దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటున్నారని సమాచారం అందడంతో .. ఆ పరిసర గ్రామాల ప్రజలంతా కొండారెడ్డిపల్లెకు భారీగా తరలివచ్చారు. దీంతో ఆ గ్రామం జనసంద్రంగా మారింది. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కొండారెడ్డిపల్లెలో భారీగా పోలీసులు మోహరించారు.

# హైదరాబాద్ నుంచి స్వగ్రామాలకు

-మొదటిపేజీ తరువాయి

విజయదశమి పండుగకు స్వగ్రామాలకు వెళ్లే ప్రజలతో హైదరాబాద్ - విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ నెలకొంది. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని 65వ నం బరు జాతీయ రహదారి మీదుగా వాహనాల న్నీ పట్నం నుంచి పల్లెలవైపు బారులు తీరాయి. చౌటుప్పల్ మండలం పంతంగి టోల్‌గేట్ వద్ద దసరా రద్దీ నెలకొంది. టోల్‌గేటు వద్ద వాహనాలు బారులు తీరాయి. 16గేట్లకు గాను 10 గేట్ల ద్వారా వాహనాలను విజయవాడ వైపు పంపించారు. సాధారణ రోజుల్లో 30వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా దసరా నేపథ్యంలో 20వేల వాహనాలు అదనంగా బయలు దేరాయి. యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని ఎనహెచ-163రహదారి(హైద్రాబాద్-భూపాపల్లి) గూడూరు టోల్‌ప్లాజా వద్ద వాహనాల రద్దీ కొనసాగింది. సాధారణ రోజుల్లో 19వేల వాహనాలు రాకపోకలు కొనసాగించగా, బుధవారం అదనంగా మరో నాలుగు వేల వాహనాలు రాకపోకలు సాగించినట్లు టోల్‌ప్లాజా సిబ్బంది తెలిపారు. సాధారణ రోజుల్లో 19వేల నుంచి 21వేల వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుండగా దసరా పండుగ సందర్భంగా 23వేల నుంచి 25వేల వాహనాలు టోల్‌ప్లాజా గుండా రాకపోకలు కొనసాగించి ఉంటాయని బీబీనగర్ టోల్‌ప్లాజా సిబ్బంది తెలిపారు. వాహనాదారులకు ఇబ్బందులు కలగకుండా వరంగల్ వైపు ఉన్న 6టోల్ గేట్లకు అదనంగా 2గేట్లను తెరిచి వాహనాలను పంపించారు.

# అలయ్ బలయ్ సంప్రదాయం కాదు.. తెలంగాణ ఆత్మ: బండారు దత్తాత్రేయ

-మొదటిపేజీ తరువాయి

స్వదేశీ భావనతో ముందుకు వెళ్లాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. సేంద్రీయ వ్యవసాయం వైపు అడుగులు వేయాలంటూ రైతులకు ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ చరిత్రలో ప్రతీ మార్పులో యువత కీలకపాత్ర పోషించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు బండారు దత్తాత్రేయ సూచించారు. పరిపాలన సౌలభ్యం కోసమే.. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. పరిపాలన సౌలభ్యం కోసమే రాష్ట్రాల విభజన జరిగినట్లు పేర్కొన్నారు. ప్రాంతాలకు అతీతంగా కలిసికట్టుగా ఉండాలంటూ తెలుగు రాష్ట్రాల ప్రజలకు పిలుపు నిచ్చారు. యువత సనాతన ధర్మం వైపు చూస్తుందన్నారు. మనకు దసరాతోపాటు జీఎస్టీ పండగ వచ్చిందని తెలిపారు. పెరిగిన ధరలు తగ్గించి ప్రధాని మోదీ రికార్డు సృష్టించారని చెప్పారు. దసరా రోజు అందరి నుంచి ఆశీర్వాదం తీసుకోవడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు. అయితే బయట రాజకీయ నేతలు చాలెంజ్‌లు విసురుకుంటారు.. కానీ పండగ పూట ఒకే వేదికపైకి తీసుకు వచ్చి కలుసుకునే విధంగా ఏర్పాటు చేసిన కార్యక్రమమే అలయ్ బలయ్ అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

# కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు కీలకం: కిషన్‌రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు చాలా కీలకమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతి శాఖ అనేక రిఫార్మ్స్ తీసుకువస్తోందని చెప్పుకొచ్చారు. కొత్త సమస్యలు వచ్చే అవకాశం ఉందని... వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. బ్రిటిష్ చట్టాలు ఇప్పటికీ అమలు అవుతున్నాయని తెలిపారు. వర్తమాన ప్రజల ఆలోచనలకు అనుగుణంగా చట్టాలు తేవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలోచిస్తున్నారని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లోని బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో ఆ పార్టీ స్టేట్ లీగల్ సెల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు, ఎంపీలు కే.లక్ష్మణ్, రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు.దఅర్జున్ రామ్ మేఘవాల్ ఐఏఎస్‌గా ఉన్నప్పటికీ రాజీనామా చేసి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారని ప్రశంసించారు. బీజేపీ శ్రేణులు కేంద్ర ప్రభుత్వ ఇమేజ్ పెంచే ప్రయత్నం చేయాలని దిశానిర్దేశం చేశారు. కేంద్రం పాలసీలకు అనుగుణంగా కోర్టుల్లో మనం వాదిస్తామనేది చాలా కీలకమని తెలిపారు. రానున్న మూడేళ్లు మోదీ ప్రభుత్వానికి చాలా కీలకమని ఉద్ఘాటించారు. అందుకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని మార్గనిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వ స్టాండ్ బలంగా వినిపించేందుకు ఎఫర్ట్ పెట్టాలని సూచించారు. తెలంగాణలో అధికారంలోకి బీజేపీ రావాలి అంటే అందరం కలిసి కట్టుగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు కిషన్‌రెడ్డి.

**కాలం చెల్లిన చట్టాలను ప్రధాని మోదీ రద్దు చేశారు: ఎంపీ లక్ష్మణ్**

కాలం చెల్లిన చట్టాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ రద్దు చేశారని బీజేపీ ఎంపీ కే.లక్ష్మణ్ తెలిపారు. దేశాన్ని ఆర్థికంగా విచ్ఛిన్నం చేసేందుకు ఇతర దేశాలు కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. ప్రధాని మోదీ విజనరీ లీడర్ కాబట్టి వేగంగా స్పందిస్తున్నారని చెప్పుకొచ్చారు. జీఎస్టీ తగ్గింపుతో మోదీ దీపావళి వెలుగులను పేదల ఇళ్లల్లో నిప్పుతున్నారని వివరించారు. అగ్రదేశాలు అడ్డగోలు టారిఫ్‌లతో భారతదేశాన్ని ఉక్కిరిబిక్కిరి చేయాలని చూస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇండియా ఎదుగుదలను చాలా దేశాలు జీర్ణించుకోలేక పోతున్నాయని ఫైర్ అయ్యారు. స్వదేశీ వస్తువుల వినియోగించడం ద్వారా.. భారతదేశ ఆదాయం ఇతర దేశాలకు వెళ్లకుండా ఉంటుందని వెల్లడించారు. దీని ద్వారా పెట్టుబడులు పెరుగుతాయని... ఇతరులకు ఉపాధి కలుగుతోందని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

**న్యాయవాదులకు భద్రత కల్పించే చట్టాలు రావాలి: రాంచందర్ రావు**

ప్రజలకు త్వరితగతిన న్యాయం దక్కాలని గత చట్టాలను రద్దు చేసి.. భారత న్యాయ సంహిత చట్టాలను మోదీ సర్కార్ తెచ్చిందని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు తెలిపారు. హైదరాబాద్ నడి రోడ్డుపై గతంలో ఓ న్యాయవాది దంపతులను నరికి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసు వేసిన వాళ్లను వెనక్కి తీసుకోకపోతే హత్య చేశారని చెప్పుకొచ్చారు. ఈ కేసులో సీబీఐ దర్యాప్తు ప్రస్తుతం జరుగుతోందని వివరించారు. న్యాయవాదులకు భద్రత కల్పించే చట్టాలు దేశంలో రావాలని రాంచందర్ రావు ఆకాంక్షించారు.

# తెలంగాణకు భారీ వర్ష సూచన.. అన్ని జిల్లాలకు అలర్ట్

-మొదటిపేజీ తరువాయి

మెరుపులతో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని చెప్పింది. సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రికొత్తగూడెం, మహబూబాబాద్, జనగామ, వరంగల్, హనుమకొండ, ములుగు, భూపాలపల్లి, కరీంనగర్, పెద్దపల్లి, మంచిర్యాల, జగిత్యాల, హైదరాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు పడుతాయని వెల్లడించింది. మరోపైపు ఏపీలో వర్షాలు దంచికొడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉత్తర కోస్తాకు ఆనుకొని ఉన్న గోపాల్‌పూర్ సమీపంలో వాయుగుండం తీరం దాటినట్లు విశాఖ వాతావరణ శాఖ తెలిపింది. క్రమంగా ఉత్తర వాయువ్య దిశగా పయనిస్తూ.. బలహీనపడుతోందని పేర్కొంది. ఈ మేరకు ప్రస్తుతం ఉత్తరకోస్తా జిల్లాల్లో.. వర్షం తగ్గుముఖం పట్టినట్లు సమాచారం. అయితే.. రేపు(శనివారం) పలుచోట్ల చెదురుమదురుగా వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు చెప్పింది. ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉన్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# పాత రూల్స్‌కు గుడ్‌బై.. అక్టోబర్ 4 నుంచి చెక్ క్లియరెన్స్‌కు కొత్త విధానం

-మొదటిపేజీ తరువాయి

చెక్ క్లియరెన్స్ విషయంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్త నిబంధనలను అమలు చేయనుంది. ఈ కొత్త విధానం ద్వారా చెక్‌లు కేవలం కొన్ని గంటల్లోనే క్లియర్ అవుతాయి. గతంలో చెక్‌లు క్లియర్ కావడానికి రెండు పని దినాలు పట్టేవి. కానీ, అక్టోబర్ 4 నుంచి అమలులోకి వచ్చే కొత్త విధానంతో, ఒకే రోజులో కొన్ని గంటల్లోనే మీ చెక్ క్లియర్ అవుతుంది. ఈ విధానం చెక్ ట్రంకేషన్ సిస్టమ్ ఆధారంగా పనిచేస్తుంది. చెక్‌ను భౌతికంగా బ్యాంకుకు పంపాల్సిన అవసరం లేదు. చెక్ ఫోటో వివరాలు డ్రాయీ బ్యాంకుకు పంపబడతాయి. దీనివల్ల క్లియరెన్స్ వేగవంతం అవుతుంది. బ్యాంక్ వంటి ప్రైవేట్ బ్యాంకులు ఈ మార్పును స్వాగతిస్తూ, తమ కస్టమర్లకు కొత్త విధానాల గురించి సమాచారం అందిస్తున్నాయి.చెక్‌ల భద్రతను పెంచడానికి పాజిటివ్ పే సిస్టమ్‌ను తప్పనిసరి చేసింది. ఈ విధానంలో రూ.50,000 కంటే ఎక్కువ విలువైన చెక్‌ల కోసం కస్టమర్లు ముందుగానే కొన్ని వివరాలు బ్యాంకుకు సమర్పించాలి. వాటిలో అకౌంట్ నంబర్, చెక్ నంబర్, చెక్ తేదీ, చెక్ మొత్తం లబ్ధిదారుడి పేరు తెలియజేయాలి. ఈ వివరాలను చెక్ డిపాజిట్ చేయడానికి కనీసం 24 పని గంటల ముందు బ్యాంకుకు ఇమెయిల్ ద్వారా పంపించాలి.

బ్యాంక్ వాటిని ధృవీకరించిన తర్వాత, చెక్ వివరాలు సరిపోలితే క్లియర్ అవుతుంది. ఒకవేళ వివరాలు సరిపోలకపోతే, చెక్ తిరస్కరించబడుతుంది. మీరు మళ్లీ వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. రూ.5 లక్షల కంటే ఎక్కువ విలువైన చెక్‌లకు పాజిటివ్ పే సిస్టమ్ తప్పనిసరి. అయితే రూ.50,000 పైన ఉన్న చెక్‌లకు దీనిని ఉపయోగించమని బ్యాంకులు సిఫార్సు చేస్తున్నాయి.

**చెక్ బౌన్స్ కాకుండా జాగ్రత్తలు**

చెక్ బౌన్స్ కాకుండా ఉండాలంటే, మీ బ్యాంక్ ఖాతాలో తగినంత బ్యాలెన్స్ ఉంచుకోవాలి. అలాగే, చెక్‌లోని వివరాలను కూడా జాగ్రత్తగా నింపాలి. మొత్తాన్ని అక్షరాల్లో, అంకెల్లో సరిగ్గా రాయాలి చెక్ తేదీ సరైనదిగా ఉందో లేదో చూసుకోవాలి లబ్ధిదారుడి పేరు, మొత్తంలో ఎలాంటి దిద్దుబాట్లు ఉండకూడదుమీ సంతకం బ్యాంక్ రికార్డులతో సరిపోలాలిఈ చిన్న జాగ్రత్తలు మీ చెక్ తిరస్కరణను నివారిస్తాయి

# చెడు పై మంచి విజయానికి సూచిక రావణ దహనం కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 3 తెలంగాణ పత్రిక






అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తుల సమక్షంలో ఘనంగా రావణ దహనం కార్యక్రమం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఆనందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా రావణ దహనానికి నిప్పంటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు భక్తులకు, ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తరువాత మాట్లాడుతూ కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు రావణ దహనం అనేది చెడుపై మంచి విజయానికి ప్రతీక. సమాజంలో సత్యం, ధర్మం, న్యాయం ఎల్లప్పుడూ నిలుస్తాయి. ఇలాంటి సాంప్రదాయ పండుగలు మనలో ఐక్యతను పెంచడమే కాకుండా, ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి, సానుకూలతను అందిస్తాయి. దసరా పండుగ మనలో ఉన్న చెడు ఆలోచనలు, చెడు అలవాట్లను దహనం చేసి సత్పథంలో నడిపించాలి అని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సబ్ జైల్ లో ఖైదీల సంక్షేమ దినోత్సవం

- పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ, జైలర్ మొగిలేష్.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 2






గాంధీ జయంతి పురస్కరించుకొని స్థానిక స్పెషల్ సబ్ జైల్,జగిత్యాల నంధు ఖైదీల సంక్షేమ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీనియర్ సివిల్ జడ్జి వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ హాజరైనారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జైలు పర్యవేక్షణాధికారి మొగిలేష్ మాట్లాడుతూ గాంధీజీ బాటలో అందరూ నడుచుకొని, గాంధీజీ కలలు కన్న స్వరాజ్య స్థాపనకు, ప్రతి పౌరుడు కృషి చేయాలని, జైళ్ళలో ఖైధీల సంక్షేమం కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. సీనియర్ సివిల్ జడ్జి వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ మాట్లాడుతూ ఖైధీలు గాంధీ మార్గం లో నడిచి సమాజం లో సత్ప్రవర్తన తో నడుచుకోవాలన్నారు. శాంతి, అహింసా అనే ఆయుధాలు అదర్శముగా తీసుకొని ప్రతి ఒక్కరు నేర రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. అలాగే ఖైధీలు అందరూ జైళ్లశాఖ చేపడుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని సమాజంలో భాధ్యతాయుతమైన పౌరులుగా జీవించాలని అన్నారు. ఈ సందర్భంగా ఖైధీలకు పండ్లు,మిఠాయిలు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమం లో చీఫ్ లీగల్ ఎయిడ్ డీఫెన్స్ కౌన్సిల్ చంద్ర మోహన్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాచకొండ శ్రీరాములు,జైలు సిబ్బంధి పాల్గొన్నారు.

# యశ్వంతరావు పేటలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం ధ్వంసం

- గాంధీ పుట్టినరోజు నాడే జాతిపితకు అవమానం జరిగింది
- పోలీసులకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు
- సాయంత్రం కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేసి గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు

వెల్దుర్తి మండల ప్రతినిఅక్టోబర్,02 (తెలంగాణ పత్రిక):








గాంధీ పుట్టిన రోజు నాడే జాతిపితకు అవమానం జరిగింది. మెదక్ జిల్లావెల్దుర్తి మండలం యశ్వంత్ రావు పేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేశారు. ఉదయం విగ్రహం ధ్వంసం చేసిన విషయాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. అదే చోట సాయంత్రం కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేసి గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీ విగ్రహం ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఒక జాతీయ పార్టీకి చెందిన నాయకులు గాంధీ విగ్రహం ధ్వంసం చేసినట్టు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యుల పై చర్య తీసుకోవాలని యశ్వంతరావు పేట గ్రామ ప్రజలు పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా ధమ్మచక్ర పరివర్తన్ దినోత్సవ వేడుకలు

- ఆకట్టుకున్న యువకుల నృత్యాలు

ముధోల్,03అక్టోబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం ధమ్మచక్ర పరివర్తన దినో త్సవం వేడుకలను బౌద్ధ ఉపాసకులు, అంబేద్కర్ అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1956 అక్టోబర్14న నాగపూర్ దీక్ష భూమిలో ఐదు లక్షల అనుయాయులతో బౌద్ధ ధర్మాన్ని స్వీకరించడాన్ని పురస్క రించుకొని ప్రతి సంవత్సరం ధమ్మచక్ర పరివర్తన దినోత్సవ వేడుకలను జరు పుకోవడం ఆనవాయితీగా వస్తుంది. బౌద్ధులు, దళిత సంఘాల నాయకులు గౌతమ బుద్ధుడు, బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు ప్రత్యేకంగా అ లంకరించిన వాహనంపై ప్రతిష్టించి మండల కేంద్రం లోని గాంధీ చౌక్, మజీద్ చౌక్, తాసిల్ రోడ్, బ్రాహ్మణ గల్లి, పాత బస్టాండ్ మీదుగా శోభాయాత్ర నిర్వహించారు. యువకులు, చిన్నారులు బ్యాండ్, సౌండ్ సిస్టంల ముందు చేసిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకు న్నాయి. అంతకుముందు బుద్ధ విహా ర్, కమ్యూనిటీ హాల్ లో, అంబేద్కర్ భవనాల్లో పంచశీల జెండాను ఆవి ష్కరించి పంచశీల త్రిశరణ పూజలు చేశారు. ధర్మ చక్ర పరివర్తన దినోత్సవ శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో ఎస్సై బిట్ల పెర్సిస్ పోలీసులు గట్టి బందోబస్తు ఏ ర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దళి త సంఘాల నాయకులు, యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు






పెద్దపల్లి, నియోజకవర్గ అక్టోబర్ 02 (తెలంగాణ పత్రిక)

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం రోజున ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ తిప్పరాజు రమేష్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, మహాత్ముడిని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు నడవాలి అన్నారు. శాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాధించవచ్చని అన్నారు. అనంతరం గాంధీనగర్ లోని గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దన్నాయక్ దామోదర్ రావు,అనుమల బాబురావు,ఉట్ల వరప్రసాద్,పల్ల సురేష్, టికే ప్రభాకర్,న్యాతరి శ్యామ్ సుందర్,కాసర్ల రాజమౌళి, నాయకులు వార్డు ప్రజలు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దసరా సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్






పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 3 తెలంగాణ పత్రిక

దసరా పండుగను పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలోని మైత్రి స్టేడియం లో గురువారం సాయంత్రం నిర్వహించిన దసరా సంబరాల్లో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిహెచ్ ఎంసి కార్యాలయం వద్ద నిర్వహించిన ద్వజారోహన కార్యక్రమంలో పాల్గొని, జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహించిన శమీ పూజలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, పురప్రముఖులతో కలిసి మైత్రి స్టేడియంలో నిర్వహించిన రావణాసుర దహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిర్వహించి దసరా పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వేత్త చాగంటి సతీమణి అకాల మరణం

మఠంపల్లి, అక్టోబర్ 3(తెలంగాణ పత్రిక)



సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త చాగంటి వెంకటేశ్వరరావు సతీమణి చాగంటి శివరంగ లక్ష్మి శుక్రవారం తెల్లవారుజామున అకాల మృతి చెందారు. రాజకీయ పరంగా తన భర్త వెంకటేశ్వరరావు చొరవతో టిడిపి నుండి మఠం పల్లి జడ్పిటిసి అభ్యర్థిగా పోటీచేసి స్వల్ప ఓట్లతేడాతో ఓటమి చవి చూశారు. అప్పటి నుండి చాగంటి అంటే మండలంలో ప్రత్యేక స్థానం తన అభిమానుల చోటుచేసుకున్నారు. చాగంటి శివరంగ లక్ష్మి అకాల మరణం పట్ల పలువురు పారిశ్రమిక వేత్తలు, పలుపార్టీలకు చెందిన ప్రముఖులు, మండల ప్రజలు, గ్రామస్థులు సంతాపం వ్యక్తం చేశారు.

## స్థానిక ఎన్నికలకు సంక్షేమ పథకాలే మా బలం:మాలోతు సక్రు నాయక్

అక్టోబర్ 3(తెలంగాణ పత్రిక)



రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం పై మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాలోతు సక్రు నాయక్ ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల మనసు గెలుచుకున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక, పరి పాలనా వ్యవస్థలు దెబ్బతిన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌరసరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ల ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించామన్నారు. 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, బోనస్, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత సన్నబియ్యం బియ్యం పంపిణీ, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, వడ్డీలేని రుణాలు వంటి పథకాలను వివరించారు.

## ప్రతి ఒక్కరు మహనీయుని అడుగుజాడల్లో నడవాలి

ముధోల్:03అక్టోబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్‌తో పాటు మండలంలోని ఎడ్ బిడ్, ఆష్ట తదితర గ్రామాల్లో 156వ గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా గురువారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రమైన ముధోల్ లోని మహాత్మ గాంధీజీ విగ్రహానికి చైతన్య యూత్ అధ్యక్షులు దప్కల్ సాయి, ఎడ్ బిడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి ఆయా గ్రామాల్లో పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ మహనీయుని అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు. సత్యం, సామరస్యం, మానవత్వం అనే మూడు సిద్ధాంతలతోనే మహాత్ముడి జీవితం గడిచిందన్నారు. బాపూజీ ఆదర్శాలు దేశ ప్రజలకు ఎప్పుడు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ఈ

## ఘనంగా దసరా పండుగ వేడుకలు



ముధోల్, 03 అక్టోబర్ (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం ప్రజలు దసరా పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రెవెన్యూ శాఖ అధికారులు, హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా భాజా భజంత్రీలతో ఊరేగింపుగా వెళ్లి శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకొని జమ్మి పంచుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ దసరా పండుగ వేడుకల్లో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సత్యనారాయణ పటేల్, హిందూ కమిటీ సభ్యులు,వీడీసీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ




ముధోల్, 03 అక్టోబర్ (తెలంగాణ పత్రిక)

విజయదశమి పండుగ సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజగురువారం నిర్వహించారు.ముందుగా పోలీస్ స్టేషన్‌లో ఆయుధాలను శుభ్రం చేశారు. సీఐ మల్లేష్, ఎస్సై బిట్ల పెర్సీస్‌లు ఆయుధ, వాహన పూజ వేద పండితుల మంత్రాల మధ్య జరిపారు. ఈ సందర్భంగా సీఐ మల్లేష్ మాట్లాడుతూ శక్తికి ప్రతీకగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధానికి ఎంతో శక్తి ఉంటుందన్నారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడు ప్రజా రక్షణలో ముందుంటుందన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి చిహ్నమని, సమాజంలో చెడును పారదో లేందుకు పోలీస్‌శాఖ కృషి చేస్తుందని పేర్కొన్నారు..

## ఘనంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జన్మదిన వేడుకలు

- చిత్రపటాని బహుకరించిన కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 03 (తెలంగాణ పత్రిక):-

ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జన్మదిన వేడుకలు తొర్రూర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.యాచారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగారెడ్డి జిల్లా డిసిసి అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఫోటో చిత్రపటాన్ని బహూకరించి పుట్టినరోజు,దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజలు తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో గౌరారం వెంకట్ రెడ్డి,చీర శేఖర్,కొత్తపల్లి జంగారెడ్డి, వరికుప్పల సాయిబాబు,ఎల్లయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాదం.

తెలంగాణ పత్రిక రేగోడు అక్టోబర్ 03



మండల కేంద్రమైన రేగోడులోని దుర్గమ్మ ఆలయం వద్ద దుర్గామాత నవ రాత్రుల సందర్భంగా శుక్రవారం దుర్గామాత నిమజ్జనంలో భాగంగా రేగోడు గ్రామానికి చెందిన ఎక్కిలి శ్రీకాంత్ హైదరాబాదులోని కోటిలో సాయిరాం ఎంటర్ప్రైజెస్ బట్టల దుకాణం వ్యాపారవేత్త శ్రీకాంత్ రేగోడు దుర్గామాత వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వేజనా సుఖినోభవంతు

- పెద్దపల్లి ,నియోజకవర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు
- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు

పెద్దపల్లి, నియోజకవర్గ అక్టోబర్ 03 (తెలంగాణ పత్రిక)





పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పెద్దపల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో గురువారం రోజున ఏర్పాటు చేసిన షమీ పూజలో పాల్గొని తెలంగాణ సాంప్రదాయము ప్రకారం జమ్మి పెట్టి ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు అనంతరం జూనియర్ కళాశాల మైదానంలో స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన రావణ దహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని విజయదశమి సాంప్రదాయాన్ని ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ, దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆనందం,ఆరోగ్యం, ఐశ్వర్యంతో ఉండాలని, పెద్దపల్లి నియోజకవర్గం సుభిక్షంగా విరాజిల్లుతూ, అన్ని రంగాల్లో ప్రగతి సాధిస్తూ రాష్టానికి మరియు దేశానికే ఆదర్శంగా నిలవాలని కోరుకుంటూ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్, పెద్దపల్లి ఎ.సి.పి.పోలీస్ యంత్రాంగం, మాజీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, పెద్దఎత్తున నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్రోద్యమంలో మహత్మగాంధీ సేవలకు గుర్తింపుగా వేడుకలు ఎమ్మెల్యే నాయిని

- భారత రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రికి నివాళులర్పించిన ఎంపి, ఎమ్మెల్యేలు..

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 3





ఈరోజు హన్మకొండలోని జిల్లా కాంగ్రెస్ కార్యలయంలొ గాంధీ జయంతి మరియు లాల్ బహదూర్ శాస్త్రీ జయంతి వేడుకలు ఘనంగ నిర్వహించారు, ఇందులో భాగంగ నివాళులు అర్పించిన వారిలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మరియు పార్లమెంటు సభ్యులు కడియం కావ్య ,స్టేషన్ ఘన్ పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి,వర్దన్న పేట శాసన సభ్యులు కెఆర్ నాగరాజు , కుడా చైర్మెన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి ఉన్నారు.ఈ సంధర్భంగ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతు అహింస మరియు శాసనోల్లంఘన తత్వశాస్త్రం భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా స్వాతంత్ర్య ఉద్యమాలకు ప్రేరణనిచ్చిన నాయకుడు మహాత్మా గాంధీ అని, శాంతి,న్యాయం మరియు సమానత్వం పట్ల ఆయన అచంచలమైన నిబద్ధత ఆయనను మానవత్వానికి చిహ్నంగా చేసిందని అన్నారు.అయన స్వాతంత్ర్యొద్యమంలో ప్రముఖ పాత్ర అని మహాత్మగాంధీ ప్రభావం వల్ల లాల్ బహదూర్ శాస్త్రిగారు స్వాతంత్రోద్యమంలొ గాంధీగారికి అనుచరుడిగా మారారని అన్నారు,అలాగె గౌరవ లాల్ బహదూర్ శాస్త్రీ గారు మన భారత దేశ రెండవ ప్రధాని, కాంగ్రెస్ పార్టిలో అయన సేవలు మరవలేని వన్నారు ఈ సందర్బంగ మహత్మగాంధీ మరియు లాల్ బహదూర్ శాస్రీ గారి చిత్రపటలకు పూల మాలలు వేసి ఘనంగ నివాళులార్పించారు.ఆ తర్వాత పశ్చిమ నియొజకవర్గంలోని గాంధీనగర్ కూడలిలో ఉన్నా మాత్ముడి విగ్రాహానికి పూలమాలు వేసి ఘనంగ నివాళులరించారు.ఈ కార్యక్రమంలో నియొజకవర్గం లోని ప్రజాపతినిదులు, కార్పోరేటర్లు, మాజీ కార్పోరెటర్లు, డివిజన్ ప్రెసిడెంట్లు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మైనారిటి నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ బోయినపల్లిలో ఘనంగా దసరా వేడుకలు

- జంపన ప్రతాప్ ఆధ్వర్యంలో బోయినపల్లి ప్లే గ్రౌండ్ లో రావణ దహనం...
- పాల్గొన్న జమ్మి పూజలు చేసిన ఎమ్మెల్యేలు...
- చెడు పై మంచి సాధించిన విజయానికి గుర్తు దసరా..జంపన ప్రతాప్

సికింద్రాబాద్/కంటోన్మెంట్/తెలంగాణ పత్రిక అక్టోబర్ 03








చెడు పై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగ దసరా, ఈ పండుగ మన అందరి జీవితాల్లో మార్పు తీసుకురావాలి, ఆ అమ్మా కృపతో చేపట్టిన ప్రతి పని విజయ పథాన ముందుకు సాగాలని జంపన ప్రతాప్ అన్నారు.జంపన ప్రతాప్, బోయినపల్లి యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బోయిన పల్లి ప్లే గ్రౌండ్ లో గురువారం రాత్రి జరిగిన జమ్మి పూజలు. రావణ దహనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే, బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్,యూత్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు సామల రాఘవ రెడ్డి, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, జనరల్ సెక్రటరీ ప్రభు కుమార్ గౌడ్ పాల్గొని అర్చకులు వారిచే ప్రత్యేక పూజలు, జమ్మి వృక్షం వద్ద అందరిచే మంత్రాలు చెప్పించారు. అనంతరం రావణ దహనం కార్యక్రమాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రేరణగా రావణ దహనం నిర్వహిస్తారని ఎమ్మెల్యే చామకూర మల్లా రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమోహన్, సదానంద రెడ్డి, జంపన రవి, జంగారెడ్డి (44 రాజ్ రెడ్డి) బానుక మల్లికార్జున్, నంద కిషోర్, బచ్చన్ రాజు, సాయిబాబా యాదవ్, యాదగిరి, దుర్గయ్య, కరణ్ సింగ్, బండి శ్రీను, షకీబ్, సీరాజ్ స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## మహాత్మా గాంధీ 156 వ జయంతి వేడుకలు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్

సికింద్రాబాద్/కంటోన్మెంట్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 03:






శాంతి అహింసతో అంగ్లేయులతో పోరాటం చేసి దేశానికి స్వంత్యంత్రం సాధించిన జాతిపిత మహాత్మ గాంధీ ఆశయాలు అనుసరణియమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. గురువారం మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా బాపూజీనగర్ బస్తీలోని గాంధీ విగ్రహానికి పుష్పగుచ్చాలు ఉంచి, కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ సహాయా నిరాకరణ, సత్యాగ్రహం అనే ఆయుధాలతో మన దేశానికి స్వేచ్ఛ స్వాతంత్రం సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్, దుర్గయ్య,కరణ్ సింగ్, శ్రీకాంత్, బండి శ్రీనివాస్, సాయిబాబా యాదవ్, యాదగిరి,ముకేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

## బీజేపీ అగ్రనేత 'చింతపట్ల'ను కలిసిన పార్టీ స్టేట్ చీఫ్ రామచంద్రరావు

కూకట్‌పల్లి అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక)



భారతీయ జనతా పార్టీ అగ్ర నాయకులు, కూకట్‌పల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ చింతపట్ల హనుమంతరావును బీజేపీ స్టేట్ చీఫ్ ఎన్. రామచంద్రరావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ మాధవరం కాంతారావు, చింతపట్ల అనిల్ కుమార్‌తో కలసి హనుమంతరావు బీజేపీ అధ్యక్షులు రామచంద్రరావును శాలువాతో సత్కరించారు. బీజేపీ సారథి రామచంద్రరావు పనితీరు బావుందని, తెలంగాణలో పార్టీ మరింత బలోపేతం అవుతోందని హనుమంతరావు కితాబిచ్చారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికార పగ్గాలు చేపట్టేందుకు పరిస్థితులన్నీ సానుకూలంగా ఉన్నాయని ఈ సందర్భంగా హనుమంతరావు పేర్కొన్నారు.

# సామాజిక సేవయే లక్ష్యంగా ముందుకు వెళ్తున్న తూడి లచ్చన్న

- సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ఆడపిల్లలకు రూ.5016 జమ

గంగాధర అక్టోబర్ 03 (తెలంగాణ పత్రిక) :

ఆడపిల్లల భవిష్యత్తును ఆర్థికంగా భద్రపరచేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకంలో గంగాధర మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన పలువురు ఆడపిల్లల పేర్ల పైన తన స్వంత డబ్బులతో రూ.5016 పోస్టాఫీసులో జమ చేసి గురువారం వారి తల్లిదండ్రులకు పత్రాలను అందజేశారు. అనంతరం తను మాట్లాడుతూ, "ఆడపిల్ల అంటే ఆదిశక్తి. కొంతమంది ఇప్పటికీ ఆడపిల్ల పుడితే భారంగా భావిస్తున్నారు. అలాకాకుం



డా వారిని అదృష్ట లక్ష్మిలా చూడాలి. ఈ రోజుల్లో ఆడపిల్లలు విద్య, క్రీడలు, పరిశ్రమలు, సైన్యం వంటి అన్ని రంగాల్లో ముందుంటున్నారు. పైలట్‌లు, ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొంటున్న మహిళలు దీనికి ప్రత్యక్ష ఉదాహరణలు అని తెలిపారు. ఈ నేపథ్యంలో సుకన్య సమృద్ధి వంటి పథకాలు ఆడపిల్లల భవిష్యత్తు నిర్మాణానికి దోహదపడతాయి," అని పేర్కొన్నారు. ఈ పథకం చిన్నతనంలోనే ఆడపిల్లల పేరుమీద ఖాతా ప్రారంభించి, వయస్సు పెరిగే సరికి వారికి మంచి పొదుపు ఏర్పడేలా చూడటమే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. తల్లిదండ్రులు దీనిని ఉపయోగించుకొని తమ కూతుళ్లకు భవిష్యత్తులో విద్య, వివాహానికి అవసరమైన ఖర్చులను తేలికగా భరించగలరని వివరించారు. లబ్ధిదారులు పథకం వల్ల తమ పిల్లల భవిష్యత్తుకు మంచి స్థిరత ఏర్పడుతుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు

# బోధన్ పట్టణ ప్రజలకు నమస్కారం

తెలంగాణ పత్రిక బోధన్. సెప్టెంబర్ 3.

కందకుర్తి దగ్గర గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్నందున దుర్గాదేవి విగ్రహ నిమజ్జనం నిర్వహించే పరిస్థితి లేదు. నిమజ్జనం ఎక్కడ చేయాలో అని అధికారులు, పట్టణ ప్రముఖులు కందకుర్తి, బాసర, ఇతర ప్రాంతాలకు వెళ్లి చూచారు. ఎక్కడ కూడా నిమజ్జనం చేసే పరిస్థితి లేదు. ఎన్ని జాగ్రత్తలు పాటించిన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ. జిల్లా కలెక్టర్ గారు కూడా ఈ ప్రాంతాలలో నిమజ్జనం చేయొద్దని స్పష్టంగా ఆదేశాలిచ్చారు. ఆస్థి, ప్రాణ నష్టం జరగొద్దని మన అందరి మంచి కొరకు



చివరగా పెగడపల్లి నుండి చిన్నమావంది వెళ్లే రహదారిలో ఉన్నటువంటి వాగులో నిమజ్జనం చెయ్యాలని సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ సభ్యులు, పెద్దలు, అధికారులు నిర్ణయం తీసుకున్నారు. కావున వివిధ దుర్గాదేవి మండప నిర్వాహకులు, భక్తులు, ప్రజలు, యువకులు నిమజ్జన కార్యక్రమము పెగడపల్లి నుండి చిన్న మావంది వెళ్లే దారిలో ఉన్నటువంటి ప్రవాహం గల వాగులో చేయవలసిందిగా కోరుచున్నాము. (20 ఫీట్ల లోతు ఉంటాయి నీళ్లు) ఇట్టి పర్యవేక్షణ స్థలాకి పరిశీలించిన అధికారులు బోధన్ టౌన్ సీఐ వెంకటనారాయణ ఎసిపి శ్రీనివాస్ ఎమ్మార్వో విటల్ రూరల్ ఎస్సై మచ్చందర్ రెడ్డి నిమజ్జనం చేసే స్థలాన్ని పరిశీలించడం జరిగింది. ధన్యవాదములు శ్రీ సార్వజనిక్ దేవి ఉత్సవ కమిటీ, శ్రీ చక్రేశ్వర శివ మందిరం, బోధన్ పట్టణం.

# కలగానే మిగిలిపోతున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై (తెలంగాణ పత్రిక) ఫోకస్
- పూర్తయి ఏళ్లు గడుస్తున్నా పేదలకు పంచని ఇండ్లు.
- మందుబాబులకు అడ్డాలుగా డబుల్ బెడ్ రూమ్స్.
- శిథిలావస్థకు చేరుకుంటున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు.
- ఇండ్ల కొరకు నిరుపేదలు ఎదురుచూపులు.

హుజురాబాద్ అక్టోబర్ 03 (తెలంగాణ పత్రిక)

నిలువు నీడ లేని నిరుపేదలకు స్వంత ఇంటికలను సాకారం చేసేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్న లబ్ధిదారులకు పంపిణీ చేయడం లేదు నిరుపేదలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసించక ముందే శిథిలావస్థకు చేరుకుం





టున్నాయి. పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయి పాలకుల నిర్లక్ష్యం లోపంతో లబ్ధిదారులకు అందక నిరుపయోగంగా మారాయి. అందమైన భవనాలు చెత్తాచెదారంతో తాగుబోతులకు అడ్డాగా మారడం జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై దృష్టి చేసి తక్షణమే పేదలకు కేటాయించాలి అందులో నివసించక ముందే శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు పాలకులు మేల్కొని అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయకూడదని ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి.

# మార్చాలలో మహాత్మా గాంధీ జయంతి

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, ధర్మం, సహనం, అహింసా మార్గాలు ప్రతిఒక్కరూ అనుసరించాలని.. ప్రగతి యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ అహింసే ఆయుధం. అందరికి ఆదర్శం మహాత్ముని జీవితమని వెల్లడించారు. అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, ప్రతిఒక్కరూ



మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. దేశ పౌరులు,గాంధేయ మార్గంలో నడుచుకోవాలని, గాంధీ చూపిన బాటలో విధులు నిర్వర్తించి ప్రజలకు సేవలను అందించాలని సూచించారు. మహాత్ముడిని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు నడవాలని, శాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాధించవచ్చని, కొందరు అమాయక యువకులకు రెచ్చగొట్టి మహాత్మా గాంధీని విమర్శించేటట్లు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రగతి యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వంశీకృష్ణ, సభ్యులు యూసుఫ్ బాబా, ఆవ గణేష్, బీరయ్య, గణేష్, గ్రామస్తులు ఖాజమైనుద్దీన్, కొంరెడ్డి శ్రీను, మహిముద్, శ్రీను, నాని, తదితరులు ఉన్నారు.

# పల్లె పల్లెనా దద్దరిల్లినా దసరా ఉత్సవాలు

- వీణవంకలో మారుమోగిన విజయదశమి వేడుకలు..
- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి..
- ఘనంగా సాగిన రావణ వధ..

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 3 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా 26 గ్రామాలలో గురువారం దసరా ఉత్సవాలు ఘనంగా సాగాయి. ఈ దసరా ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్వగ్రామమైన వీణవంకలో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. సాయంత్రం ఐదు గంటలకు శమీ వృక్షానికి వేద పండితులు గూడ జగదీశ్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం శమీ వృక్షని కి ఎమ్మెల్యే నమస్కరిస్తూ, వేద పండితులకు జమ్మి పత్రాలు అందజేస్తూ, వారి ఆశీర్వచనాలు పొందారు. పాపాలను తొలగించే పాలపిట్టను దర్శనం చేసుకున్నారు. గ్రామ పెద్దలకు, కార్యకర్తలకు జమ్మి పత్రాలు అందజేస్తూ ఆలింగనం చేసుకుంటూ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తల్లిదండ్రులకు జమ్మి పత్రాలు అందజేస్తూ ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం



హుజురాబాద్ పట్టణంలోని దసరా ఉత్సవాలలో పాల్గొని, వీణవంక గ్రామ దసరా వేడుకల్లో భాగంగా చౌదరి గడ్డపై గ్రామస్తుల సమక్షం లో దసరా ఉత్సవాలను ఘనంగా జరిపి టెంకాయలు కొట్టి, గ్రామ పెద్దలకు కంకణాలను అందజేశారు. అనంతరం వీణవంక జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన రావణ వధ కార్యక్రమం వీణవంక గ్రామస్తులను అబ్బురపరిచింది. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి గ్రామ ప్రజలకు, మండల ప్రజలకు, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేశారు.రావణ వధ కార్యక్రమం వీక్షించడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు రావడంతో హైస్కూల్ గ్రౌండ్ ప్రజలతో కిక్కిరిసిపోయింది. రోడ్లపై





వెహికల్స్ వేచి ఉండడంతో కొంత సమయం ట్రాఫిక్ అంతరాయం ఏర్పడగా,పోలీసు సిబ్బంది చాకచక్యం గా వ్యవహరించి ట్రాఫిక్ క్లియర్ చేశారు. రావణ వధ కార్యక్రమాన్ని వీణవంక గ్రామ ప్రజలు కుటుంబ సమేతంగా సంతోషంగా తిలకించారు.

# ఘనంగా దసరా వేడుకలు



గంగాధర అక్టోబర్ 03 (తెలంగాణ పత్రిక) :

చెడు పై మంచిని సాధించే విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయ దశమి పండుగను గురువారం గంగాధర మండలం గట్టు బూత్కూర్ గ్రామంలో భక్తి శ్రద్ధల మధ్య అత్యంత ఘనంగా జరుపుకున్నారు.నవరాత్రి వేడుకల్లో భాగంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసి ఆయుధ పూజలు, వాహన పూజలు నిర్వహించారు. జమ్మి చెట్టు కొమ్మలు పెట్టి పూజలు "నిర్వహించారు. అనంతరం శమీ ఆకులు తీసుకుని గ్రామస్తులు ఒకరినొకరు పరస్పరం ఇచ్చుకొని దసరా శుభాకంక్షలు తెలుపుకున్నారు. దేవి నవరాత్రులలో భాగంగా నెలకొల్పిన దుర్గామాతను నిమజ్జనోత్సవం వైభవంగా నిర్వహించారు. డప్పు చప్పులు ,తీన్మార్ డ్యాన్సు, డిజెలతో శోభయాత్రతో రావణాసురుని దహన కార్యక్రమం నిర్వహించి అమ్మవారి విగ్రహాన్నీ నిమజ్జనం చేసారు.

## గాంధీ జయంతి సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ.




కోదాడ : అక్టోబర్ 03 ( తెలంగాణ పత్రిక )

గాంధీ జయంతి సందర్భంగా వాసవి సీనియర్ వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్స్ కోదాడ అధ్యక్షులు స్వామి పుల్లయ్య, కోశాధికారి తోట రమేష్ బాబు, కోశాధికారి శ్రీకాకుళపు బ్రహ్మానందం ల ఆధ్వర్యంలో గాంధీ పార్క్, మరియు పాత ఎంపీడీఓ ఆఫీసులో ఉన్న గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి నందు పేషెంట్లకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐపీసీ లు జగిని ప్రసాద్, చల్లా విజయ్ శేఖర్, ఆర్ సి బెలిదే భరత్,డిస్ట్రిక్ట్ ఇన్చార్జి చల్లా లక్ష్మీనరసయ్య, డిపిఓ లు ఇమ్మడి సతీష్, బండారు శ్రీనివాసరావు, దేవరశెట్టి శంకర్,భాస్కర్, పైడిమర్రి సతీష్, కనుమర్లపూడి శ్రీహరి మరియు కోదాడ ఆర్యవైశ్య పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా కు పాలాభిషేకం చేసిన మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి..

- పాల్గొన్న మల్లారెడ్డి కుటుంబ సభ్యులు...

సికింద్రాబాద్/కంటోన్మెంట్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 03:

విజయదశమి (దసరా) పండుగ సందర్భంగా గురువారం కంటోన్మెంట్ నియోజకవర్గం బోయినపల్లిలోని జయ నగర్ శ్రీ సాయి బాబా ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి సాయి బాబాకు (సంకల్పభిషేకం) పాలాభిషేకం, ప్రత్యేక పూజలు చేసిన చామకూర మల్లారెడ్డి నిర్వహించారు..



## సతీష్ ఆరోరాకు దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నేతలు



కూకట్‌పల్లి అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక)

దసరా పండగ సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఆర్.సతీష్ అరోరాను కేపీహెచ్‌బీ కాలనీలో పలువురు బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ ఆరోరా మాట్లాడుతూ, ప్రజల్లో దసరా నూతన ఉత్సాహం తీసుకువస్తుందని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేతృత్వ ంలో కూకట్ పల్లి నియోజకవర్గం అన్నిరంగాల్లో గననీయంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కే.పవన్ కుమార్, పట్లోల రాజశేఖరరెడ్డి, దోనెపూడి సత్యప్రకాష్, మండవ రాధేశ్యామ్, చిక్కం వంశీకృష్ణ, బైరోని లక్ష్మణ్, 114 డివిజన్ పార్టీ ప్రధాన కార్యదర్శి గొర్తి రాజేష్ రాయ్, భోగాది దినేష్ నాయుడు తతితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన భేష్ : యుగంధర్ రెడ్డి

కూకట్‌పల్లి అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక)



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని కూకట్‌పల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఏ-బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి సీఎంను శాలువాతో సత్కరించి విజయదశమి పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యుగంధర్‌రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాభివృద్దే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజారంజక పాలన అందిస్తున్నారని, అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం చేస్తున్నారని కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో 8663 సీట్లు




తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 3

మహిళలకు 50 శాతం రిజర్వేషన్లలో స్థానిక పోరులో కీలకం కానున్నారు. వరంగల్ జిల్లాలో 50 శాతం రిజర్వేషన్లతో 8663 మహిళలకు జడ్పిటిసి, ఎంపీపీ, ఏపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల్లో పదవులను దక్కించుకోనున్నారు. ఉమ్మడి జిల్లాల్లో 40 లక్షల జనాభా ఉండ ఉండగా, 18 లక్షల మంది మహిళలు ఉన్నారు.హనుమకొండలో 996 జనగామలో 1267 భూపాల పల్లి లో 1057, ములుగులో 645 వరంగల్ 1377 మహబూబాబాద్ జిల్లాలో 2055 మహిళలకు పదవులు రానున్నాయి.

## కుటుంబ సమేతంగా భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 3



విజయదశమి సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి కుటుంబంతో మొదటిగా భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ఆ తర్వాత వేయి స్తంభాల ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాతను నాయిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజక వర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు తో పాటు వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య ఉన్నారు.

## జాతిపిత మహాత్మాగాంధీ సేవలు చిరస్మరణీయం : డాక్టర్ సత్యంశ్రీరంగం

కూకట్‌పల్లి అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక)



జాతిపిత మహాత్మాగాంధీ 156వ జయంతిని పురస్కరించుకొని కేపీహెచ్‌బీ కాలనీ రోడ్డు నెంబర్ 1లో 114 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యంశ్రీరంగం ముఖ్యఅతిథిగా హాజరై గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ, సత్యం, అహింస వంటి గాంధీజీ బోధనలు సర్వదా అనుసరణీయ మన్నారు. దేశానికి గాంధీజీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, ఏ-బ్లాక్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి, గొట్టిముక్కల జస్వంత్ రావు, మేకల మైకేల్, సంజీవ రావు, వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్ ఫణింద్ర, పొదుగు అప్పారావు, బిబ్లాక్ మహిళా అధ్యక్షురాలు సంధ్య, రాజేష్, దేవసహాయం రవి, శ్రీధర్ చారి, రామకృష్ణ, అరవింద, వనజ, వాణి, దీప్తి, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు అమ్మవార్లను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే దాసరి

పెద్దపల్లి, నియోజకవర్గ అక్టోబర్ 03 (తెలంగాణ పత్రిక)





దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని , పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పెద్దపల్లి మండలంలోని భోజన్నపేట, చేకురాయి గ్రామాల్లో శుక్రవారం రోజున కొలువుదీరిన అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ, దేవీ శరన్నవ రాత్రులు అత్యంత పవిత్రమైనవని,ఈ ఉత్సవాలను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. సకల శుభాలు కలగాలని, తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆ జగన్మాతను ప్రార్థించినట్లు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో అన్ని వర్గాల ప్రజల కు మంచి జరగాలని, లోక కళ్యాణాన్ని కాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. వారి వెంట పెద్దపల్లి జిల్లా బిఆర్‌ఎస్వి జిల్లా అధ్యక్షుడు కొయ్యడ సతీష్ గౌడ్,జక్కుల శ్రీకాంత్, పెంచాల శ్రావణ్, బాలసాని నరేష్, ఆవుల సంతోష్, చొప్పరి శ్రీకాంత్, బి.ఆర్.ఎస్. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

సంగారెడ్డి అక్టోబర్0 3 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....




అక్టోబర్ 02 తేదీన దసరా పండగను పురస్కరించు కొని ప్రజలందరూ దసరా వేడుకల్లో మునిగి పోయారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ఏ ఓ ఆంథోనీ, హెచ్ సెక్షన్ సుపరింటెండెంట్ విజయలక్ష్మి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర ఉద్యమంలో అహింస, శాంతి మార్గాలతో ఉద్యమించి స్వాతంత్రాన్ని సాధించారని , మహాత్ముడు ఆచరించి చూపిన అహింస, శాంతి, సత్యం మార్గాలు అందరికీ ఆచరణీయమని వారు తెలిపారు. మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని, సమాజ సేవ చేసేందుకు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దసరా సందర్భంగా పటాన్‌చెరులో దుప్పట్లు పంపిణీ

పటాన్‌చెరు నియోజకవర్గం అక్టోబర్ 3 తెలంగాణ పత్రిక



దసరా పండుగ సందర్భంగా ఆర్థికంగా బలహీన వర్గాల వారికి, జీహెచ్‌ఎంసీ పరిధిలో పనిచేసే కార్మికులు, కూలీలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పండుగ సీజన్‌లో అవసరమయ్యే వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజక వర్గ బీఆర్‌ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. దుప్పట్లు భూమి ఆకాశం అనాథాశ్రమ ట్రస్ట్ అధ్యక్షుడు, మాజీ ప్రోటెమ్ చైర్మన్ భూపాల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ దసరా అనేది సత్యం, ధర్మం చెడుపై గెలిచే ప్రతీక. ఈ పండుగ ప్రజలకు స్ఫూర్తినిచ్చేలా ఉండాలి అన్నారు. పటాన్ చెరు ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ, సమాజానికి ఉపయోగపడే ఇటువంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కొనసాగుతాయని హామీ ఇచ్చారు.

## కరీంనగర్ జిల్లా జాగృతి నూతన అధ్యక్షుడిగా గుంజపడుగు హరిప్రసాద్

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 03 (తెలంగాణ పత్రిక)



కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతంలో భాగంగా కరీంనగర్ జిల్లా జాగృతి అధ్యక్షుడిగా కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన గుంజపడుగు హరిప్రసాద్ ను జిల్లా నూతన అధ్యక్షుడిగా నియామక ఉత్తర్వులను జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విడుదల చేయడం జరిగింది. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని నియామక ఉత్తర్వులలో వారు పేర్కొనడం జరిగింది. కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతం చేయాలని అలాగే బిసి ఉద్యమాన్ని సైతం ముందుకు తీసుకెళ్లాలని జాగృతి చేపట్టే సాంస్కృతిక సాంప్రదాయాల పరిరక్షణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ కరీంనగర్ జిల్లాలో జాగృతిని బలోపేతం చేయాలని వారు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ జాగృతి అధ్యక్షురాలు కవితక్క నామీద ఎంతో నమ్మకంతో జిల్లా జాగృతి అధ్యక్షుడిగా నియమించారు వారి నమ్మకానికి అనుగుణంగా కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతం కోసం మరియు జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించేటువంటి బిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంతో పాటు కవితక్క నాయకత్వంలో వారు ఇచ్చే ప్రతి సూచనలను సలహాలను పాటిస్తూ కరీంనగర్ జిల్లాలో నాయకులందరినీ కలుపుకొని జాగృతి బలోపేతానికి కృషి చేస్తానని నన్ను జిల్లా అధ్యక్షుడిగా నియమించిన కవితక్క కి,నా నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

## దసరా పండుగ రోజు మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పండుగ వేదికగా సంచలన నిర్ణయం

సంగారెడ్డి అక్టోబర్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....





సంగారెడ్డిలో గురువారం దసరా పండుగ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. జగ్గారెడ్డి వేదికగా టీజీఐఐసి చైర్పర్సన్ నిర్మలారెడ్డి అలాగే టిసిసిబి వర్కింగ్ ప్రెసిడెంట్ అనంత కిషన్‌తో పాజి, ప్రజలందరు ముందు జగ్గారెడ్డి సంచలన వాక్యాలు చేశారు అలాగే ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజలకు చెప్పవలసింది ఎన్నో విషయాలు ఉన్నాయి కాబట్టి నేను మీకు వివరంగా చెప్తాను అని ఆయన విపులీకరించి చెప్పారు. అందరూ జమ్మి చెట్టు కాడికి వెళ్లి జంబి ఆకును తీసుకొచ్చి సంబరాలు చేసుకొని అలాయ్ బలై కార్యక్రమాన్ని చేపట్టారు. తనంతరం కార్యక్రమంలో పాల్గొన్న జగ్గారెడ్డి తన పాత్ర గురించి చెప్పడం జరిగినది. వచ్చే ఎన్నికల్లో నా భార్య పోటీ చేస్తుంది జగ్గారెడ్డి సంచలన నిర్ణయం వచ్చే ఎన్నికల్లో తన భార్య పోటీ చేస్తుందని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి తెలిపారు. గురువారం దసరా పండుగ వేదికగా ఆయన సంచలన నిర్ణయం ప్రకటించారు. తాను ఇంకో పది ఏళ్ల వరకు ఎన్నికల్లో పోటీ చేయనన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిస్తే నియోజకవర్గం కోసం ఏమి చేయాలో అంత చేశానంటూ చెప్పుకొచ్చారు. హాస్పిటల్ కట్టించాను ,కలెక్టరేట్ ఆఫీస్ కట్టించాను ,మున్సిపల్ ఆఫీస్ కట్టించాను, బస్సులలో గల్లీలలో రోడ్లన్నీ వేయించాను మంచినీటి సౌకర్యాన్ని ఎక్కడ లేకుండా చూశాను కానీ ఇకనుంచి 10 ఏళ్ల వరకు ఎన్నికల్లో నేను పోటీ చేయను అని తెలపడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. నా తరపున వచ్చే ఎన్నికల్లో మా భార్య పోటీ చేస్తుందని దసరా పండుగ రోజు వేలాది ప్రజల ముందు ఆయన చెప్పడం గర్వ కారణం. సాటుకు మాట్లాడే పనులు కావు ఏదైనా నేను ధైర్యంగా చెబుతాను ధైర్యంగా పనిచేస్తాను కొట్లాడుతాను కొట్లాడి పనిచేస్తాను అని అందరి ముందు చెప్పారు. నేను గెలిచిన మూడుసార్లు ఎమ్మెల్యేగా నియోజకవర్గం ప్రజల కోసం ఏమి చేయాలో అంతా చేశానంటూ అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా అభ్యర్థి తన భార్యను నిర్మల రెడ్డిని ముందంజలో ఉంటుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి కృషి చేసినటు వంటి పెద్దలు కొంతమంది ఉన్నారు కానీ వారికి కూడా ఒక అవకాశం ఇవ్వాలని ఆయన తెలపడం జరిగినది. అంజయ్యకు ఒక అవకాశం ఇస్తే బాగుం టుందని అందరి ముందు కూడా ఆయన తెలపడం ఆశ్చర్యకరమైన విషయం. అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ మరియు రావణాసురుని ఘనకాండ వేల అందరి మధ్యలో చెప్పడం రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు నుంచి , సీఎంరేవంత్ రెడ్డి వరకు కాంగ్రెస్ లో కష్టపడి పని చేశాను. ప్రస్తుతం నా యొక్క వయసు 59 సంవత్సరాలు కానీ నేను ఒక పది సంవత్సరాల వరకు పోటీ చేయను అని ఆయన అందరి ముందు చెప్పడం గర్వంగా ఉంది. ప్రజల్లో చెప్పి చేస్తాను చెప్పకుండా ఏది చేయను అని ఆయన ప్రజల ముందు విశ్వాసం చూపించడం దసరా పండుగ రోజు అందరికీ గర్వకారణం అని తెలిపారు. తదనంతరం మీటింగ్ అయిపోయి తర్వాత దానకాండ కార్యక్రమంలో పాల్గొని రవాణా సూర్యుని దానకాండ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. జగ్గారెడ్డి ఇలా చెప్పడం ఏమిటని ప్రజలలో ఒక ఉత్కంఠ భరితమైన ఆలోచన విధానం కలిగింది. నేటి తరం నేటి యువత కూడా రాజకీయాల్లోకి రావచ్చు అంటే యువతకు ప్రాధాన్యత ఇస్తే బాగుంటుందని ఆయన ఆలోచనతో చెప్పాడా లేదా అతని భార్య కానీ అల్లుడు గాని, కూతురు గాని నిలబెట్టాలని చూస్తున్నారా అనేది ప్రజల్లో ఉత్కంఠ రేపుతున్న విషయం. 10 ఏళ్ల వరకు పోటీ చేయను అంటే ఈ పదేళ్లు ఎవరికి నిలబెడతారు అనేది ఉత్కంఠ భార్య పేరు చెప్పి కూతురు నిలబెడతారా అల్లుడిని నిలబెడతారా అనేది ప్రజలలో గుసగుస మాటలు మాట్లాడే విధానం. ప్రజలు ఏది అనుకున్న జగ్గారెడ్డి మాత్రం చెప్పిందే చేస్తాడు చేసేదే చెబుతాడు కాబట్టి అందరిలో నమ్మకం విశ్వాసం ఉన్నటువంటి మనిషి తూర్పు జగ్గారెడ్డి అని సంగారెడ్డి నియోజకవర్గంలో ప్రజలకు అందరికీ తెలుసని అలాంటప్పుడు జగ్గారెడ్డిని మంచి ప్రీతిపాత్రుడుగా ప్రజలందరూ చూస్తారు కాబట్టి జగ్గారెడ్డి కరెక్టే చెప్పి ఉంటారని నమ్ముతున్నారు.

# దక్షిణ మధ్య రైల్వే లోస్వచ్ఛతా హీ సేవ ప్రతిజ్ఞతో స్వచ్ఛోత్సవం

- దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ...

సికింద్రాబాద్/కంటోన్మెంట్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 03:

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ కాచిగూడ రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛతా ప్రతిజ్ఞను నిర్వహించి శ్రమదానం, సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవ ప్రచారాన్ని కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కాచిగూడ రైల్వే స్టేషన్‌లో జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, అధికారులు సిబ్బందితో కలిసి శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి కాచిగూడ రైల్వే స్టేషన్‌లోని స్టేషన్ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. జనరల్ మేనేజర్ స్టేషన్‌లో సఫాయి మిత్రలను సత్కరించారు. వ్యాస రచన మరియు డ్రాయింగ్ పోటీల విజేతలకు బహుమతులు కూడా అందజేశారు. ప్రజలలో అవగాహన కల్పించడానికి స్టేషన్ లో రైల్వే ఉద్యోగులు పరిశుభ్రత అనే అంశంపై వీధి నాటక ప్రదర్శనను ప్రదర్శించారు.స్వచ్ఛత అనే



అంశం పై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ కుమార్ శ్రీవాస్తవ మాట్లాడు తూ ఈ రోజు మనం స్వచ్ఛ భారత్ మిషన్ ప్రారంభించి 11వ వార్షి కోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు.స్వచ్ఛత అనేది కేవలం ఒక రోజు కార్యకలాపం కాదని, ఏడాది పొడవునా ప్రతిరోజూ పాటించాలని జనరల్ మేనేజర్ పేర్కొన్నారు.రైళ్లు, స్టేషన్ లు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి పౌరుడి విధి అని ఆయన పేర్కొన్నారు. కాచిగూడ స్టేషన్‌లో స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో హైదరాబాద్ డివిజన్ చేసిన కృషిని ఆయన అభినందించారు. దక్షిణ మధ్య రైల్వే



అక్టోబర్ 2 నుండి 15 అక్టోబర్ వరకు జరుపుకోబోతున్న స్వచ్ఛత పఖ్వాడా ప్రచారాన్ని కూడా చేపడుతోంది. భారతీయ రైల్వే వ్యాప్తంగా స్పెషల్ క్యాంపెయిన్ 5.0 స్వచ్ఛతను అక్టోబర్ 2 నుండి 31, 2025 వరకు అనేక కార్యక్రమాలు చేపట్టబడతాయి అన్ని దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఎ.శ్రీధర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ సంతోష్ కుమార్ వర్మ, ఇతర సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు..

# దుర్గ మాత నిమజ్జనం కవ్వాల్ గ్రామంలో అంగరంగ వైభవంగా వేడుకలు

తెలంగాణ పత్రిక, మంచిర్యాల ఆర్సి, జితేందర్, అక్టోబర్ 3:

జన్నారం మండలంలోని కవ్వాల్ గ్రామంలో దుర్గా మాత నిమజ్జనం వేడుకలతో కోలాహలంగా మారింది. దసరా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గ్రామ ప్రజలు, యువకులు అత్యంత భక్తి శ్రద్ధలతో దుర్గా మాత విగ్రహాన్ని గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగించారు. ఈ ఊరేగింపులో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని, 'జై దుర్గా



భవాని' అంటూ నినాదాలు చేశారు.యువకులు డప్పు చప్పుళ్లకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం, దుర్గా మాత విగ్రహాన్ని గ్రామానికి సమీపంలోని చెరువులో సంప్రదాయబద్ధంగా నిమజ్జనం చేశారు. భక్తులు తమ భక్తిని చాటుకుంటూ అమ్మవారికి వీడ్కోలు పలికారు. ఈ నిమజ్జన వేడుకలు గ్రామంలో శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా సజావుగా ముగిశాయి.

# తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నోడి భవితకు అండగా

- రూ.లక్షా 22 వేలు డిపాజిట్ చేసిన మిత్రులు

పెద్దపల్లి నియోజకవర్గం అక్టోబర్ 03 తెలంగాణ పత్రిక

తమతో చదువుకున్న స్నేహితుడి అకాల మరణంతో అనాధగా మారిన చిన్నోడికి చిన్ననాటి మిత్రులు అండగా నిలిచారు. రూ.లక్షా 22వేల అయిదు వందల ను బ్యాంకులో స్నేహితుడి కుమారుడి పేరున పొదుపుచేసి బాండును శుక్రవారం నానమ్మ-తాతయ్యకు అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామానికి చెందిన కనపర్తి సాగర్ రావు (37) ఇటీవల అనారోగ్యంతో



మరణించినాడు. ఇదిలా ఉండగా ఏడునెలల క్రితం సాగర్ రావు సతీమణి సైతం ఆత్మహత్యకు పాల్పడింది. తల్లిదండ్రులు ఇరువురు మరణించడంతో వారి మూడేళ్ళ కుమారుడు శ్రీహాన్ష్ అనాధగా మారాడు. స్నేహితుడి కుమారుడి గురించి తెలుసుకున్న 2004 పదవ తరగతి ట్రినిటీ పాఠశాల బ్యాచ్ విద్యార్థులు చేతులు కలిపారు. రూ.లక్షా22వేల అయిదువందలను సమీకరించి బాలుడి నానమ్మ-తాతయ్యకు పొదుపు బాండు రూపంలో అందించి తమ హృదయాన్ని చాటుకున్నారు. బాబు చదువులకు అయ్యే ఖర్చులు భరించడానికి మరో స్నేహితుడు రమణారెడ్డి ముందుకు వచ్చాడు. స్నేహితుల ఔదర్యాన్ని చూసిన గ్రామస్తులు వారిని అభినందించారు.

# ఘనంగా యుఫ్ టివి సీఈవో పాడి ఉదయ్ రెడ్డి ఇంట్లో దసరా వేడుకలు

- అబ్బురపరిచిన చిన్నారుల నృత్య ప్రదర్శన..

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 3( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలోని యుఫ్ టీవీ సీఈఓ పాడి ఉదయ నందన్ రెడ్డి స్వగృహంలో గురువారం దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ఆస్థాన పండితులు సతీష్ కుమారాచార్య ఆధ్వర్యంలో శమీ వృక్షాన్ని ప్రతిష్టిపించి ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమంలో పాడి ఉదయ నందన్ రెడ్డి, గ్రామ ప్రజలు, వివిధ కులాల పెద్దమనుషులు శమీ పూజ కార్యక్రమంలో పాల్గొని, పూజ అనంతరం గ్రామ ప్రజలు జమ్మిని తీసుకుని ఒకరి ఒకరు పరస్పరంగా అభినందనలు తెలుపుకున్నారు.యుఫ్ టి వి సి ఈ ఓ పాడి ఉదయ నందన్ రెడ్డి మాట్లాడుతూ..త్వరలో మెరుగైన విద్య కోసం చిన్నారులు ఐఐటి డాక్టర్లు కలెక్టర్లు వివిధ రంగాల్లో ఉద్యోగాలు సాధించాలంటే విద్యార్థులకు చిన్నప్పటినుండి మెరుగైన విద్య అవసరం ఇందుకోసం గ్రామంలో త్వరలో ఉచితంగా



విద్యార్థులకు ఆన్లైన్ కోచింగ్ అందజేయనున్నట్లు యుఫ్ టి వి సీఈఓ పాడి ఉదయనందన్ రెడ్డి ప్రతి ఒక్కరూ,ప్రతి పనిలో విజయం సాధించాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటూ, గ్రామప్రజలందరికీ, మండల హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలందరికీదసరా శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారుల నృత్య ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. అనంతరం చిన్నారులకు మెడల్స్, బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జెడ్పిటిసి దసారపు ప్రభాకర్,



వెన్నంపల్లి నారాయణ, ఆయిత బాబాన్న, అల్లంకి నాగన్న, సమ్మిరెడ్డి, మంతెన శ్రీధర్, సమిండ్ల చిట్టి, అమృత ప్రభాకర్, వేణు సందీప్, కూచనపెల్లి సాంబయ్య, మోటం వెంకటేష్, విష్ణు, కుమార్, దాసారపు సమ్మయ్య, రాజు, అశోక్, రాజేష్, తాళ్ల పెల్లి నాగరాజ్, తాటికొండ శివకుమార్, నీల సుదర్శన్, రాజయ్య, తాళ్ల పెల్లి కుమారస్వామి, తోట్ల రాకేష్, సిరిగిరి శేఖర్, పస్తాం కుమార్, రెడ్డిరాజుల భాస్కర్, పోచయ్య,వీణవంక గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మల్లికార్జున నగర్‌లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 3 తెలంగాణ పత్రిక

రామచంద్రపురం మల్లికార్జున నగర్ కాలనీలో దుర్గ భవాని యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 19వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం రాత్రి వైభవంగా ముగిశాయి. తొమ్మిది రోజులపాటు అద్భుతమైన అలంకరణలతో, పూజా కార్యక్రమాలతో, సాంస్కృతిక వినోదాలతో కొనసాగిన ఈ శరన్నవరాత్రి ఉత్సవాలు చివరి రోజు ఊరేగింపుతో ముగిశాయి. అమ్మవారి ఊరేగింపు మంగళవాయిద్యాల నడుమ భక్తుల నినాదాలతో అతి శోభాయమానంగా సాగింది. ఈ సందర్భంగా నిర్వహించిన చీర వేలంపాటలో పవన్‌కుమార్ 1,20,000కు దక్కించుకోగా, నోట్లదండను ఈశ్వర్ 70,000లకు సొంతం చేసుకున్నారు. వేలంపాటలో కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొని ఉత్సవ వైభవాన్ని మరింతగా



పెంచారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో బాలబాలికలు, యువతులు, కళాకారులు తమ ప్రతిభను ప్రదర్శించగా, ప్రేక్షకులు విపరీతంగా ఆకర్షితులయ్యారు. ప్రత్యేకంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన దుర్గ భవాని యూత్ అసోసియేషన్ సభ్యులను కాలనీవాసులు ప్రశంసలతో



ముంచెత్తారు. ప్రతి సంవత్సరం శరన్నవరాత్రి వేడుకలను మరింత విశిష్టంగా నిర్వహిస్తూ వస్తున్న ఈ సంఘం, ఈసారి కూడా భక్తుల మనసులను హత్తుకునేలా కార్యక్రమాలను విజయవంతం చేసింది.

## అందోల్ మాజీ ఎమ్మెల్యే దసరా పండగ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు



సంగారెడ్డి అక్టోబర్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

తెలంగాణ లవ్ జరుపుకునేటటువంటి అతి పెద్ద పండుగ అయినటువంటి దసరా పండుగను చిన్న పెద్ద తారతానం లేకుండా జరుపుకుంటారు కాబట్టి ఇలాంటి సందర్భంలో ప్రతి ఊర్లో జరుపుకునే పండుగకు అన్నదమ్ముల శుభాకాంక్షలు తెలుపుకుంటారు. అలాగే అలాయి బలై కార్యక్రమాలు కూడా చేపట్టుకుంటారు. అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ను దసరా పండగ సందర్భంగా, మరియు మర్యాదపూర్వకంగా కలసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. మండల బిసి సెల్ అధ్యక్షులు అంజయ్య, మండల యువ నాయకులు సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ అభివృద్ధికి కృషి చేస్తాను కడియం



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 3

హనుమకొండ టీచర్స్ కాలనీ ఫేజ్-1లోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో విజయదశమి సందర్భంగా నిర్వహించిన జమ్మి పూజలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. టీచర్స్ కాలనీలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, కాలనీలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపట్టే విధంగా తన వంతు ప్రయత్నం చేస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కడ్తాల్ వాసి మృతి:

సోన్ మండల రిపోర్టర్ అక్టోబర్ 3.( తెలంగాణ పత్రిక)



నిర్మల్‌లో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో సోను మండలం కడ్తాల్ గ్రామానికి చెందిన కొప్పుల సాయన్న ( స్థానిక గంజాల్ టోల్ ప్లాజా ఉద్యోగి ) దుర్మరణం చెందాడు. పని నిమిత్తం నిర్మల్ వెళ్తుండగా బైక్ అదుపుతప్పి బలంగా చెట్టును ఢీ కొంది ఈ ఘటనలో తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. యువకుడు స్నేహశీలి అయినటువంటి సాయన్న మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అల ముకున్నాయి.

## వీణవంక పిఎస్‌లో ఘనంగా సాగిన ఆయుధపూజ...

- వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి..




వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 3 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గురువారం విజయదశమి వేడుకలు ఘనంగా సాగాయి. పూజల్లో భాగంగా పోలీస్ సిబ్బంది కుటుంబ సమేతంగా దుర్గ మాత, ఆయుధ పూజ, వాహన పూజ, శమీ పూజ కార్యక్రమాలను వేద బ్రాహ్మణుల ఆధ్వర్యంలో శాస్త్రబద్ధంగా విజయదశమి వేడుకలను కన్నుల పండుగగా జరుపుకున్నారు. అనంతరం మండల ప్రజలకు, సిబ్బందికి వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి విజయదశమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృత సమావేశం

ఆత్మకూర్ అక్టోబర్ 03, (తెలంగాణ పత్రిక):



కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం గురువారం ఎంపిటిసి అభ్యర్థుల ఇన్చార్జ్ ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసారం తిరుమలగిరి, హౌస్ హుజూర్, కటాక్ష పూర్ ఉమ్మడి గ్రామాల నుండి ఎంపీటీసీ అభ్యర్దిని నియమించేందుకు, అభ్యర్థులు గా ఎస్ డి షరీఫ్ హౌస్ బుజూర్గు, మిరియాల కుమార్ తిరుమలగిరి, షేకిమామ్ హౌస్ బుజూర్గు, కాసు చిన్న రాజన్న కటాక్షపూర్, జన్నాల ప్రశాంత్ కటాక్షపూర్ వీరిని సూచిస్తూ నివేదిక పంపించడమైనదని తెలిపారు. కాగా మండలంలో అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా పండుగ

వాంకిడి, అక్టోబర్ 02 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలో దసరా పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారస్తులు అవినాష్, అనిల్ మాట్లాడుతూ దసరా పండుగ ధర్మం పై దుష్టం విజయానికి సంకేతమన్నారు. శ్రీరాముడు రావణుడిపై విజయానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటారన్నారు. జమ్మి ఆకులను బంగారు ఆకులుగా భావించి పంచుకోవడం సంప్రదాయమని తెలిపారు. పాండవులు ఆయుధాలు దాచి విజయదశమి నాడు కురుక్షేత్రంలో విజయం సాధించారని పేర్కొన్నారు. దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు కోలాటాలతో పాల్గొన్నారు. ఊరేగింపులు, సాంప్రదాయ వేషధారణ ఆకట్టుకున్నాయి. శాంతి, ఐశ్వర్యం నెలకొలగాలని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు..సింగల్ విండో చైర్మన్ జబోరె పెంటు, మాజీ సర్పంచ్ బండే తుకారాం ,మాజీ జడ్పీటీసీ అజయ్ కుమార్,గాదె ప్రవీణ్ ,శివ కుమార్, గ్రామ పెద్దలు వివిధ పార్టీల కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## కోటగిరిలో గాంధీ జయంతి వేడుకలు.

- బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో....



కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 3.

కోటగిరి మండల కేంద్రంలో గురువారం బిఆర్ఎస్ గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. రచ్చ గల్లిలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి తేళ్ల రవికుమార్ తో పాటు టిఆర్ఎస్ నాయకులు నివాళులర్పించారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని పలువురు మాట్లాడుతూ గాంధీ అడుగు జాడల్లో అహింసా మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని సూచించారు. స్థానిక పెద్దలు కప్ప రాజయ్య గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నీవాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సంతోష్ గౌతం సమీర్ శంకర్ గౌడ్ గగన్ అరవింద్ గంగా ప్రసాద్ గౌడ్ ఉమాకాంత్ మేత్రి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి జ్ఞానాన్ని అందించిన ఘనత భారతదే

- ఆర్. ఎస్. ఎస్. ప్రాంత కార్యవాహ కాచం రమేష్



ఆత్మకూరు అక్టోబర్ 03, (తెలంగాణ పత్రిక):

ప్రపంచానికి జ్ఞానాన్ని అందించిన ఘనత భారత్ దే నని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని సరస్వతి సంస్కార కేంద్రంలో గురువారం ఆత్మకూరు ఉప మండల విజయ దశమి ఉత్సవం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కాచం రమేష్ మాట్లాడుతూ డాక్టర్ హెడ్గేవార్ శతాబ్దం క్రితం మహారాష్ట్రలోని నాగపూర్ లో స్థాపించిన ఆర్ఎస్ఎస్ నేడు శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. హిందూ సంఘటితం కోసం ఏర్పడ్డ సంస్థ ఆర్ఎస్ఎస్ అని అన్నారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు దేశభక్తి కలిగి ఉండి ఎక్కడ ఏ సమస్య వచ్చినా ముందుండి సేవ చేసే తత్వాన్ని కలిగి ఉంటారని అన్నారు. కుల మతాలకు అతీతంగా నేడు ఆర్ఎస్ఎస్ ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది శాఖలు ఏర్పడి పనిచేస్తుందని అన్నారు. దేశంలో సంభవించిన అనేక ప్రమాదకరమైన సంఘటనల్లో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు సేవలు అందించాలని గుర్తు చేశారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పంచ పరివర్తన సూత్రాలను పాటించాలని కోరారు. ప్రతి ఆర్ఎస్ఎస్ కార్యకర్త సామాజిక సమరసత కలిగి ఉండాలని, స్వదేశీ సూత్రాన్ని పాటించాలని, చట్టబద్ధమైన పౌర విధులను పాటించాలని, భారత కుటుంబ విలువలను కాపాడుతూ పెంపొందించాలని అలాగే పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు. అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యసాధనకు కార్యకర్తలు కంకణ బద్ధులు కావాలని ఆకాంక్షించారు. భారతీయ సంస్కృతిని పరిరక్షిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో మహిళలను గౌరవించే గొప్ప సంస్కృతి ఉందని ఈ సంస్కృతి పాశ్చాత్య దేశాలలో కనిపించదని అన్నారు. భారత్ విశ్వగురు సాధనలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త ఉప్పుల రవికుమార్, ఖండ కార్యవాహ కందగట్ల విజయకుమార్, జిల్లా సహకార్యవాహ ఉప్పునూతుల శంకర్, జిల్లా సంపర్క ప్రముఖ్ ఆర్. ఎల్. కె. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అక్కంపేట గ్రామంలో జరిగిన ఉప మండల విజయదశమి ఉత్సవంలో జిల్లా ప్రచార కడమంచి విఘ్నేష్, డాక్టర్ వాసరి నవీన్ కుమార్, జిల్లా ప్రచార ప్రముఖ్ ఇందూరి అంశాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపద సమయంలో అతివలకు అండగా ఆదిలాబాద్ షి టీం బృందం

- మహిళలు,చిన్నారుల భద్రత సురక్షత ముఖ్యం.
- ఈనెల లో ఆకతాయిల వేధింపుల పై ప్రత్యేక దృష్టి సారింపు.
- దుర్గా నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్న షీ టీం బృందం.
- మహిళలను వేధించిన, మహిళల సమస్యల కై అందుబాటులో ఆదిలాబాద్ షీ టీం
- 20 అవగాహన కార్యక్రమాల నిర్వహణ
- గత నెలలో 119 సార్లు హాట్స్పాట్ ల తనిఖీ.
- 24 ఈ పెట్టి కేసుల నమోదు.
- 6 కౌన్సిలింగ్ నిర్వహించి సమస్య పరిష్కారం.
- నిన్న సాయంత్రం పట్టణం లో 9 మంది పై, 9 రెడ్ హ్యాండ్ కేసులు మావల పోలీస్ స్టేషన్ లో నమోదు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్.






అక్టోబర్ 3 ( తెలంగాణ పత్రిక)

ఆపద సమయంలో అతివలకు అండగా ఆదిలాబాద్ షి టీం బృందం 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలందిస్తుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లాలో మహిళలు, చిన్నారుల భద్రతకై, రక్షణకై ఆదిలాబాద్ జిల్లా షీ టీం బృందం అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల రక్షణకై విధులను నిర్వర్తిస్తుందని, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దుర్గా నవరాత్రి ఉత్సవాలలో రాత్రి సమయాలలో ఆకతాయిలు అల్లరి చేస్తూ మహిళలను వేధించిన సందర్భాలలో రెడ్ హ్యాండెడ్ గా ఈ నెలలో 16 కేసులు నమోదు చేసినట్లు, షీ టీం బృందం ప్రత్యేకంగా రాత్రి సమయాలలో రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాలలో సంచరిస్తూ మహిళలను వేధిస్తున్న వారిపై దృష్టి సారించిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఆదిలాబాద్ షీ టీం బృందాలు యువతులకు, విద్యార్థిని విద్యార్థులకు, పని స్థలాలలో మహిళలకు ప్రత్యేకంగా 20అవగాహన కార్యక్రమాలు నిర్వహించి చైతన్య పరచడం జరుగుతుంది. ఈ సందర్భంగా సెప్టెంబర్ నెలలో షీ టీం బృందాల ద్వారా 24 ఈ పెట్టీ కేసుల నమోదు చేయడం జరిగిందని తెలిపారు. షీ టీం బృందాలు నెల రోజులలో జిల్లా వ్యాప్తంగా 119 హాట్స్పాట్ల లో తనిఖీ చేయడం జరిగింది, పలు గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. షి టీం బృందం సభ్యులు చకచక్యంగా వ్యవహరిస్తూ నవరాత్రి ఉత్సవాలలో ప్రత్యేక బృందం చే మహిళలకు రక్షణగా, మహిళలు వేధింపులకు గురికాకుండా అడ్డుపడుతూ ఆకతాయిల పట్ల చట్ట పరంగా వ్యవహరిస్తూ ఉందని తెలిపారు. 6 కౌన్సిలింగ్ల ద్వారా కేసులలో పరిష్కారం చూప బడింది అని తెలిపారు. ఆపత్కాల సమయంలో ఆదిలాబాద్ షి టీం బృందాల ను సంప్రదించాలంటే 8712659953 నంబర్కు ఫోన్ ద్వారా సంప్రదిం చాలన్నారు. 5 గ్రామాలలో కార్యక్రమాలు నిర్వహించి మహిళల పట్ల జరిగే నేరాలపై,చైల్డ్ మ్యారేజ్, సైబర్ నేరాలపై, సోషల్ మీడియా నేరాలపై, చిన్నారులకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై అవగాహనలు కల్పించి చైతన్యపరచడం జరిగిందని తెలియజేశారు. ఈ నెలలో మహిళల సమస్యలతో దాదాపు 31 మొబైల్ ఫోన్ కాల్స్ వచ్చినట్లు వారికి తగిన సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. షీ టీం బృంద సభ్యులు ఏఎస్ఐ బి సుశీల, హెడ్ కానిస్టేబుల్ వాణి శ్రీ, మహిళా సిబ్బంది షీ టీం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. 9 మంది ఆకతాయిల పై మావల పోలీస్ స్టేషన్లో 9 కేసులు నమోదు. నిన్న ఒక్కరోజే దసరా సందర్భంగా రాత్రి సమయంలో దస్నాపూర్ ప్రాంతంలో మహిళలను వేధించిన, ఆకతాయి చేష్టలు చేసిన 9 మంది యువకులపై మావల పోలీస్ స్టేషన్



నందు 9 కేసులు నమోదు చేయబడినట్లు తెలిపారు. వారి వివరాలు 1) షిండే రాహుల్ s/o రామచంద్ర, 2) యోగేష్ s/o గుణవంత్ రావు 3) పద్మశాలి విట్టల్ s/o రాజు 4) షిండే నితిన్ s/o మారుతి. 5) అడలోలు నరేష్ s/o సుధాకర్. 6) రోహిత్ s/o సేతులాల్. 7) బొంపల్లి ప్రసాద్ s/o పుచ్చయ్య. 8) షేక్ పరవేష్ s/o మొబీన్. 9) ధూత్రి పరమేశ్వర్ s/o సంతోష్. వీరందరూ ఆదిలాబాద్ పట్టణానికి చెందిన వారిని వీరి పై మావల పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయిందని తెలిపారు. అదేవిధంగా రెండు రోజుల క్రితం ఆదిలాబాద్ నుండి కేలాపూర్ వెళ్లే పాదయాత్ర సమయంలో మహిళను వేధించిన వ్యక్తి 10) మడావి ధత్తు s/o రాథోడ్. పై కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు. మహిళలకు, చిన్నారులకు రక్షణగా ఆదిలాబాద్ పోలీస్ వ్యవస్థ 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవలందిస్తుందని హామీ ఇచ్చారు.

# విధులలో క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరి

- గంజాయి, మాదకద్రవ్యాలను జిల్లాలో రూపుమాపే దిశగా కృషి చేయాలి
- రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఉండాలి.
- పోలీస్ స్టేషన్ పరిశుభ్రత, 5ఎస్ విధానాన్ని అమలు చేయాలి.
- కేసుల దర్యాప్తు, నేర పరిశోధన లో బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా ఉండాలి.
- పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వివరించాలి.
- స్టేషన్ సిబ్బంది విధులను సక్రమంగా పర్యవేక్షించాలి.
- బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్





తెలంగాణ పత్రిక బోథ్ నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 03:-

పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరూ సమయపాలన, క్రమశిక్షణ తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు. స్టేషన్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ప్రతిరోజు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రతతో ఉంచు కోవాలని సూచించారు. పోలీస్స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని, సమస్యల ను శాశ్వతంగా పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పూర్తిగా పరిశీలించి పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాలను పరిశీలించి వాటి కేసుల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సు లేకుండా ఉండాలని తెలిపారు. కేసులో దర్యాప్తు, నేర పరిశోధన పై పురోగతి సాధించాలని, నాణ్యమైన దర్యాప్తు నిర్వహించి బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా నివేదికలను పూర్తి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణలో 5ఎస్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. రానున్నది ఎన్నికల సమయం ప్రతి గ్రామాన వీపీఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేసి, సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకొని, ఎలాంటి ఆసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామస్తులతో సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సైబర్ క్రైమ్, డిజిటల్ ఫ్రాడ్, గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం వాటి వల్ల కలుగు అనర్థాల పై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. యువత, మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలు చెడు వ్యసనాల బారిన పడకుండా, చదువు పై ఉన్న ఆవశ్యకతను తెలియజేసే ఉన్నత చదువులు అభ్యసించేలా ప్రోత్సహించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు పోలీసులపై నమ్మకం పెంపొందించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బోత్ సిఐ ఏ వెంకటేశ్వరరావు, బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఊరిలో దసరా ఉత్సవాలు జరుపుకున్న సీఎం రేవంత్ రెడ్డి

- ఘన స్వాగతం పలికిన కొండారెడ్డిపల్లి గ్రామస్తులు..





తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

నాగర్ కర్నూల్ జిల్లా కొండరెడ్డిపల్లిలో జరిగిన దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని దేవాలయాల్లో ఆయన ప్రత్యేక పూజలు చేశారు. దసరా ఉత్సవాలను సీఎం రేవంత్ రెడ్డి తన స్వగ్రామం కొండారెడ్డిపల్లిలో గురువారం రోజున ఘనంగా జరుపుకున్నారు. నాగర్ కర్నూలు జిల్లా వంగూర్ మండలం కొండారెడ్డపల్లికి హెలికాప్టర్లో చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతోపాటు నాగార్జునసాగర్, దేవరకద్ర ఎమ్మెల్యేలు జైవీర్ రెడ్డి ,మధుసూదన్ రెడ్డి లకు గ్రామస్తులు గజమాలతో స్వాగతం పలికి. ఆయన పై పూల వర్షం కురిపిం చారు. అనంతరం ఆ గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకుని సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆ తర్వాత తన నివాసానికి రేవంత్ రెడ్డి చేరుకున్నారు. సాయంత్రం గ్రామంలోని దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక కట్టమైసమ్మ దేవాలయంలో ఆయన పూజలు చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి జమ్మిచెట్టు వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. మరోవైపు స్వగ్రామంలో దసరా ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొంటు న్నారని సమాచారం అందడంతో ఆ పరిసర గ్రామాల ప్రజలంతా కొండారెడ్డిపల్లెకు భారీగా తరలివచ్చారు. దీంతో ఆ గ్రామం జనసంద్రంగా మారింది. మరో వైపు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో కొండారెడ్డిపల్లెలో భారీగా పోలీసులు మోహరించారు. రాత్రి కొండారెడ్డిపల్లి నుండి కొడంగల్ కు చేరుకున్నారు.

# చెడు పై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా పండుగ

**వాంకిడి, అక్టోబర్ 02 (తెలంగాణ పత్రిక):-**

వాంకిడి మండల కేంద్రంలో దసరా పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ పెద్దలు జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారస్తులు అవినాష్, అనిల్ మాట్లాడుతూ దసరా పండుగ ధర్మం పై దుష్టం విజయానికి సంకేతమన్నారు. శ్రీరాముడు రావణుడి పై విజయానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటారన్నారు. జమ్మి ఆకులను బంగారు ఆకులుగా భావించి పంచుకోవడం సంప్రదాయమని తెలిపారు. పాండవులు ఆయుధాలు దాచి విజయ దశమి నాడు కురుక్షేత్రంలో విజయం సాధించారని



పేర్కొన్నారు. దుర్గమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు కోలాటాలతో పాల్గొన్నారు. ఊరేగింపులు, సాంప్రదాయ వేషధారణ ఆకట్టుకున్నాయి. శాంతి, ఐశ్వర్యం నెలకొలగాలని



గ్రామ పెద్దలు ఆకాంక్షించారు..సింగల్ విండో చైర్మన్ జబోరె పెంటు, మాజీ సర్పంచ్ బండే తుకారాం ,మాజీ జడ్పీటీసీ అజయ్ కుమార్,గాదె ప్రవీణ్ ,శివ కుమార్, గ్రామ పెద్దలు వివిధ పార్టీల కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# ఎస్ వి ఈ పి బ్యాంక్ లింకేజీ స్త్రీ నిధి జనరల్ ఈ గ్రేట్ సిఐఎఫ్ మొండి బకాయి వసుల పై సీసీలు వివో ఏలు దృష్టి సారించాలి

**తెలంగాణ పత్రిక- బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-అక్టోబర్ 03:-**

ప్రతి నెల రావలసిన డీసీబీ ప్రకారం అన్ని రకాల మొండి బకాయిలు వసూలు చేయాలి. డి ఆర్ డి ఎ డిపిఎం శేషేరావు వెంకట సాయి ప్రసాద్ స్త్రీనిధి ఆర్ యం పూర్ణచందర్. గ్రామీణ ప్రాంతాలలోని పేద నిరుపేద మహిళ సంఘాలలోని సభ్యులకు బ్యాంక్ స్త్రీ నిధి ఎస్ వి ఈ పి జనరల్ సిఐఎఫ్ ఈ గ్రేట్ సిఐఎఫ్ మొండి బకాయిలపై దృష్టి సారించాలని డిఆర్డిఏ డిపిఎం , శేషేరావు వెంకట సాయి ప్రసాద్ స్త్రీనిధి ఆర్ ఎం పూర్ణచందర్ సీసీలను కోరారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండల్ ఇంద్రాయ మండలం మహిళా సమాఖ్య సమావేశానికి అధ్యక్షత వహించిన మండల సమాఖ్య అధ్యక్షురాలు. కార్యదర్శి కోశాధికారి. దుర్వ కళాబాయి లలిత రావత్ మనిషా అధ్యక్షతన సోమవారం మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపిఎం శేష రావు మాట్లాడుతూ. సెర్ప్ సంస్థ నుంచి అందించిన ప్రతి ఒక్క రుణాలను సక్రమంగా చెల్లించే సంఘాలకు గ్రామ సంఘాలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.. మొండి బకాయిలు చెల్లించని సంఘాలకు తిరిగి వారికి ఎటువంటి రుణాలు ఇవ్వడం జరగదని అన్నారు. నాన్ ఫామ్ డిపిఎం వెంకట సాయి ప్రసాద్ మాట్లాడుతూ. గ్రామ సంఘాలకు ఇచ్చిన ఎస్వీఈపి జనరల్ ఈ గ్రేట్ ఇతర రుణాలను సక్రమంగా చెల్లించే విధంగా గ్రామ సంఘాల అధ్యక్షులు చోరువచూపాలని క్లస్టర్ సీసీలా వివో ఏల సహకారంతో రావలసిన మొండి బకాయిలన్నీ వసూల్ అయ్యేవిధంగా చూడాలని కోరారు. గ్రామ



సంఘాల వారీగా రావలసిన డిమాండ్ కలెక్షన్ బ్యాలెన్స్ ని గ్రామ సంఘాల అధ్యక్షులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ సంఘ పరిధిలో ఉన్న మొండి బకాయిలను సీసీలు దృష్టి సారించి ప్రతి నెల రావలసిన డీసీబీ ప్రకారమే పాత బకాయిలన్నీ కట్టి రెగ్యులర్ చేయాలని అన్నారు. స్త్రీనిధి ఆర్ ఎం పూర్ణచందర్ మాట్లాడుతూ. స్త్రీనిధి నుంచి తీసుకున్న రుణాలను చాలా గ్రామ సంఘాలలో ఎంపీ విపరీతంగా పెరిగిందని. ఇప్పటికే స్త్రీనిధి రికవరీలో జిల్లా చాలా వెనుకబడి ఉందని. అందులో ఇంద్రవెల్లి మండలంలో కూడా చాలామంది బకాయిలు పేరుకుపోయాయి అని అన్నారు. 75% రుణాల రికవరీ లేకపోతే ఆ గ్రామ సంఘ పరిధిలో ఉన్న స్వయం సంఘాలకు స్త్రీ నీది అప్పులు తీసుకోవడానికి ఆ గ్రామ సంఘానికి అర్హత ఉండదని అన్నారు. ప్రతి నెల తీసుకుంటున్న ఎటువంటి అపైన ప్రతినెలా కట్టుకునే సంఘాలకు సభ్యులకు మాత్రమే తిరిగి అప్పులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. తీసుకొని సక్రమంగా కట్టని సభ్యులకు రాబోయే రోజులు భవిష్యత్తు



ఉండదని అన్నారు. అనంతరం గ్రామ సంఘాల వారిగా డీపీఎంలు గ్రామ సంఘాల సీసీ క్లస్టర్ వారీగా టాస్ ఎస్ వి ఈ పి స్త్రీ నిధి బ్యాంక్ లింకేష్ టార్గెట్ అచీవ్మెంట్ జనరల్ ఈ గ్రేడ్ సిఐఎఫ్ రిక్వైరీ నాన్ ఫామ్ ఫామ్ ఆక్టివిటీస్ న్యూ ఎంటర్ ప్రైజ్ ఎగ్జిటింగ్ ఎంటర్ప్రైజ్ ఇంద్రమ్మ ఇల్లు వెదురు చెట్లు పంపిణీ పవర్ ప్లాంట్స్ లోన్ బీమా ప్రమాద బీమా పి ఎం జె జె బి వై పి ఎం ఎస్ బి వై పాత సిఐ రిక్వైరీపై గ్రామ సంఘాల వారిగా సీసీ వారిగా అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం సీసీ వారిగా ఫిజికల్ ఫైనాన్షియల్ గా రికవరీ పై సీసీలకు టార్గెట్ ఇవ్వడం జరిగింది. అనంతరం సీసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అన్ని సెల్ఫ్ అమలు చేస్తున్న పథకాలపై సీసీ వారిగా రివ్యూ చేయడం జరిగింది. ఈ సమావేశంలో మండల ఎమ్మెస్ ఏపిఎం కే మంజుల ఎస్ వి ఈ పి ఏపీఎం మాధవ్ సీసీలు , శ్రీరామ్ విట్టల రావు యాదవ్ జ్యోతి రామ్ మోతిరామ్ లతా భిమవ్వ బాలాజీ పరశురాం. మండల సమాఖ్య కార్యనిర్వాహక సభ్యు లు అకౌంటెంట్ మల్లేష్ వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి రోజున యధావిధిగా మద్యం, మాంసం విక్రయాలు

**- ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కిన మద్యం షాపులు..**

**- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు...**

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)**

జాతిపిత అహింసావాది అయిన గాంధీజీ మహాత్ముడి జయంతి రోజు మద్యం, మాంసం విక్రయాలు నిషేధం. ఎన్నో ఏళ్లుగా ఇది కొనసాగుతుంది. ఈ నిషేధం అమలుకు సంబంధించి ఎక్కడికక్కడ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటారు.గాంధీ జయంతి రోజు మద్యం, మాంసం విక్రయాలు జరపకుండా ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయి. కానీ నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో గాంధీ జయంతి రోజు మద్యం షాపులు మూడు పువ్వులు ఆరు కాయలుగా



యదేచ్ఛగా, కొనసాగుతుండటం కలకలం రేపుతోంది. ప్రభుత్వం మాంసం,మద్యం విక్రయాలపై నిషేధం ఉంటుంది. ఇది అందరికీ తెలిసిందే అయితే కల్వకుర్తి పట్టణంలోని లోని గ్రంథాలయం సమీపంలో ఉన్న బెల్ట్ షాపులు మాత్రం నిబంధాలను పాటించకుండా ఎలాంటి నిషేధాన్ని లెక్కచేయకుండా ధర్జగ బహిరంగంగా మద్యం అమ్ముతున్నారు. మున్సిపల్ అధికారులు ఈ విషయం పై ముందస్తుగా సర్క్యులర్ జారీ చేయాల్సి ఉన్నా,అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ ఎక్సైజ్ అధికారులు స్పందించకపోవడంతొ ప్రజలలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. "పవిత్రమైన గాంధీ జయంతి రోజు ఇలాంటి పరిస్థితులు అనాగరికతకు నిదర్శనం" అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.బాధ్యత వహించని అధికారుల పై చర్యలు తీసుకోవాలని, షాపుల పర్మిషన్ లను రద్దు చేసి, కేసులు నమోదు చేయాలని, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# పంచాయితీ ఎన్నికలు ఆశవ హూల్లో నైరష్యం

**సంగారెడ్డి అక్టోబర్ 03 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...**

సంగారెడ్డి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న ఆశ వహు ల్లో రిజర్వేషన్ల ఖరారు నైరష్యం నింపింది. పదవులు వస్తాయని ఎన్నో ఆశలు పెట్టుకున్నా నేతలను రిజర్వేషన్లు కోలుకోని దెబ్బ తీశాయి. జనరల్ కేటగిరిలో ఆశలు పెట్టుకున్న వారిని, బీసీ కేటగిరి బీసీ కేటగిరీలు ఆశలు పెట్టు కున్న వారిని, ఎస్సీ, ఎస్టి కోటలు దెబ్బతీశాయి. ఎన్నికలకు ఏడాది ముందు నుంచే గ్రామీణ ప్రాంతా ల్లో వివిధ కార్యక్రమాలు చేస్తూ సొంతగా ఖర్చు పెడుతూ ప్రజల్లో పట్టు నిలబెట్టుకోవడం చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. కొన్ని పెద్ద ఊర్లలో సొంత ఖర్చులతో లక్షల్లో ఖర్చు పెట్టి గుడిలను గోపురాలను కట్టించి వాటి యొక్క స్థాపన కోసం కృషి చేస్తున్నటువంటి ఆశవాదుల్లో నిరాశ మిగిల్చింది.




మునుపెన్నడూ లేని విధంగా ఈ యొక్క రిజర్వేషన్ల మార్పు వల్ల మనసుల్లో మార్పు చాలా వచ్చింది. మార్పు అంటే ఏదో పనుల్లో కాదు పనిచేసే విధానం కాదు ఏమి పని చేయకుండా ఉండడమే అనేది మార్పు అనేది తెలిసి వచ్చింది ప్రజలకు. ఐదు సంవత్సరాల నుంచి రిజర్వేషన్ల కోసం ఎదురు చూస్తున్న యువకులకు నేటి బిసి రిజర్వేషన్ల దెబ్బ తో క ముడుచుకొని కూర్చున్నారు. చేసేది ఏమి లేక ఉన్నవాడే ఏమన్నా చేసుకొని నాకెందుకులే అనే తీరులో ప్రతి పల్లెటూర్లలో కనిపించే విధానమే ఈ యొక్క రిజర్వేషన్ల మార్పు.గత ప్రభుత్వం చేసినటు వంటి అప్పుల్లో సర్పంచులు చేసిన అప్పులు కొన్ని ఇప్పటికీ తేరలేవు వారు అదే ఊబిలో ఉంటే కొత్త వారు ఆశవాదులుగా ఉండి మాకు రిజర్వేషన్ అని ఊహల్లో ఉంచుకొని రిజర్వేషన్ రాకపోవడంతో నిరహర్ష చెంది కత్తి మీద స్వాముల నిల్చున్నారు. ఏమి చేయాలో అర్థం కాక పెద్దవారు గానీ చిన్నవారు గాని సీనియర్లు గాని జూనియర్ గాని యువకులు ఎవరికి అర్థం కాని పరిస్థితుల్లో పంచాయితీ గ్రామపంచాయతీ అంటే ఇదే విధానమని గుర్తుకు తెచ్చింది.

# వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

**- మహిళా భక్తుల కోలాటా నృత్యాలు**



**ఆత్మకూరు అక్టోబర్ 03, (తెలంగాణ పత్రిక)**

మండల కేంద్రంలో పోచమ్మ సెంటర్లో శ్రీ వేణుగోపాలస్వామిభజన మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా పూర్తయ్యాయి. శుక్రవారం దుర్గామాత శోభాయాత్ర నిమజ్జన కార్యక్రమాలు జరిగాయి. మహిళలు కోలాటాలు నృత్యాలతో అమ్మవారి ని కీర్తించారు. భక్తులు అమ్మవారికి హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి భజన మండలి, భవాని మాత మాలదారులు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా విజయదశమి జరుపుకున్న బత్తుల వారి పాండి సభ్యులు



**భిక్నూర్, అక్టోబర్ 3 ( తెలంగాణ పత్రిక )**

బిక్కనూరు పట్టణ కేంద్రంలో విజయదశమి ఉత్సవాలు ఘనంగా జరుప బడ్డాయి ఇట్టి ఉత్సవాలలో ప్రతి సంవత్సరము చిన్న బత్తుల వారి పాండి ఆధ్వర్యంలో జండా గల్లీలో జండా ఎగరవేయడం ఆనవాయితీగా వస్తుంది. ఈ విజయదశమి కి కూడా ఆనవాయితీ ప్రకారం గ్రామంలో ఉన్న పెద్దలు డప్పు చప్పులతో చిన్న బత్తుల వారి పాండి ఆధ్వర్యంలో జండా ఎగురవేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్న బత్తుల వారి పాండి సభ్యులు బత్తుల రమేష్ గణేష్ సిద్ద రాములు నర్సింలు నాగభూషణం రామస్వామి ఎల్లేశం సభ్యులు పాల్గొనడం జరిగింది.

# భిక్కనూరు మండల శాఖలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

**భిక్నూర్, అక్టోబర్ 03 ( తెలంగాణ పత్రిక )**

100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్న తరుణంలో దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి ఇందులో భాగంగా భిక్కనూరు మండల కేంద్రంలో 4వ తేదీనాడు ఇట్టి ఉత్సవాలను ఘనంగా జరుపుటకు నిశ్చయించినారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చలపతి ( శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ ) వక్తగా వల్లకాటి సాయినాథ్ ( ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యకారిణి ) గారు పాల్గొంటారని తమ్మలి సాయికుమార్ తెలియజేశారు. ఇట్టి కార్యక్రమాన్ని శ్రీ చైతన్య విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని ఇట్టి కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# గోపిశెట్టి సుష్మితకు ఘనంగా సన్మానం..



**తల్లాడ, తెలంగాణ పత్రిక అక్టోబర్ 3**

తల్లాడ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గ్రూపు 1 ఉద్యోగం సంపాదించిన గోపిశెట్టి సుస్మితను ఆర్యవైశ్య ప్రముఖులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంబూరు మోహన్ రావు, తల్లాడ మాజీ సర్పంచ్ గుర్రం శేషగిరిరావు మాట్లాడుతూ మండలంలో గ్రూప్ వన్ లో పట్టుదలతో చదివి గౌరవప్రదమైన ఉద్యోగాన్ని సంపాదించి ఊరుకు, చదువుకునే పిల్లలకు తల్లిదండ్రులకు మంచి పేరు సంపాదించి, ఆదర్శప్రాయంగా నిలిచిన గోపిశెట్టి సుస్మితకు ధన్యవాదములు తెలియ జేస్తున్నాము అన్నారు. అనంతరం సుస్మిత తల్లిదండ్రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి దంపతులకు వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు జవ్వాజి నరసింహారావు, ధారా విష్ణు మోహన్ రావు, వేమిశెట్టి వెంకటేశ్వరరావు, జవ్వాజి నగేష్, అనుమోలు సర్వేశ్వరరావు, సతీష్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం
GENERAL NEWS

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గాంధీ, శాస్త్రి ల జయంతి



కోదాడ : అక్టోబర్ 03 ( తెలంగాణ పత్రిక )

కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు పాల్గొన్న పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు మాట్లాడుతూ దేశ స్వతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ పాత్ర కీలకమని అన్నారు. సత్యం, అహింస, ధర్మం అనే మార్గంలోనే చివరి వరకు నడిచారని నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పారా సీతయ్య, ఎర్నెని బాబు, గంధం యాదగిరి,బాల్ రెడ్డి, పాలూరి సత్యనారాయణ, పిడతల శ్రీను, అలీ భాయ్, బాగ్దాద్, భాజాన్, ముస్తఫా, సూర్యనారాయణ, పాండు, పుల్లయ్య, ప్రసాద్, షఫీ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

సత్తుపల్లి, అక్టోబర్ 03 (తెలంగాణ పత్రిక)



భారతీయ యువ సేవ సంఘ్ (బివైఎస్ఎస్) ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా చింతలపూడి మండలం రాఘవాపురం పంచాయితీ కమలాపురం గ్రామానికి చెందిన ప్రజలు గత 20 ఏళ్లుగా గ్రామ దేవతగా పూజిస్తున్న పెద్దమ్మ తల్లి గుడి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఏలూరు జిల్లా కలెక్టర్ కి, ఎండోమెంట్ సహాయ కమిషనర్ కి శుక్రవారం పిటిషన్ ఇచ్చినట్లు యువ మోర్చా భారతీయ యువ సేవా సంఘ్ జాతీయ అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పలగాని శ్రీనివాసరావు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి జ్ఞాపకార్థం రక్తదానం




పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 03 (తెలంగాణ పత్రిక)

ఏడాదిక్రితం మరణించిన స్నేహితుడి జ్ఞాపకార్థం రక్తదానం శిబిరాన్ని తోటిమిత్రులు శుక్రవారం చేపట్టారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన శిబిరంలో పలువురు మిత్రులు మాట్లాడుతూ,తమతో చదువుకుని,ఆడిపాడిన స్నేహితుడు కుర్మ రాంప్రసాద్ గతేడాది మరణించాడని,ఆయన పేరు మీద పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. రక్తదానం చేసిన వారిలో తాడిశెట్టి శ్రీకాంత్, తాడిశెట్టి అరుణ్, కుర్మ ప్రవీన్, కుర్మ శివా,కొండ రేవంత్,సుతారి ప్రణయ్,రాజిరెడ్డి తరుణ్,బంటి తదితరులు ఉన్నారు. ఇందులో రేవంత్ అనే స్నేహితుడి 26వ సారి రక్తదాణం చేసి తన ఉదారతను చాటుకున్నాడు.

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా గుగులోతు కిషన్

నర్సంపేట అక్టోబర్ 3 తెలంగాణ పత్రిక



నర్సంపేట : ఖానాపురం మండలనికి చెందిన గుగులోతు కిషన్ టి డబ్ల్యూ జె ఎఫ్ (తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్) వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. శివనగర్ లోని సాయి కన్వెన్షన్ హాల్లో సోమవారం జరిగిన టి డబ్ల్యూ జె యఫ్ మూడ వ జిల్లా మహాసభ లు నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా హాజరైన ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి బసవ పున్నయ్య , రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నూతన జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఇంతకు ముందు సంఘంలో వరంగల్ జిల్లా జాయింట్ సెక్రెటరీ పని చేశారు,ఈసారి నూతన కమిటీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన గుగులోతు కిషన్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శిలు బొక్క దయాసాగర్,చంద్రశేఖర్,రెండవ సారి జిల్లా అధ్యక్షులు పొడేటి అశోక్ నాతో పాటు ఎన్నికైన నూతన కమిటీకి తోటి జర్నలిస్టులు మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జన్మదిన వేడుకలు

-శుభాకాంక్షలు తెలియజేసిన కొత్త కురుమ మంగమ్మ శివకుమార్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ అక్టోబర్ 03 (తెలంగాణ పత్రిక):-



ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రదాత,ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి జన్మదిన వేడుకలు తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూరు క్యాంప్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర నాయకులు,ఖమ్మం ఇన్చార్జి కొత్త కురుమ శివకుమార్,తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు,మాజీ సర్పంచ్,కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి,పూలకుండిని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదుగుల జంగయ్య,శ్యామల,గుడ్ల అర్జున్,మాధురి,కుమార్,శ్రీకాంత్,శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటిసి రేసులో రంగారావు

అక్టోబర్ 3 కొణిజర్ల తెలంగాణ పత్రిక





కొనిజర్ల మండలం బొడియా తండ గ్రామ వాస్తవ్యులు వడిత్య రంగారావు అతి చిన్న వయసులోనే రాజకీయ చాణక్యుడిగా గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు మన రంగారావు గిరిజన శక్తి సంఘం జిల్లా అధ్యక్షులు, మాజీ యూత్ మండల అధ్యక్షులుగా గత ఐదు సంవత్సరాలుగా మరెన్నో సేవా కార్యక్రమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు రాజకీయ అనుభవంతో తనదైన శైలిలో ముద్ర వేసుకున్న నాయకుడు ఇప్పుడు కొనిజర్ల జడ్పీటిసి కి పోటీ చేయటానికి సిద్ధంగా ఉన్నానని మండల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహాయ సహకారంతో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఆశీస్సులతో కొనిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీను, మాజీ ఎంపీపీ గోసు మధు, మాజీ సర్పంచ్ పరిక పల్లి శ్రీను, మాజీ ఎంపిటిసి గుండ్ల కోటేశ్వరావు, మాజీ సర్పంచ్ నరసింహారావు, నాయుడు, పత్తి లాలయ్యా, బానోత్ విక్రమ్ మరియు మండల నాయకుల అండదండలతో కాంగ్రెస్ పార్టీ మండల నాయకత్వం అవకాశం కల్పిస్తే కొనిజర్ల జడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేయడానికి ఎస్టీ అభ్యర్థిగా వడిత్య రంగారావు పోటీకి సిద్ధంగా ఉన్నాను.

## స్వగ్రామంలో విజయదశమి వేడుకల్లో పాల్గొన కలెక్టర్ అనుదీప్

మల్లాపూర్ అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక)



ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తన కుటుంబ సభ్యులతో కలిసి విజయ దశమి వేడుకల్లో పాల్గొనడానికి తన స్వగ్రామం మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామానికి వచ్చారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు, యువకులు, విద్యార్థులు కలెక్టర్ ను కలిసి జమ్మి ఆకు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అనుదీప్ యువకులనుద్దేశించి మాట్లాడుతూ యువత సెల్ ఫోన్లు, దురలవాట్లకు బానిసలు కావద్దని చదువుపట్ల దృష్టి పెట్టాలని, చదువే మనల్ని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెడుతుందని ఉద్బోధించారు. గురువారం రాత్రి గ్రామంలో జరిగిన దుర్గామాత శోభాయాత్ర లో పాల్గొని పూజలు నిర్వహించగా, అర్చకులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ మోహన్ రెడ్డి, కొత్తపల్లి రాజారెడ్డి, రాజేందర్, కట్కం నర్సారెడ్డి, మైలారం సురేష్, అజయ్, బాలసాని లక్ష్మీనారాయణ, సురకంటి హనుమాండ్లు, బొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, గుజ్జెరి శ్రీనివాస్, బర్ల మల్లేష్, విష్ణువర్ధన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## షమీ పూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణా రావు







పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 3 ( తెలంగాణ పత్రిక )

ఓదెల మండలంలోని తన స్వగ్రామం అయిన రూపునారాయణపేట గ్రామంలో గురువారం రోజున విజయదశమి మహోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు కుటుంబ సమేతంగా గ్రామస్తులతో కలిసి షమీ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూచెడు ఎంత ప్రభావవంతమైనప్పటికీ. ఎప్పటికీ మంచే విజయం సాధిస్తుందని, అలాగే అడ్డంకులను, కష్టాలను ఎదుర్కునే శక్తి, సామర్థ్యం, ధైర్యం ప్రజలందరిపై ఉండాలని అమ్మవారిని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలచే అమ్మవారి ఊరేగింపు

నర్సంపేట అక్టోబర్ 3 తెలంగాణ పత్రిక





వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని పనికర లో శుక్రవారం పెద్దమ్మ గద్ద సెంటర్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహానికి 9 రోజులు పూజల అనంతరం అమ్మవారికి ఉపయోగించిన అలంకరణ వస్తువులు లడ్డు చీరలు 1,50,000 పైన వేలంపాటలో భక్తులు దక్కించుకున్నారు. వేలం పాటలు నిర్వహించిన అనంతరం దాదాపు 200 మంది మహిళలు అమ్మవారిని కోలాటాలు వేస్తూ అంగరంగ వైభవంగా గ్రామ పురవీధుల్లో ఊరేగించి నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో అమ్మవారి నిత్య పూజ పూజారి కోల సమ్మయ్య, నిర్వాహకులు, అమ్మవారి మాలధారులు, గుంటుపల్లి అరుణకుమారి ,జినుకల హాసిని, కీర్తి పద్మ, నంచర్ల రజిని, గర్నెపెల్లి మౌనిక, గర్ని పెల్లి రాధిక, వరంగంటి కవిత, మద్రి సుజాత,భొనగిరి ఐలమ్మ, నిమ్మల పద్మ, యాట పద్మ, కాశ బోయిన మహేంద్ర, లతోపాటు కొత్త రఘు, నంచర్ల లక్ష్మణ్ చారి , లింగాపురం రాజు, రాచకొండ యాదగిరి, కీర్తి సురేష్, బుర్ర సతీష్ , చాట్ల సారంగం గురుస్వామి, వరంగంటి అఖిల్ ,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ బీజేపీ ఎమ్మెల్యే గుజ్జులకు దసరా శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు

పెద్దపల్లి,నియోజకవర్గం అక్టోబర్ 03 (తెలంగాణ పత్రిక)



పెద్దపల్లి బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణ రెడ్డి దసరా పండుగ సందర్భంగా తన నివాసంలో గురువారం రోజున జమ్మీ ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి,ఆశీర్వాదం తీసుకున్న బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు,ఉపాధ్యక్షులు గజభీంకర్ పవన్,ఎనగందుల సతీష్. ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సుల్తానాబాద్ మున్సిపాలిటీలో బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులను అధిక సంఖ్యలో ఎలా గెలిపించుకోవాలో మాకు దిశ నిర్దేశం చేస్తు ప్రతి వార్డుకు తనే స్వయంగా వచ్చి ప్రచారం చేసి అధిక సంఖ్యలో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే సుల్తానాబాద్ మున్సిపాలిటీలో బిజెపి పార్టీ బలోపేతం కోసం చేస్తున్న కార్యక్రమాలను మాజీ ఎమ్మెల్యే గుజ్జుల ప్రతి నాయకులకు కార్యకర్తలకు వివరించడం జరిగింది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
శనివారం,
అక్టోబర్ 04 2025
కరీంనగర్



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తాచాటాలి

-ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,
-రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్,

సత్తుపల్లి,అక్టోబర్ 03(తెలంగాణ పత్రిక)

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తాచాటాలని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు నిరంతర ప్రజా సేవకురాలు, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అభివృద్ధి ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం, స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం శుక్రవారం సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి





దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ముందుకు సాగలన్నారు. కలిసికట్టుగా పని చేస్తే విజయం మనదేనని అన్నారు. పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మనకు శ్రీరామ రక్ష అని, విడతల వారీగా 6 గ్యారెంటీల అమలతో పాటుగా హామీ ఇవ్వని పథకాలను కూడా అమలు చేస్తు ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందన్న విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి యొక్క కార్యకర్త ,నాయకుడు కష్టపడి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అనంతగిరి మండల ఎన్నికల సన్నాహక సమావేశం

-రంగయ్య గూడెం కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపసర్పంచ్ చల్లమయ్య బిఆర్ఎస్ లో చేరిక
-మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్

అనంతగిరి : అక్టోబర్ 03 ( తెలంగాణ పత్రిక )

అనంతగిరి మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని అన్నారు. ఆరు గ్యారంటీలతో 420 హామీలతో ప్రజలను నట్టేట ముంచింది ఈ కాంగ్రెస్ అమలు కాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, మహిళలను, నిరుద్యోగులను, సబ్బండ వర్గాలను మోసం చేసింది.స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఐకమత్యంగా పని చేసి ఏకాభిప్రాయంతో అభర్థులను ఎన్నుకోవాలని అన్నారు. ప్రజలకు రేవంత్ చేస్తున్న మోసలను అమలుగాని హామీలను ఇచ్చి మోసగించిన విధానాన్ని





అర్థమయ్యేలా వివరించాలని అన్నారు. అధికారం సాధించాలని గ్రామాల్లో కులమతాల మధ్య చిచ్చు పెడుతూ అభ్యర్థులను భయపెడుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారి బెదిరింపులకు భయపడొద్దని అండగా ఉంటానని ఎంతకైనా వెనుకాడభోమని పార్టీ శ్రేణులు ధైర్యంగా ముందడుగు వేయాలని ప్రజలు అన్నీ గమనిస్తున్నారు ప్రజలు కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని రాభోయే రోజుల్లో కెసిఆర్ పాలన రావాలంటే స్థానిక ఎన్నికలే అందుకు పునాదులు వేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారని ఎన్నికలు ఏవైనా టిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్,ఉపాధ్యక్షులు యండి అఫ్జల్,మట్టపల్లి పుల్లయ్య గౌడ్,పి వీరయ్య,ఐతన బోయిన వెంకటేశ్వర్లు,మట్టపల్లి సైదులు,రాజగోపాల్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రమేష్,మొజేష్,ఎస్టీ సెల్ అధ్యక్షులు బోస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటప్పయ్య,యూత్ అధ్యక్షులు గంగూరి సంతోష్,పూర్ణ చందర్ రావు, సయ్యద్ సైదా, కమాల్, భూక్యా రవి మరియు అన్ని గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 69వ ధమ్మ చక్ర పరివర్తన దినోత్సవం

వాంకిడి అక్టోబర్, 03 (తెలంగాణ పత్రిక ):-

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో 69వ ధమ్మ చక్ర పరివర్తన దినోత్సవాన్ని భారతీయ బౌద్ధ మహా సభ, అంబేద్కర్ యువజన సంఘం, సిద్ధార్థ్ యువజన సంఘం, రమబాయి మహిళా సంఘం గురువారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు జై రాం ఉప్రే పంచశీల్ పతాకాన్ని ఆవిష్కరించారు. భిక్షు భారత్వాజ్, జై రాం ఉప్రే మాట్లాడుతూ.. దసరా పండగ రాగం, మోహం, లోభం, ద్వేషం, అహంకారం, ఈర్ష్య, కోపం, అభిమానం, మూర?త్వం, అసూయ ఇవన్నీ నశింప జేయాలనే దసరా పండగ సందేశాన్ని ఇస్తుందని వారన్నారు. పది రకాల చెడు భావాలను





తొలగించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ డా. అంబేద్కర్ 1956లో నాగపూర్‌లో లక్షలాది అనుచరులతో భంతేజీ చంద్రమణి సమక్షం లో బౌద్ధ ధర్మ దీక్ష స్వీకరించారని,అలా భారతదేశ భౌగోళిక, సామాజిక రూపు రేఖలను మార్చిన మహోన్నత కార్యం అంబేద్కర్ చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో దుర్గం దుర్గాజీ, విజయ్ ఉప్రే, రోషన్ ఉప్రే, ఉప్రే రాజేశ్వర్, దుర్గం పెంటు శ్రీనివాస్ భారత్ ,సందీప్ సిద్ధార్థ యువజన సంఘం, రమబాయి మహిళా సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సంఘ సభ్యులు తీసుకున్న ప్రతి రుణాలను సక్రమంగా చెల్లించే సంఘ సభ్యులకు మంచి భవిష్యత్తు ఉంటుంది

-క్లస్టర్ సీసీలు త్రిమూర్తులు.
-స్వయం సహాయక సంఘంలోని సభ్యులు తీసుకుంటున్న ప్రతి రుణాలను సక్రమంగా చెల్లించే సభ్యులకు మంచి భవిష్యత్తు ఉంటుంది
-క్లస్టర్ సీసీలు త్రిమూర్తులు శ్రీరామ్ బాలాజీ యాదవ్.

తెలంగాణ పత్రిక- బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-అక్టోబర్ 03:-

గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేద పేద మహిళల ఆర్థికంగా బలోపేతం కోసం అందిస్తున్న ప్రతి రుణాలను సంఘంలోని సభ్యురాలు తీసుకుంటున్న ప్రతి రుణాలను సక్రమంగా చెల్లించే సంఘ సభ్యులకు మంచి భవిష్యత్తు ఉంటుందని. ముత్నూర్ క్లస్టర్ త్రిమూర్తి సిసిలైనా శ్రీరాం బాలాజీ యాదవ్ మహిళలని కోరారు. ఆదిలాబాద్ జిల్లా మూతనూరు మండల కేంద్రంలోని జై హనుమాన్ వివో సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా త్రిమూర్తులు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి



దృష్టిలో పెట్టుకొని ఆర్థికంగా బలోపేతం కోసం బ్యాంకు సిఐఎఫ్ ఈ గ్రేట్ ఎస్ వి ఈ పి సిఐఎఫ్ రుణాలను ప్రతినెలా సక్రమంగా చెల్లిస్తే వారికి మరింత రుణాలు అందిస్తామని అన్నారు. ప్రతి తీసుకుంటున్నా రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొని ఆర్థికంగా మహిళలు బలోపేతం కావాలని అన్నారు. ప్రతినెల గ్రామ సంఘంలోని స్వయం స్వయం సంఘాలు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ప్రతి సంఘానికి పంచ సూత్రాలైన ప్రతి నెల క్రమం తప్పని సమావేశాలు పోదుపులు అప్పులు వసూలు చేయడం తిరిగి అప్పులు చెల్లించడం సమావేశంలోనే పుస్తక నిర్వహణ చేయడం పంచ సూత్రాలు ప్రతి స్వయం సహాయక సంఘంలో పాటించాలని అన్నారు. స్వయం సహాయక సంఘాలకు సమావేశాలు గుండెకాయ లాంటివని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంఘాల సభ్యులకు అమలు చేస్తున్న బీమా పథకాలైన పీఎం జేజేబి వై పి ఎం ఎస్ బి వై అటల్ పెన్షన్ యోజన రుణాల భీమా ప్రమాద బీమా పథకాలపై మహిళా సంఘాలకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో సీసీ క్లస్టర్ త్రిమూర్తులైన శ్రీ రామ్ బాలాజీ యాదవ్ గ్రామ సంఘం అధ్యక్షులు కార్యనిర్వాహక సభ్యులు వివోఏ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఈ గ్రేట్ ఈ ఐ ఎఫ్ 5000 ఈ గ్రేట్ స్త్రీనిధి మొండి బకాయిలు 6000 పొదుపులు 1800 రూపంలో వసూలు చేశారు.

## కిడ్నీ బాధితుడు కి ఆర్థిక సహాయం

పినపాక,, అక్టోబర్ 03(తెలంగాణ పత్రిక)

హెల్పింగ్ హ్యాండ్స్ వారి ఆధ్వర్యంలో బావి కూనవరం ప్రాంతానికీ చెందిన వనచర్ల శ్రీనివాస్ కిడ్నీ సమస్య తో బాధ పడుతు టిఫిన్ బండి నడుపుతూ జీవనం సాగించేవాడు కిడ్నీ సమస్య తో ఆసుపత్రి వైద్య ఖర్చులతో కుటుంబ పోషణ భారంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నవనీత్, సుధీర్ ఆధ్వర్యంలో కిడ్నీ బాధితుడికి పదహారు వేల రూపాయలు కూతురు హనీషా చదువు నిమిత్తం సైకిల్ నీ ఆంధ్రప్రభ ఆర్.సీ. ఇంచార్జి టి వై జె ఎ జిల్లా అధ్యక్షులు మార్తి శ్రీనివాస్ యాదవ్ చేతులు మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సనప భారత్ అమూల్ శ్రీనివాస్ , ఇల్లా కృష్ణ ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## గోపా అధ్వర్యంలో గౌడ సంఘ సభ్యులకు సన్మానం



నర్సంపేట అక్టోబర్ 3 తెలంగాణ పత్రిక

గోపా ఆధ్వర్యంలో పట్టణ గౌడ సంఘ సభ్యులకు కంఠమేశ్వరుని ఆలయంలో శాలువాలతో శుక్రవారం ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా గోపా అసోసియేట్ అధ్యక్షులు రామగోని సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ కంఠమేశ్వరుని వేడుకలు విజవంతం చేయుటకు అందరూ కృషి చేయాలన్నారు. రాజకీయాలకు అతీతంగా గీత కార్మికులు, ఉద్యోగులు, వ్యాపారస్తులు,ప్రజా ప్రతినిధులు, జర్నలిస్ట్ సోదరులు కలిసి కట్టుగా ఉండి కన్నుల పండుగగా జరుపుకోవాలని సుధాకర్ గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్,గిరాగాని శ్రీనివాస్ గౌడ్, కొయ్యేడి సనత్ గౌడ్, విలాసారాపు నరేందర్ గౌడ్, గండి లింగయ్య గౌడ్, దుపటి మనోహర్ గౌడ్, వేముల సాంబయ్య గౌడ్, ఊడ్గుల శ్రీనివాస్ గౌడ్, పుల్లూరు శ్రీనివాస్ గౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర రెడ్డికి నివాళ్ళు అర్పించిన

-మండల కాంగ్రెస్ నాయకులు

మోతె , అక్టోబర్ 3 తెలంగాణ పత్రిక శుక్రవారం

హైదరాబాద్ బంజారాహిల్స్ లోని టైగర్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి స్వగృహంలో మాజీమంత్రి రామిరెడ్డి దామోదర్ రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి పార్థివ దేహం పై పూల మాలలు వేసి వారికి నివాళులు అర్పించారు వారు ఐదు సార్లు యం యల్ ఏ గా పనిచేశారని వారు పార్టీ ని కాపాడటంలో ఎనలేని సేవ చేశారని పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకున్నారని గుర్తుచేసుకున్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి , మాజీ జడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు , కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి , మండల యూత్ అధ్యక్షులు వెలుగు వీరన్న , మాజీ సర్పంచ్ తిరుపతి , గడ్డం రామ్ రెడ్డి , సతీష్ బాబు



## కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

# తహసీల్దార్ గోపాల కృష్ణ

పినపాక, అక్టోబర్ 03(తెలంగాణ పత్రిక)

స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పినపాక తహసిల్దార్, మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ గోపాలకృష్ణ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన తాసిల్దార్ కార్యాలయంలో మాట్లాడారు . సెప్టెంబర్ 29 నుంచే జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని తెలిపారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ప్రచారానికి 3 రోజులు ముందుగానే అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ పక్కాగా అమలయ్యేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎక్కడైనా ఎవరైనా కోడ్ ఉల్లంఘించినట్లు, డబ్బులు పంచినట్లు సమాచారముంటే ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.




# నూతన కమిటీ కి సన్మానం

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 3:

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామశాఖ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ బాధ్యులను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే,డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సన్మానించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ఎల్ గౌడ్, మాజీ సర్పంచ్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యం లో శుక్రవారం ఎల్ఎండి కాలనీ లోని ప్రజాభవన్ లో ఎమ్మెల్యేని కలవగా, ఆయన వారికి శాలువాలు కప్పి సన్మానించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జేజేల సంపత్, ఉపాధ్యక్షులు నాంపల్లి ఆంజనేయులు, తూముల శ్రీనివాస్ నాయి,ప్రధాన కార్యదర్శి శానగొండ సంపత్, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్,మన్నెంపల్లి గ్రామ శాఖ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి జాఫర్, కిసాన్ సెల్ అధ్యక్షుడు తాళ్లపల్లి కొమురయ్య, మండల నాయకులు పొట్ట శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
GENERAL NEWS

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ పోటీ



ఏన్కూర్ తెలంగాణ పత్రిక ఆగస్టు 03:
స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏన్కూర్ మండలంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) అభ్యర్థులు పోటీ చేస్తారని సీపీఐ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్ పేర్కొన్నారు. ఏన్కూరులో ముఖ్య కార్యకర్తల సమావేశం భానోత్ రాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాగర్లమూడి రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఏన్కూర్ మండలంలో జడ్పీటీసీ తో పాటు బలమున్న అన్ని ఎంపీటీసీ స్థానాల్లో సీపీఐ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని తెలిపారు. కలిసొచ్చే పార్టీలతో పొత్తు అవగాహనతో ముందుకెళ్తామన్నారు. సీపీఐ పార్టీ అభ్యర్థులను ప్రజలు గెలిపించాలని కోరారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ (సీపీఐ) దేశంలో ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా డిసెంబర్ నెలలో ముగింపు ఉత్సవాలు ఖమ్మంలో జరుగుతాయని దానికి దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు పాల్గొంటున్నారని దాని జయప్రదానికి ఈ నెల 5న ఖమ్మంలోని సన్నాహక సమావేశం యస్ ర్ గార్డెన్ లో జరుగుతుందని దానికి మండలంలో కౌన్సిల్,కార్యవర్గ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా సమితి సభ్యులు తెప్పల సత్యం, అమరనేని వీరభద్రమ్, మండల కార్యవర్గ సభ్యులు బోగిన బోయిన నాగేశ్వరావు, నల్లపటి నర్సింహ రావు, బనోత్ లక్ పతి, ఎల్లయ్య, తాళ్లూరి రమణ, మళ్ళింపాటి కోటేశ్వర రావు, సొలం నాగరాజు,సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జయంతి వేడుకలు



ఏన్కూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 02:
ఏన్కూరు మండల పరిధిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చిరాం నాయక్,గాంధీజీ గ్రహానికి పూలమాలవేసి మహాత్మ గాంధీజీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస మార్గాలు నేటి సమాజానికి మార్గదర్శకమని లచ్చిరాం నాయక్ తెలియజేశారు. అలాగే వ్యవసాయ మార్కెట్లో పత్తి కొనుగోలు ప్రారంభమయ్యాయి. పత్తికి మద్దతు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ పోలీస్ కమిషనరేట్లో ఘనంగా ఆయుధ పూజ




తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 3
దసరా పండుగను పురస్కరించుకుని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఆయుధ పూజను ఈరోజు ఘనంగా నిర్వహించారు. పోలీస్ ఆయుధాగారం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ సన్ ప్రీత్ సింగ్ అధికారులతో కలిసి ఆయుధాలతో పాటు పోలీస్ వాహనాలకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీ, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి దామోదర్ రెడ్డికి నివాళులర్పించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

తెలంగాణ పత్రిక అక్టోబర్ 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో



మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, సూర్యాపేట నియోజకవర్గ ఇన్ చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అకాల మరణం చెందగా.. హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లో గల దామోదర్ రెడ్డి నివాసానికి వెళ్లి.. ఆయన పార్థివ దేహం వద్ద రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం ఘన నివాళులర్పించారు. నల్లగొండ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడని, ప్రజాసేవ పట్ల ఆయన చూపిన అంకితభావం ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తుందని వారి సేవలను స్మరించుకున్నారు. దామోదర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఘన్ముక్లలో ఘనంగా దుర్గమాత శోభాయాత్ర

**- గ్రామస్తులు అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శన...**
**- శ్రీ భవాని శంకర ఆలయ చైర్మన్ జిన్నారపు శివకుమార్..**

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 3 ( తెలంగాణ పత్రిక).
వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామంలోని శ్రీ భవాని శంకర ఆలయంలో ఆలయ చైర్మన్ జిన్నారపు శివ కుమార్ ఆధ్వర్యంలో దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా అమ్మవారి చీరలను వేలం వేశారు. అమ్మవారి ముందు చిన్నారు లు చేసిన భరతనాట్య, నృత్య ప్రదర్శనలు గ్రామస్తులను అలరిం చాయి. మాయమైపోతున్న ప్రాచీన కళకు, జీవం పోస్తున్న చిన్నారులను గ్రామస్తులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం భక్తులకు లడ్డు, పులిహోర ప్రసాదాలు అందజేశారు. ట్రాక్టర్లను పూలతో అలంకరించి, సాయంత్రం సమయాన గ్రామ పురవీధుల గుండా





వెళ్తుండగా, గ్రామ ప్రజలు మంగళహారతులు పడుతూ, అమ్మవారికి టెంకాయ కొట్టి అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ చైర్మన్ జిన్నారపు శివకుమార్ మాట్లాడుతూ.. గ్రామ సుభిక్షం కొరకు ప్రతి సంవత్సరం అమ్మవారి ప్రతిష్టాపన చేసి, తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు చేసి, నవరాత్రుల అనంతరం అమ్మవారిని ప్రత్యేక పూజలతో, అలంకరించి నిమజ్జనం చేయడం జరుగుతుందని అన్నారు. నిమజ్జన శోభాయాత్రలో డీజే పాటలకు యువకులు, చిన్నారులు, మహిళలు ఆడుతు పాడుతు సంతోషంగా అమ్మవారిని సాగనంపారు. అతిథి దేవలపర్స్ అధినేత, నర్సింగపూర్ ముద్దుబిడ్డ, కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి కుమార్తె శాన్విక రెడ్డి, అదే గ్రామానికి చెందిన నందికొండ అదిత రెడ్డి చేసిన నాట్య ప్రదర్శనకు ఘన్ముక్ల గ్రామ ప్రజలు, భక్తులు మంత్ర ముగ్ధుల య్యారు. దుర్గదేవి నవరాత్రి ఉత్సవాలకు సహకరించి గుడిపాటి రాంరెడ్డి, గుడిపాటి వీరారెడ్డి,ముక్క శివ కుమార్,పలువురు దాతలకు, గ్రామ స్తులకు ఆలయ చైర్మన్ జిన్నారపు శివకుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలిపే లక్ష్యంగా పనిచేయాలి

**- గుత్తా వంశీ మండల బిజెపి అధ్యక్షులు**

అక్టోబర్ 3 రఘునాథపాలెం (తెలంగాణ పత్రిక)
రఘునాథ పాలెం మండలం భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సూచనల మేరకు రఘునాథ పాలెం మండల అధ్యక్షులు గుత్తా వంశీ ఆధ్వర్యంలో రఘునాథ పాలెం మండల పరిధిలోని కోయచలక గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు గుత్తా వంశీ మాట్లాడుతూ జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలు దగ్గరకు వస్తున్న సమయంలో ప్రతి బీజేపీ నాయకులు, కార్యకర్తలు పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలి అని గెలుపే లక్ష్యంగా బీజేపీ పార్టీ సిద్ధాంతము నమ్ముకొని ప్రతి బూత్ స్థాయి నుంచి పోరాడి గెలుపే సాధనగా కృషి చేస్తూ ముందుకు సాగాలని నాయకులకు, కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. అలాగే రఘునాథ పాలెం మండలములో ఉన్న 13 ఎంపీటీసి జడ్పీటీసీ స్థలంలలో తమ అభ్యర్థులను నిలపెట్టడానికి సిద్ధంగా ఉన్నాము అని



ఆ ప్రక్రియ కూడా పూర్తి అయిందని చెప్పినారు. ఇంక ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు గుత్తా వెంకయ్య, సీనియర్ నాయకులు కోటేరు మోహన్ రెడ్డి, మంచుకొండ సీనియర్ నాయకులు పుల్లయ్య, కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కేతినేని రవి, మండల ప్రధాన కార్యదర్శులు భూక్యా బాలాజీ, ఈర్లల రాంబాబు,ఉపాధ్యక్షులు పసుపులేటి నరసింహా రావు, లాకవత్ శంకర్, కార్యదర్శులు బాణోతు రవి, జిల్లా ఎస్సీ మోర్చ కార్యవర్గం సభ్యులు తగరం శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు గొర్రె రామ చంద్రయ్య, యువ మోర్చ నాయకులు సాయి చైతన్య,



హర్యాతండ బూత్ అధ్యక్షులు భావ్ సింగ్, ఐలా నరేష్, బొడ్డు నాగేశ్వరావు, కే.వెంకటేశ్వర్లు, పాపట పల్లి బూత్ అధ్యక్షులు నరసింహా రావు, లచ్చిరామ్ తండ బూతు అధ్యక్షులు వెంకన్న, సీనియర్ నాయకులు డి.రామారావు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఫలించిన మాజీ ఎంపీ నామ కృషి - రాష్ట్రానికి నాలుగు కేంద్రీయ విద్యాలయాలు

**- ప్రజల ఆశల సాకారం దిశగా మాజీ ఎంపీ నామ అడుగులు**
**- రాష్ట్రంలో మాజీ ఎంపీ నామకు పలువురి కృతజ్ఞతలు**

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)
ఎట్టకేలకు మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు కృషి ఫలించింది. తెలంగాణ రాష్ట్రానికి నాలుగు కేంద్రీయ విద్యాలయాలు మంజూరు కావడంతో ఎంతోకాలంగా కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు కోసం మాజీ ఎంపీ నామా చేసిన పోరాటానికి ఫలితం దక్కినట్టు అయింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన జిల్లాలకు అభివృద్ధి ప్రాధాన్యం ఇస్తూ, కేంద్రీయ విద్యాలయాలను అందుబాటులోకి తీసుకురావాలన్న సంకల్పంతో బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు నిరంతర కృషి చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రం విభజన అనంతరం జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగిన తరువాత, విద్యా రంగ అభివృద్ధికి కీలకంగా మారిన కేంద్రీయ విద్యాలయాల మంజూరులో నామ పాత్ర విశేషమైందనే చెప్పాలి. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల ఆశీర్వాదంతో రెండు సార్లు ఎంపీగా గెలిచిన నామ తన నియోజకవర్గానికి, రాష్ట్రానికి అనేక కేంద్ర పథకాలను తీసుకురావడంలో కృషి చేశారు. మొదటి సారి ఎంపీగా గెలిచినప్పటి నుంచే కేవీ బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల సమస్యలు, విద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కోసం ఆయన నిరంతర పోరాటం కొనసాగించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత, కొత్త జిల్లాలు వచ్చిన నేపథ్యంలో 17వ లోక్‌సభలో అనేక సార్లు పార్లమెంట్ లో రాష్ట్రనికి రావాల్సిన పలు కీలకమైన ప్రాజెక్టులపై ప్రశ్నలు అడగటంతో పాటు, కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రికి లేఖలు రాసి విజ్ఞప్తులు చేసి సమస్యను ఢిల్లీ దాకా తీసుకెళ్లారు. దీర్ఘకాలిక కృషి ఫలితంగా కేంద్రం ఇటీవల నాలుగు కొత్త కేంద్రీయ విద్యాలయాలను తెలంగాణకు మంజూరు చేసింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు %-% యాస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ కింద, ములుగు జిల్లా కేంద్రం లో , వనపర్తి జిల్లా నాగవరం శివార్ లో , జగిత్యాల జిల్లా చెల్గల్ లో నూతనంగా కేవీ లు ఏర్పాటు కానున్నాయి. ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కేవీ లు 35, కొత్తగా మంజూరైనవి 4తో వాటి సంఖ్య 39 కు చేరనున్నవి. దేశవ్యాప్తంగా 57 కొత్త కేవీ లు మంజూరైతే అందులో 20 ఇప్పటివరకు కేవీ లేని జిల్లాలుకు, 14 ఆశావహ జిల్లాలు, 4 ఎల్‌డబ్ల్యూఈ జిల్లాలు, 5 ఈశాన్య రాష్ట్రాలు/పర్వత ప్రాంతాలు వున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కేవీ మంజూరు కావడం ప్రత్యేక ప్రాధాన్యం కలిగింది. ఇది వెనుకబడిన, గిరిజన ప్రాంతాల్లో అక్షరాస్యత స్థాయి పెంచడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, రక్షణ మరియు పారామిలటరీ దళాల సిబ్బంది, హెవీ వాటర్ ప్లాంట్, ఎన్‌ఎమ్‌డీసీ,



సింగరేణి బొగ్గు గనుల కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించే అవకాశం కల్పిస్తుంది. నామ కృషితో ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నవోదయ విద్యాలయం కూడా స్థాపించబడింది. ఇది స్థానిక విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా మారింది. విద్యా రంగానికి మాత్రమే కాకుండా ఖమ్మం జిల్లాకు శాశ్వత అభివృద్ధి తీసుకురావడంలో నామ పాత్ర విశేషమైంది. ఒక రాజకీయ నాయకుడిగా కాకుండా, ప్రజల సమస్యలపై లోతుగా ఆలోచించి, కేంద్ర స్థాయిలో ఫలితాలను సాధించే విజన్ ఉన్న నాయకుడుగా నామ నిలుస్తున్నారు అనుటలో సందేహం లేదు. నామ కృషి ఫలితంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం తో పాటు రాష్ట్రం లో మరో మూడు కేంద్రీయ విద్యాలయాల మంజూరుపై ప్రజలు, విద్యావంతులు సంతోషం వ్యక్తం చేస్తూ, ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# ఘనంగా విజయదశమి వేడుకలు

దేవరుప్పుల, అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక):
మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం ప్రజలు విజయదశమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రధాన కూడలీల వద్ద దసరా పండుగ వేడుకలను సొరకాయ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. కొన్ని గ్రామాలలో యాటను నరికే ఆనవాయితీ ఉన్నప్పటికీ, దసరా పండుగ గాంధీ జయంతి రోజున రావడం వల్ల జీవహింస చేయరాదనే విషయంతో సొరకాయలను కట్ చేసి పండుగను జరుపుకున్నారు. అదేవిధంగా మద్యం షాపులు బంద్ ఉన్నప్పటికీ ముందు రోజే సమకూర్చుకున్నారు. ఆయా గ్రామాల్లో విజయదశమి ఉత్సవాలు జరుపుకొని జమ్మి చెట్టు



వద్దకు వెళ్లి జమ్మి తీసుకొని వచ్చి ఒకరినొకరు జమ్మి పెట్టుకొని సోదరా భావాన్ని తెలియజేశారు. ఆలయాల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నినాద్


# పినపాకలో అన్ని చోట్ల పోటీ. చేస్తుంది

**– సరెడ్డి పుల్లారెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు.**

**మణుగూరు అక్టోబర్ 3,తెలంగాణ పత్రిక.**

స్థానిక సంస్థల ఎన్నికల్లో పినపాక మండల లో తొమ్మిది ఎంపీటీసీ,, పంచాయతీ పరిధిలోని వార్డు లకు, యిరవై ఒకటి సర్పంచ్ లకు సిపిఐ పోటీ చేస్తుందని, దీని కొరకు క్యాడర్ సిద్ధంగా ఉండాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం బయ్యారం ఎక్స్ రోడ్ పినపాక సిపిఐ కార్యాలయంలో మండల, కార్యవర్గ సభ్యులు సమావేశం మన్నెం ఐలయ్య అధ్యక్షత వహించగా. ముఖ్య అతిథిగా సరెడ్డి పుల్లారెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు



తూ ఎంపిటిసి, జడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఐ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని, దీనికి సీపీఐ క్యాడర్ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థలు ఎన్నికలలో పొత్తులు ఉన్న లేకున్నా పోటీలో సిపిఐ నిలుస్తుందని, గతం లో సిపిఐ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన విషయం అందరికి తెలుసని అన్నారు.,అధికారం ఉన్నా లేకున్న ప్రజల సమస్యలపై నిత్యం పోరాటం కొనసాగించిన సిపిఐ నీ ప్రజలు గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.సిపిఐ క్యాడర్ ఎన్నికల కు సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ పినపాక మండల కార్యదర్శి పద్మనాభ రాజు జిల్లా సమితి సభ్యులు గడ్డం మనోరచారి ,పత్తిపాటి నాగేశ్వరరావు, ఏఐటియుసి పినపాక మండల కార్యదర్శి తోగటి కుమార్ ,తత్రపల్లి వెంకన్న ,ఐలయ్య ,నరసింహారావు మరికొందరు నాయకులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లలో దళితులకు తీవ్ర అన్యాయం

**– మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు.**

**మణుగూరు అక్టోబర్ 3, తెలంగాణ పత్రిక.**

ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్లలో దళితులకు తీరని అన్యాయం జరిగిందని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మాల మహానాడు మండల కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 233 ఎంపీటీసీ స్థానాలకు గాను కేవలం 5 స్థానాలను ఎస్సీలకు కేటాయించడం రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నట్టుగా అనిపిస్తు ఒదన్నారు. జడ్పిటిసి విషయానికి వస్తే జిల్లాలో కేవలం ఒకే ఒక జడ్పిటిసి స్థానాన్ని ఎస్సీ లకు కేటాయించడం దారుణం అన్నారు. మణుగూరు




మండలం ఎస్సీ జనాభా 25 వేలకు పైగా ఉందని రొటేషన్ సిస్టంలో జెడ్పిటీసీ స్థానానికి మళ్లీ ఎస్టీ ని కేటాయించారని, రొటేషన్ సిస్టంలో ఎస్సీకి వస్తుందని ఆశలు పెట్టుకున్నారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్లు శోషనీయంగా ఉన్నాయని, దీనిని మాల మహానాడు తరపున తీవ్రంగా ఖండిస్తు న్నామన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ పరిశీలించి అవసరమైతే ఎంపీటీసీ, జడ్పిటిసి రిజర్వేషన్లు సంహరించి జనాభా ఎక్కువగా ఉన్న వారికి రిజర్వేషన్ కల్పించాలని



ఆయన కోరారు. ఈ సమావేశంలో మాల మహానాడు మండల గౌరవ అధ్యక్షులు మద్దెల భద్రయ్య, అధ్యక్ష కార్యదర్శులు వేర్పుల నరేష్, బూర్గుల సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వేర్పుల సురేష్, ఉపాధ్యక్షులు బూర్గుల సంజీవరావు, ముల్క నరేష్, సబ్బతి ఏసురత్నం, సహాయ కార్యదర్శి వేమూరి రవి, ప్రచార కార్యదర్శి ఉల్లోజు బాబి, బూర్గుల వెంకటరత్నం, వేర్పుల శంకర్, దాసరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం మూడవ గిరిప్రదక్షిణ

**కొడిమ్యాల, అక్టోబర్ 3 ( తెలంగాణ పత్రిక)**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి జన్మనక్షత్రమైన శ్రావణ నక్షత్రం సందర్భంగా గుట్ట చుట్టూ మూడవ గిరిప్రదక్షిణ శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా దేవస్థానంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు.గోపూజ సహస్ర పుష్పాభిషేకం పల్లకి సేవ నిర్వహించగా, గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని కొడిమ్యాల ఎస్సై సందీప్ ప్రారంభించారు. అనంతరం భక్తులు భారీ సంఖ్యలో స్వామి వారి గుట్టను ప్రదక్షిణ చేస్తూ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం పల్లకీసేవ,



గోపూజ, భజన కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. భక్తులంతా హారతులు సమర్పించి స్వామివారి కృపకటాక్షాలు కూర్మించారు. అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కొడిమ్యాల ఎస్సై సందీప్, పూజారి నాగరాజు రమేష్, భజన మండలి సభ్యులు పాలకుర్తి



శ్రీనివాస్,ఏనుగు ఆదిరెడ్డి, భక్తులు చేన్న దేవేందర్, వెలమ నరసింహారెడ్డి, చొక్కాల మహిపాల్, భోగ రాకేష్, అంకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకకు శోభయతనం చేకూర్చారు.

# స్థానిక ఎన్నికలలో ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామాభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా

**– మాజీ వార్డు సభ్యులు నీరటి దేవేందర్,**

**రాజేంద్రనగర్ ప్రతినిధి,,అక్టోబర్ 03, తెలంగాణ పత్రిక.**

గ్రామం కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని కవ్వ గూడ ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామం కోసం నిరంతరం కృషి చేస్తానని రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం కవ్వ గూడా గ్రామాన్ని అభివృద్ధి పథం లో ముందుకు తీసుకువెళ్తానని నీరటి దేవేందర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజక వర్గం శంషాబాద్ మండల పరిధి లోని కవ్వ గూడ లో శుక్రవారం నాడు నీరటి దేవేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ప్రక్రియ చేపడుతున్న నేపథ్యం లో రిజర్వేషన్ ప్రకారం ఎంపిటిసి గా సుల్తాన్ పల్లి కవ్వ గూడ గ్రామానికి ఎస్సి మహిళా రిజర్వేషన్ రావడం జరిగింది ఐతే ఎంపిటిసి అభ్యర్తిగా ఈ అవకాశం తో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలనే ఆశయం తో ఉన్నాను గ్రామస్తులు ఆశీర్వదించి నా తల్లి గారైన నీరటి బాలమణి కి అవకాశం ఇస్తే బాధ్యతయుతంగా పనిచేస్తానని కోరుతున్నాను. నేను మీలో ఒకడిగా ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి పథం తో ముందుకు తీసుకు వెళ్లే విధంగా కృషి చేస్తాను. నేను మీకు




తెలుసు పార్టీలో చురుగ్గా పాల్గొన్న కార్యకర్త స్థాయి నుంచి గ్రామ యూత్ అధ్యక్షునిగా, మండల పార్టీ అధ్యక్షునిగా పనిచేసిన అనుభవం గ్రామంలో వార్డ్ మెంబర్ గా పలు అభివృద్ధి కార్యక్రమాలు మీకు తెలియనివి కావు న్యాయవాదిగా జనచైతన్య సేవా ఫౌండేషన్ స్థాపించి తద్వారా అనేక సేవా కార్యక్రమాలు మండల స్థాయిలో నిర్వహించిన తీరు గ్రామంలో యువతను గ్రామ పెద్దలను అనుసరించే తీరు ఎటువంటి అవినీతి మచ్చలేని పేరు ఉన్న గ్రామపంచాయతీ వ్యవహారాల్లో మండల రాజకీయాల్లో మంచి పట్టున్న నేతగా రాజకీయంగా



చురుగ్గా ఉండే వివిధ అంశాలు తన తల్లి గెలుపుకు కలిసొచ్చే సూచనలు కనిపించడంతో గ్రామ ప్రజల సూచన మేరకు తన కష్టాన్ని సేవా భావాన్ని గుర్తిస్తారని ఆశాభావంతో పోటీలో ఉండబోతున్నానని వివరించారు. త్వరలో బి ఆర్ ఎస్ పార్టీ అధిష్టానానికి వివరించి బి ఫాం పొందాలని సూచనలో ఉన్నట్లు తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తగా గుర్తింపునిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని దేవేందర్ అన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఎంపీటీసీ బరిలో ఉంటా

**–మొదలైన ఎన్నికల వేడి. ఎంపీటీసీ టికెట్టు ఆశిస్తున్న తిరుమలాయపాలెం కొమ్ము వీరబాబు..**

**(తెలంగాణ పత్రిక అక్టోబర్ 3 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)**



తిరుమలాయపాలెం ఎంపీటీసీ బరిలో నేనున్నానంటూ కొమ్ము వీరబాబు 36 సంవత్సరాలు చదువు డిగ్రీ పూర్తి చేసినాడు.. విద్యాభ్యాసం 1 నుండి 5 వరకు ప్రైమరీ స్కూల్ తిరుమలాయపాలెం . 8వ తరగతి నుండి పదవ తరగతి వరకు గోకినపల్లి హాస్టల్. ఉంటూ ఇంటర్మీడియట్ పూర్తి చేసి డిగ్రీ శీలం సిద్ధారెడ్డి కాలేజీ, ఖమ్మం. విద్యాభ్యాసం నుండి రాజకీయాలపై మొక్కుతోటి విద్యార్థి దశ నుండే ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ విద్యార్థి నాయకుడిగా ఉద్యమ పార్టీగా చేసిన అనుభవం. ఆ తర్వాత డివైఎఫ్ఐ లో చేరి మండల నాయకత్వంలో ప్రధాన భూమిక పోషించినాడు అనంతరం జరిగిన రాజకీయాల అనుభవాల దృష్ట్యా తెలంగాణ ఉద్యమంలో భాగమైన టిఆర్ఎస్ పార్టీలో చేరి 2014లో టిఆర్ఎస్ పార్టీకి సానుభూతిపరుడుగా పనిచేస్తూ టిఆర్ఎస్ పార్టీకి ఆకర్షితుడై టీఆర్ఎస్ పార్టీలో చేరినాడు టిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతూ పార్టీకి సేవ చేస్తూ ఉన్నాడు గ్రామంలో కూడా మండల నాయకుడిగా గ్రామస్థాయిలో అందరితో కలిసి మెలిసి తిరుగుతూ అందరి ప్రజల మనోభావాలను తెలుసుకొని ప్రజలకు అనుకూలంగా సేవ చేసే సుగుణాలు ఉన్న నాయకుడిగా పేరు తెచ్చుకున్నాడు గ్రామంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు వ్యక్తిగతంగా ఆయనకు మద్దతు ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది టిఆర్ఎస్ పార్టీ తరఫున అధిష్టానం ఆదేశిస్తే తిరుమలాయపాలెం ఎంపీటీసీ స్థానానికి పోటీ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని తన మనసులోని మాటను ముఖంగా విన్నవించినారు

# అమ్మవారి దయ అందరిపై ఉండాలి

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ**

**కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక )**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ జయమ్మ కాలనీ నందు కొలువుతీరిన అమ్మవారి నవరాత్రులలో భాగంగా ఏర్పాట్ చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న,రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ కార్యక్రమములో ఏడవల్లి మాట్లాడుతూ అమ్మవారి దయ ప్రతి ఒక్కరిపై ఉండాలని అందరి కుటుంబంలో సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏడవల్లి అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు కమిటీ సభ్యులు ఏడవల్లి కృష్ణ ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమములో:పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు,సింధు తపస్వి,సుమన్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా దుర్గామాత నిమజ్జన శోభయాత్ర

**–శోభయాత్రలో ఆకట్టుకున్న సంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల నృత్యాలు**

**ముధోల్,03అక్టోబర్(తెలంగాణ పత్రిక)**



మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని విట్టోలి, ఆష్ట, చించాల గ్రామాల్లో దుర్గామాత శోభయాత్ర శుక్రవారం వైభవంగా జరిగింది. మండల కేంద్రమైన ముధోల్ లో ఆయా యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాతలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో ప్రతిష్టించారు. దీంతో డిజె సౌండ్ మధ్య యువకులు, చి న్నారులు నృ త్యాలను చేశారు. గ్రామంలో శోభ యాత్ర సందర్భంగా పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం స్థానిక చెరువులల్లో దుర్గాదేవి నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ మల్లేష్, ఆధ్వర్యం లో ఎస్సై బిట్ల పెర్సిస్ పోలీస్ సిబ్బందిచే గట్టి బందోబస్తును చేపట్టారు.

# కామారెడ్డిలో కత్తిపోట్ల కలకలం



**కామారెడ్డి, అక్టోబర్3, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి పట్టణ నడి బొడ్డులో పాత బస్టాండ్ సమీపంలో నెలకొల్పిన దుర్గ మాతను కొంతమంది యువకులు కలిసి ప్రతిష్టించారు. గురువారం రాత్రి దుర్గామాతను ఉద్వాసన పలికిన అనంతరం సుభాష్ రోడ్లు దాండియా నృత్యం చేస్తుండగా గురువారం అర్ధరాత్రి ఇరు వర్గాల కు చెందిన యువకుల మధ్య ఘర్షణ తలెత్తింది. దీంతో కొంతమంది యువకులు పథకం ప్రకారం చాకులు ధరించి వచ్చి దాండియా ఆడుతున్న క్రమంలో యువకులు ఘర్షణ పడ్డారు. ఇరు వర్గాల యువకులు ఘర్షణ పడగ చాకులు కలిగిన యువకులు దాడికి పాల్పడడంతో ఐదుగురు యువకులకు గాయాలయ్యాయి. తప్ప తాగిన యువకులు ఘర్షణ పడ్డట్లు తెలుస్తోంది. గాయపడిన వారిని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఉద్రిక్తత తగ్గించారు. కామారెడ్డి పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కామారెడ్డి పట్టణంలో యువకుల మధ్య తలెత్తిన వివాదం కత్తిపోట్లకు దారితీసినట్లు తెలుస్తోంది.

# గన్నేరువరం మండల కేంద్రం నుండే బ్రిడ్జి నిర్మాణం

**కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 3:**



గన్నేరువరం మండల కేంద్రంలో శుక్రవారం రోజున బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు పుల్లెల జగన్ మోహన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ ని కరీంనగర్ లో మర్యాదపూర్వకంగా కలిసి బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలియజేసిన సందర్భంలో ఎంపీ బండి సంజయ్ కి బ్రిడ్జి అంశాన్ని గుర్తుచేశామని అందుకు ఆయన సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ గన్నేరువరం మండల కేంద్రం నుండి బ్రిడ్జి నిర్మాణం తప్పనిసరిగా చేయిస్తానని దానికి సరిపడా నిధులు కేంద్రం నుండి తీసుకువస్తానని ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని స్థానిక ఎన్నికలు ముగిసిన వెంటనే నిర్మాణం కోసం గన్నేరువరం మండలంలోని గ్రామాల ప్రజలకు కరీంనగర్ ప్రయాణం చేయుటకు ఏ ప్రాంతం నుండి అనుకూలంగా ఉంటుందో అక్కడి నుండి బ్రిడ్జి నిర్మాణం చేయిస్తానని తెలియజేశారని జగన్మోహన్ తెలిపారు. బండి సంజయ్ గన్నేరువరం అభివృద్ధి కోసం చేస్తున్న కృషికి గన్నెరువరం మండల ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బ్రిడ్జి జేఏసీ సభ్యులు పుల్లెల రాము, సంధె వేణి ప్రశాంత్ మీసం లక్ష్మణ్, మునిగంటి లింగయ్య, జీల ఎల్లయ్య,బుర్ర మల్లయ్య, కవ్వంపెల్లి శ్రీనివాస్,లక్ష్మన్, శ్రీరామ్ శ్రీనివాస్, దుంబాల రామస్వామి బుర్ర శ్రీనివాస్ కాల్వ రాకేష్ మరియు వివిధ గ్రామాల ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పిటిసి రేసులో రంగారావు



అక్టోబర్ 3 కొణిజర్ల తెలంగాణ పత్రిక

కొనిజర్ల మండలం బొడియా తండ గ్రామ వాస్తవ్యులు వడిత్య రంగారావు అతి చిన్న వయసులోనే రాజకీయ చాణక్యుడిగా గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు మన రంగారావు గిరిజన శక్తి సంఘం జిల్లా అధ్యక్షులు, మాజీ యూత్ మండల అధ్యక్షులుగా గత ఐదు సంవత్సరాలుగా మరెన్నో సేవా కార్యక్రమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు రాజకీయ అనుభవంతో తనదైన శైలిలో ముద్ర వేసుకున్న నాయకుడు ఇప్పుడు కొనిజర్ల జడ్పిటిసి కి పోటీ చేయటానికి సిద్ధంగా ఉన్నానని మండల ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహాయ సహకారంతో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఆశీస్సులతో కొనిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీను, మాజీ ఎంపీపీ గోసు మధు, మాజీ సర్పంచ్ పరిక పల్లి శ్రీను, మాజీ ఎంపిటిసి గుండ్ల కోటేశ్వరావు, మాజీ సర్పంచ్ నరసింహారావు, నాయుడు, పత్తి లాలయ్యా, బానోత్ విక్రమ్, వడిత్య భద్రకాళి, బుక్య లాలు, బానోత్ వెంకన్న, వడిత్య వీరన్న, వడిత్య రమేష్, ధరావత్ శ్రీను, రామ్ లాలు, వడిత్య భాస్కర్, శ్రీను మరియు మండల నాయకుల అండదండలతో కాంగ్రెస్ పార్టీ మండల నాయకత్వం అవకాశం కల్పిస్తే కొనిజర్ల జడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేయడానికి ఎస్టీ అభ్యర్థిగా వడిత్య రంగారావు పోటీకి సిద్ధంగా ఉన్నాను.

# దేశ రక్షణ చేయడంతో పాటు రక్తదానం చేయడం అభినందనీయం

-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

కామారెడ్డి ,అక్టోబర్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన బాణాల మహేందర్ రెడ్డి బోర్డర్ సెక్యూరిటీ ఫోర్సులో హెడ్ కానిస్టేబుల్ గా 23 సంవత్సరాలుగా విధులను నిర్వహిస్తూ ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ మానవత్వాన్ని చాటుతున్నాడని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ డాక్టర్ బాలు తెలియజేశారు. దేశ రక్షణ కోసం ఒకవైపు విధులను నిర్వహిస్తూ,తోటి వారి ప్రాణాలను కాపాడాలనే మంచి ఉద్దేశంతో ఐదవ సారి రక్తదానం చేసినందుకు బాణాల మహేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.గతంలో ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేసి ప్రాణాలను కాపాడడం జరిగిందని అన్నారు. దేశం కోసం పనిచేస్తూనే మానవత్వాన్ని చాటుతున్నడం అభినందనీయమని అన్నారు.కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీల తరపున అభినందనలు తెలిపారు.

# రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ ను కలిసిన ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక)

అంతర్జాతీయ జైన్ వ్యాపార సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్ కు విచ్చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ని ఎయిర్పోర్ట్ లో మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి

# శిల్పరామం లో సాంస్కృతిక కార్యక్రమాలు సారీస్ అఫ్ ఇండియా మేళా

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 3 ( తెలంగాణ పత్రిక)



ఉప్పల్ మినీ శిల్పారామం లో సారీస్ అఫ్ ఇండియా మేళ సందర్భాంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం డాక్టర్ జ్యోతి శేఖర్ శిష్య బృందం చే కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. మామవతు శ్రీ సరస్వతి, కులుకాగా నడవరో, అలరులు కురియగా, చక్కని తల్లికి, ఒకపరి కొకపరి, కామాక్షి స్తుతి , జయ జయ దుర్గే, పాహిమాం, శ్రియం శ్రియం శ్రియం అంశాలను వైష్ణవి, హేమ లతా, అంవిత పావని, ఈషా , నాగమణి, సహన్య, హవిషా, సాన్విక, తన్వి, వైష్ణవి, నందిక మొదలైన వారు ప్రదర్శించి మెప్పిచారు.

# జన్మదిన సందర్భంగా భిక్షాటన చేస్తూ బోదకాలు కలిగిన వ్యక్తికి నిత్యవసర వస్తువులు బహుకరణ చేసిన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సుంకర క్రాంతి కుమార్

నేరేడుచర్ల /అక్టోబర్ 3 తెలంగాణ పత్రిక





నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో రాంపురం గ్రామంలో రోడ్డు వెంబడి ఫ్లెక్సీలతో చిన్నపాటి గుడిస ఏర్పాటు చేసుకొని ఒక బోధ కాలుతో నేరేడుచర్ల వ్యాపార సంస్థల నందు భిక్షాటన చేస్తూ చిత్తు కాగితాలు సేకరణ చేస్తూ జీవనం సాగిస్తున్న పూలమ్మకు తన వంతు సహాయంగా సహాయ సహకారం అందించిన సుంకర క్రాంతి కుమార్ ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పెంచికల్ దిన్న మాజీ సర్పంచ్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ జయంతి రోజు గొప్ప రోజు తన పుట్టినరోజు రావడం చాలా సంతోషంగా ఉందని ఈరోజుల్లో పుట్టినరోజు వేడుకనగా అందరికీ గుర్తొచ్చేది బంధువుల తోటి స్నేహితుల తోటి కేక్ కటింగ్ మరియు స్వీట్స్ తో విందులు వినోదాలు తో ఎంతో ఖర్చులు చేస్తారు కానీ ఇలాంటి పేదవారిని మరియు బిక్షాటన చేస్తే కానీ తన కడుపు నిండని ఎందరో అభాగ్యులు ఉన్నారని అలాంటి వారిని గుర్తించి ప్రతి ఒక్కరూ తన వంతు సహాయ సహకారాలు చేయవలసింది కోరడం జరిగింది రానున్న రోజుల్లో ఇంకా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరుపేద ప్రజలకు ఉపయోగపడే విధంగా తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛంద సభ్యులు ప్రవీణ్, రామకృష్ణ గౌడ్, హరి ప్రసాద్, నాగరాజు గౌడ్, లూకాస్ మధు తదితరులు పాల్గొన్నారు.

# అయోమయంలో ఆశావహులు

-రిజర్వేషన్ ప్రకటన తో వేడెక్కుతున్న పంచాయతీలు

మోతె అక్టోబర్ 3 తెలంగాణ పత్రిక




శుక్రవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థ ల రిజర్వేషన్ ల పై ప్రకటన చేయటం తో గ్రామ పంచాయతీ ల జడ్పిటిసి ఎన్నికల వేడి రోజు రోజు కు ముదురి పాకాన పడుతుంది బీసీ రిజర్వేషన్ లు 42/శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించడంతో రాష్ట్రంలోని బీసీల రిజర్వేషన్ స్థానాలు పెరగగా అన్ని జిల్లాలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో ఉండాల్సిన స్థానాల కంటే అధికంగా బీసీ రిజర్వేషన్లు పెరగడంతో బీసీలలో ఆనందానికి అవధులు లేకుండా పోయాయి బీసీల స్థానాల లో ప్రతి ఒక్కరు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకునేందుకు అడుగులు వేస్తున్నారు గ్రామాలలో ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల స్థానాలలో నూతన ఉత్తేజంతో ఆయా పార్టీల గ్రామస్థాయి నుంచి మండల స్థాయి నాయకులు ఎన్నికల రణరంగంలో నిలబడి తమ గెలుపుని లక్ష్యంగా చేసుకొని ఇప్పటికే ఓటర్లను ఆకర్షించే లక్ష్యంతో సంప్రదింపులు దావతులు క్యాంపులు నిర్వహిస్తున్నారు కాగా యం పి పి , జడ్ పి టి సి స్థానాలకు యస్ టి రిజర్వు కావడం తో జనరల్ కేటగిరి ఆశావహులు అయోమయంలో పడ్డారు ఈ నేపథ్యంలో యస్ సి , యస్ టి , బి సి ఆశావహులు దసరా పండగ సందర్భాన్ని పురస్కరించుకొని ఓటర్లను ఆకర్షించే విధంగా మందు విందు లతో ప్రత్యేకంగా క్యాంపులు నిర్వహించుకుంటున్నారు ఎలక్షన్ నోటిఫికేషన్ వచ్చిందే తడువుగా తమ అదృష్టం పరీక్షించుకునేందుకు ఆశవాహులు వివిధ పార్టీల కార్యకర్తలు గ్రౌండ్ వరకు చేసుకుంటున్నారు ఏ గ్రామంలో చూసిన పోటీ రోజు రోజు కు పెరగడం తో రాజకీయం రక్తి కట్టిస్తున్నది నామినేషన్ లు మొదలు కావడం తో మరింత ఎన్నికల జోష్ పెరుగుతుందని పలువురు చర్చించు కుంటున్నారు ఈ నెల 8న కోర్టు తీర్పు తో ఎన్నికల తీరు మారానున్నట్లు ఆసక్తి గా ఎదురు చూస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మండలం లో కాంగ్రెస్ నాయకుల విసృత పర్యటన స్థానిక సంస్థలకు, త్వరలో జరగనున్న ఎన్నికల్లో,కాంగ్రెస్ పార్టీకి, చెందిన అభ్యర్థులను గెలిపించాలని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస రావులి అన్నారు పాల్వంచ మండలం పరిధి లోని పలు గ్రామాల్లో శు క్రవారం,కొత్వాల, తో పాటు కాంగ్రెస్ నాయకులు విసృతంగా పర్యటించారు.మండలం పరిధిలోని,దంతెల బోర, ఎస్సీకాలనీ,సంగెం, నారాయణరావు పేట, నాగారం,రంగాపురం,నాగారం కాలనీ,జగన్నాథ పురం, తోగ్గుడెం,లి తదితర గ్రామాల్లో పర్యటించిన సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం లో ఉన్న,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే, ధ్యేయంగా పనిచేస్తున్నదన్నారు. గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని,కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బరిపటి వాసుదేవరావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలె జానకి రెడ్డి,మాజీ జడ్పీటీసీ,యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, ఆర్టిఏ, మెంబెర్ బాదర్ల జోషి,కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె,ఆచార్యులు,ఉండేటి శాంతి వర్ధన్,ధర్మసోత్ ఉపేందర్ నాయక్,డిష్ నాగేశ్వర రావు, బండి నాగరాజు,తోడోజు బ్రహ్మాచారి,ధర్మసోత్ రాములు,బానోత్ బాలాజీ, మెంటం రాము,తెల్లం మల్లేష్, మల్లయ్య,కొర్రయ్య,కోలేటి రాంబాబు,మక్బూల్,శ్రీలత రెడ్డి,కన్నయ్య,గంగుల వెంకటేశ్వర్ రెడ్డి,మంచ్య,పర్వ సురేందర్ రెడ్డి,దేవా,హతిరాం భూక్య ప్రసాద్,సమ్మయ్య, కొండం పుల్లయ్య, మాలోతునంద నాయక్, బండపల్లి వెంకటనారాయణ, కృష్ణారెడ్డి,బాదర్ల నాగేశ్వరరావు,కీసర రామ్మూర్తి,భూక్య గిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కంటే అన్నదానం మిన్న

-పలు అన్నదాన కారక్రమాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఎడవల్లి కృష్ణ

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం రామాంజనేయకాలని మరియు లక్ష్మీదేవిపల్లి మండలం కారుకొండ రామవరం లో నవరాత్రులలో భాగంగా కొలువైన ఉన్న అమ్మవారి సాక్షాత్ ఏర్పాట్ చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన,రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ,ఇట్టి కార్యక్రమములో ఏడవల్లి మాట్లాడుతూ నవరాత్రులు అందరూ కూడా అమ్మవారిని నియమ నిష్ఠలతో పూజిస్తే అందరికీ కూడా ఆయువు ఆరోగ్యాలు,అష్ట ఐశ్వర్యాలు,పిల్ల పాపలతో సంతోషంగా ఉంటారని అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అమ్మవారి సన్నిధిలో అన్నదానం తింటే పుణ్యం లభిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమములో కోరుకొండ రావవరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏనుగుల అర్జున్ రావు,వెంగళ రావు,మలోత్ లక్ష్మణ్,యూత్ నాయకులు తాటి పవన్, లక్ష్మీదేవిపల్లి మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు,కొప్పుల రమేష్ రామాంజనేయ కాలనీ,నాగేష్,బండి భాస్కర్,మరియు యూత్ నాయకులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# శాంతి మార్గం ద్వారా సమాజంలో ఉన్న సమస్యలు ఒత్తిడిలను అధిగమించవచ్చు

కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి ,అక్టోబర్3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



మహాత్మా గాంధీ చూపిన అహింసా, శాంతి మార్గం ద్వారానే సమాజంలో ఉన్న సమస్యలు, విభేదాలు, వత్తిడులను అధిగమించొచ్చని ల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. మార్కెట్ యార్డ్ గంజిలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ కేవలం స్వాతంత్ర్య సమరయోధుడు మాత్రమే కాక, అహింసా సిద్ధాంత పితామహుడని, ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజల్లో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పడంలో ఆయన చూపిన మార్గం ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్ తహసిల్దార్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మగాంధీ నేటి యువతకు ఆదర్శప్రాయుడు

**-సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**

కామారెడ్డి, అక్టోబర్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కామారెడ్డి గాంధీ గంజ్ లో ఉన్న విగ్రహానికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను అర్పించిన అనేకమంది శాతం సమరయోధుల తో పాటు బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా స్వాతంత్ర పోరాటానికి నాయకత్వం వహించిన తన పద్ధతిలో సత్యాగ్రహ దీక్షలో అహింసా మార్గం క్విట్ ఇండియా ఉద్యమం లాంటి పోరాటాలతో బ్రిటిష్ వారిపై దేశ ప్రజలందరూ ఉద్యమాన్ని నడిపే తట్లుగా ప్రజలను ఉత్తేజపరిచి దేశానికి స్వాతంత్రం రావడానికి ముఖ్య పౌరులకు అప్పోసించిన మన జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు కానీ నిన్ననే వందరోజుల పండగ జరుపుకున్న ఆర్ఎస్ఎస్ దాని అనుబంధ సంఘాలు మహాత్మా గాంధీ హంతకుడిని దేవుడిలాగా గాంధీ ని దేశద్రోహి లాగా చిత్రించే కుట్రలు చేస్తున్నారని తెలిపారు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర పోరాటంలో ఎన్నడూ పాల్గొనని ఆర్ఎస్ఎస్ పాల్గొనకూడదని హుకుం జారీ చేసిన వారి నాయకత్వం అలాగే స్వాతంత్ర పోరాటంలో అనుకోకుండా అరెస్టయి జైలుకెళ్లిన సావర్కర్ బ్రిటిష్ వారికి క్షమాభిక్ష ఉత్తరం రాసి వారిచ్చే పెన్షన్ డబ్బులు తీసుకొని బ్రిటిష్ పాలకులకు అనుకూలంగా నడవడం అనేది చరిత సత్యం అని తెలిపారు అలాగే ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం మన ప్రధాని మోదీ గారు ఒకవైపు గాంధీ మహాత్మునికి నివాళులర్పిస్తూనే మరోవైపు గాంధీ హంతకుడైన గాడ్సే కు గుడి కట్టి ముక్కడమనేది రెండు నాలుకల ధోరణి అని అన్నారు సోషల్ మీడియా వేదికగా మహాత్మా గాంధీని కించపరుస్తున్న ఆర్ఎస్ఎస్ బిజెపి ఐటి సెల్ విభాగాన్ని గతంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆర్ఎస్ఎస్ ను ఏ విధంగా నిషేధించారో అలాగే నిషేధించాలని డిమాండ్ చేశారు ప్రధానంగా యువత ఏదైతే గాంధీ మహాత్మా పై జరుగుతున్న చెడు ప్రచారాన్ని నమ్మకూడదని చెడు ప్రచారం చేసే వారెవరైతే ఉన్నారో వాళ్లు స్వాతంత్ర పోరాటంలో పాల్గొనలేదని అన్నారు మహాత్మాకు చూపిన అహింస మార్గం పోరాట మార్గం ఏదైతే ఉందో దాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్యం శ్రీనివాస్ అరుణ్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలి

**-పోటీ చేసే అవశాఖం లేని వారు గెలిపించే బాధ్యత తీసుకోవాలి**

**-కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**

కామారెడ్డి, అక్టోబర్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశం ఉన్న ప్రతి ఒక్కరు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయాలి పోటీ చేసే అవకాశం లేనివారు పోటీల్లో ఉన్నవారిని గెలిపించే బాధ్యత తీసుకోవాలి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకం అని కామారెడ్డి శాసనసభ్యులు కాటేపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశాల్లో భాగంగా శుక్రవారం కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా



అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన జిల్లా లోని నాలుగు అసెంబ్లీ ల వారిగా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సంసందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి పార్టీకి సేవ చేస్తున్న కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు అయ్యే అవకాశం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉంటుందని, అవకాశం ఉన్న ప్రతి బీజేపీ కార్యకర్త స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనీ సూచించారు. ఒక వేళ రిజర్వేషన్ కారణంగా పోటీ చేసే అవశాఖం లేని వారు గెలిపించే బాధ్యత తీసుకోవాలనీ విజ్ఞప్తి చేశారు. బీజేపీ కార్యకర్తలు ఇప్పటి నుండే ప్రజల్లో ఉంటూ కేంద్ర ప్రభుత్వ పథకాలను, బీజేపీ సిద్ధాంతాలను, నరేంద్ర మోదీ సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఓటు కీలకం కావున ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

వాంకిడి, అక్టోబర్ 03 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రము లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు గుర్నులే నారాయణ ఆధ్వర్యంలో గురువారం మహాత్మ గాంధీ 156వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనం గా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వ ప్రసాద్ రావు హాజరై గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన గాంధీజీ భారతదేశం స్వాతంత్ర్య కోసం చేసిన అనేక ఘట్టాలను గుర్తు చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నిక సమావేశాన్ని ఏర్పాటు చేసి డి సి సి అధ్యక్షులు స్థానిక




ఎన్నికల కోసం మండల పార్టీ నాయకులకు సలహాలు సూచనలు ఇచ్చారు. మండలంలో పార్టీ కోసం కష్టపడే నిబద్ధత గల,నాయకులకే కార్యకర్తలకు స్థానిక ఎన్నికల్లో టికెట్లు ఇవ్వ బడతాయని, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ విజయానికి పాటు పడి,ప్రతి ఒక్కరు సమర్థవంతంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ




సీనియర్ నాయకులు జమల్ పూరి సుధాకర్ ,పట్టణ అధ్యక్షులు అనిల్, ఓబీసీ అధ్యక్షులు జాబొరె గణేష్,ఉప సర్పంచ్ సెల్వట్ కర్ పెంటు , యువ నాయకుడు దీపక్ ముండే, ఖొబ్రగడే విలాస్, గుండయ్య మహిళా అధ్యక్షురాలు తుర్సబాయి మరియు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్పంచ్ స్థానానికి పోటీ చేయాలంటే అర్హతలు

కామారెడ్డి ,అక్టోబర్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

సర్పంచ్ స్థానానికి పోటీ చేయాలి అనుకునే వ్యక్తి కచ్చితంగా గ్రామపంచాయతీలో స్థానికుడై ఉండాలి. ఎవరైతే పోటీ చేయాలనుకుంటున్నారో వారి పేరు పంచాయతీ ఓటింగ్ లిస్టులో నమోదై ఉండాలి.

సర్పంచ్ స్థానానికి నామినేషన్ దాఖలు చేసే సమయానికి పోటీ చేయాలి అనుకునే వ్యక్తి వయసు 21 సంవత్సరాలు నిండి ఉండాలి.

ఎస్సీ, ఎస్టీ, బీసీ కేటగిరీ అభ్యర్థులు జనరల్ కేటగిరి నుంచి కూడా పోటీ చేయడానికి ఆస్కారం ఉంది.

మహిళలకు రిజర్వు చేసిన స్థానాలతో పాటు అదే కేటగిరిలోని జనరల్ స్థానాల్లోనూ పోటీ చేయవచ్చు.

అనర్హులు ఎవరంటే:

గ్రామ సేవకులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థల ఎయిడెడ్ సంస్థల ఉద్యోగులు సర్పంచ్ పోటీకి అనర్హులు.

చట్టం ద్వారా ఏర్పడిన ఏదైనా సంస్థకు చెందిన ఉద్యోగులు పోటీకి అనర్హులు.

నేరానికి పాల్పడి శిక్ష పడిన వారు పోటీకి అనర్హులు.

నేర శిక్షను అనుభవించిన తర్వాత ఐదు సంవత్సరాలు పూర్తి కాని వారు కూడా అనర్హులు.

మతిస్థిమితం లేని వారు.బదిరులు, మూగవారు అనర్హులు.

పౌరహక్కుల పరిరక్షణచట్టం-1955 పరిధిలోకి వచ్చే కేసుల్లో శిక్ష పడినవారు .

దివాళాదారుగా న్యాయ నిర్ణయం కోసం దరఖాస్తు చేసుకున్న వారు.రుణ విమోచన పొందని దివాళాదారు కూడా పోటీకి అనర్హుడు.

గ్రామ పంచాయతీ కి వ్యక్తిగతంగా బకాయిపడిన వారు.బకాయిల చెల్లింపులకు నోటీసులు ఇచ్చినా చెల్లించిన వారు పోటీకి అనర్హులు.

ఇద్దరు కంటే ఎక్కువ పిల్లలు ఉన్న వారు కూడా దీనికి అనర్హులే.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో పనిచేసే ఉద్యోగుల తో పాటు స్థానిక సంస్థల కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు ఏదైనా అవినీతికి కానీ విశ్వాస ఘాతుకానికి గానీ పాల్పడి ఉద్యోగం నుంచి తొలగించబడితే ఆ రోజు నుంచి ఐదేళ్లు పూర్తయ్యేంతవరకు సర్పంచ్ పోటీకి అనర్హులు.

గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఏదైనా పనికి కాంట్రాక్టు చేసుకున్నా లేదా నిర్వహణకు ఒప్పందం చేసుకున్నా

# నిషేధిత గుడుంబా పట్టివేత

**-నిందితులను అదుపులోకి తీసుకున్న ఆత్మకూర్ పోలీసులు**

ఆత్మకూరు అక్టోబర్ 03, (తెలంగాణ పత్రిక):

నిషేధించిన గుడుంబా అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకొని నిందితులను అదుపులోకి తీసుకున్న సంఘటన ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిందని సిఐ సంతోష్ తెలిపారు. సిఐ సంతోష్ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఆత్మకూరు మండలంలోని నీరుకుళ్ళ క్రాస్ వైపు పెట్రోలింగ్ కు ఎస్సై సిబ్బంది వెళు_ండగా అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను



విచారించగా 42 లీటర్ల గుడుంబా అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన మూడు శారద, అదే గ్రామానికి చెందిన హలా వత్ తిరుపతిలు అక్రమంగా తయారుచేసిన 42 లీటర్ల గుడుంబాను మోటర్ సైకిల్ పైన ఆత్మకూరు మండల కేంద్రానికి తరలిస్తుండగా ఆత్మకూరు శివారులో పెట్రోలింగ్ లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ నర్సింగరావు ,కానిస్టేబుల్ శ్రీనివాస్, కే శ్రీనివాస్, కానిస్టేబుల్ స్వాతిలు వాహనాన్ని అదుపులోకి తీసుకునే క్రమంలో పారిపోతున్న నిందితులను పట్టుకొని స్టేషన్ కి తరలించినట్లు సిఐ తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు గుడుంబా విలువ సుమారు 8వేల 400 ఉంటుందని సిఐ సంతోష్ తెలిపారు.

## ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యుడిగా పోటీచేయాలంటే అర్హతలేంటి?

కామారెడ్డి, అక్టోబర్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మండల పరిషత్ ప్రాదేశి క నియోజకవర్గానికి పోటీ చేసే అభ్యర్థికి ఉండాల్సిన అర్హతలు ఎంపీటీసీ గా పోటీ చేసే అభ్యర్థులు ఆ మండలంలో ఓటరుగా నమోదై ఉండాలి. మండలంలో ఎక్కడి నుండైనా రిజర్వేషన్‌ను బట్టి పోటీ చేయవచ్చు. అభ్యర్థుల నామినేషన్ సమయంలో నేర చరిత్ర, అప్పులు, విద్యార్హతల వివరాలకు సంబంధించిన స్వీయ ప్రకటన అందజేయాలి. జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం మెంబర్‌గా పోటీచేసేందుకు నామినేషన్ వేయాలంటే, ఆ జిల్లా పరిధిలో ఓటరుగా నమోదై ఉండాలి. జిల్లాలో ఎక్కడి నుండైనా పోటీ చేయవచ్చు, రిజర్వేషన్‌ను అనుసరించి పోటీచేయాలి. ఎంపీటీసీ, జడ్పీటీసీ మెంబర్‌గా పోటీ చేయాలంటే అభ్యర్థులకు కనీస వయస్సు 21 సంత్సరాలు నిండి ఉండాలి. గ్రామసేవకులు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, డైరెక్టర్లు పోటీ చేయడానికి అనర్హులు.

## గొల్లపల్లి మండల కేంద్రంలో ఘనంగా దసరా వేడుకలు

గొల్లపల్లి అక్టోబర్ 03 (తెలంగాణ పత్రిక)





చెడుపై మంచిని సాధించే విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయ దశమి పండుగను గురువారం గొల్లపల్లి మండల కేంద్రంలో శ్రీ అభయాంజనేయ దేవస్థానంలో విజయదుర్గ సేవ సమితి ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధల మధ్య అత్యంత ఘనంగా జరుపుకున్నారు. నవరాత్రి వేడుకల్లో భాగంగా దుర్గామాత కు ప్రత్యేక పూజలు చేసి వాహన పూజలు నిర్వహించారు. జమ్మి చెట్టు కొమ్మలు పెట్టి పూజలు "నిర్వహించారు. అనంతరం శమీ ఆకులు తీసుకుని గ్రామస్తులు ఒకరినొకరు పరస్పరం ఇచ్చుకొని దసరా శుభాకంక్షలు తెలుపుకున్నారు. దేవి నవరాత్రులలో భాగంగా నెలకొల్పిన విజయ దుర్గామాతను నిమజ్జనోత్సవం వైభవంగా నిర్వహించారు. డప్పుచప్పులు, తీన్మార్ డ్యాన్సు, డిజెలతో శోభయాత్రతో రావణాసురుని దహన కార్యక్రమం నిర్వహించి అనంతరం అమ్మవారి విగ్రహాన్నీ నిమజ్జనం చేసారు.

## ద్విచక్ర వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి

రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 03 తెలంగాణ పత్రిక.



గుర్తుతెలియని వ్యక్తి రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొని మృతి చెందిన సంఘటన శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సిఐ బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని గగన్ పహడ్ రామ్కీ సమీపంలో పో గుర్తు తెలియని వ్యక్తి(60)రోడ్డు దాటుతుండగా ద్విచక్ర వాహనదారుడు వాహనాన్ని నిర్లక్ష్యంగా నడిపి వ్యక్తిని డి కొట్టడంతో ఆ వ్యక్తికి తలకు తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

**దసరా అలయ్ - బలయ్**

కామారెడ్డి, అక్టోబర్ 3,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



తెలంగాణలో పెద్ద పండుగ దసరా సందర్భంగా రాజకీయాలకు అతీతంగా కామారెడ్డి జిల్లా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు క్యాంపు కార్యాలయంలో అలయ్ బలయ్ కార్యక్రమంతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి జుక్కల్ నియోజకవర్గ కార్యకర్తలు,ప్రజలకు ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.. తెలంగాణ సంస్కృతి నలు దిశలా వ్యాపించడానికి, మనమంతా ఒక్కటే అనే సందేశం ఇయ్యడానికి 'అలయ్ బలయ్' గొప్ప వేదిక అని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ

**-50 కిలోల బియ్యాన్ని అందజేత.**

**- యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంగారం మహేష్.**

హుజురాబాద్ అక్టోబర్ 03 (తెలంగాణ పత్రిక)



ఇల్లంతకుంట మండల మండల కేంద్రం ఎస్టి కాలనీకి చెందిన లోకిని ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబాన్ని యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ శుక్రవారం రోజున పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని 50 కిలోల బియ్యాన్ని అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంగారం మహేష్ మాట్లాడుతూ ఇల్లంతకుంట గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చిన ముందుండి తన సహాయ సహకారాలను అందజేస్తానని తెలిపారు.

## రామంతపూర్ లో ఘనంగా విజయదశమి ఉత్సవాలు

**– ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జగన్ యాదవ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 3 ( తెలంగాణ పత్రిక )



రామంతపూర్ లో ఘనంగా దసరా ఉత్సవలు దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు వల్లపు జగన్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అధ్యక్షుడు వల్లపు జగన్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆశేష జనహాయాని ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించే రామంతపూర్ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

## దసరా పండుగ సంబరాలలో పాల్గొన్న గడ్డం శేఖర్ యాదవ్.

రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 03 తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం నర్కూడ అల్లికోల్ తండా షాపూర్ తండ, మదనపల్లి కొత్త తండా, పెద్ద తుప్పర తండాలో గిరిజన నాయకులతో కల్సి తండాల్లో తుల్జాపూర్ భవాని మాత పూజా కార్యక్రమంలో శంషాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ పాల్గొని అక్కడున్న గ్రామ ప్రజలతో దసరా పండుగ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో శంషాబాద్ మండల్ ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్,ఉపాధ్యక్షులు రవీందర్ నాయక్, కొత్త తండా సర్పంచ్ దేవా నాయక్, ఉపసర్పంచ్ నాయక్ రవి నాయక్ సర్పంచి రాముల నాయక్, ఉపసర్పంచ్ సాత్విక్ నాయక్, ప్రసాద్ నాయక్, అనిల్ నాయక్, శంకర్ నాయక్, గౌస్,నజీర్ భాయ్, కుమార్ యాదవ్, రమేష్ ప్రవీణ్ సంజు బబ్లు శ్రీనాథ్ శివ యాదవ్ ప్రభుచారి ఇమ్రాన్ అభిషేక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కృష్ణ ప్రసాద్‌లి ( కెపి ) కుమార్తె అయిన (సరిత - శ్రీరామ్) ఎంగేజ్మెంట్ కార్యక్రమం లో పాల్గొన్న

**–ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, లేళా, వెంకటరెడ్డి**



కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 3 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలూరుపాడు మండల కేంద్రంలో, ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో, కృష్ణ ప్రసాద్, వారి కుమార్తె అయిన, సరిత శ్రీరామ్ ఎంగేజ్మెంట్ కార్యక్రమంలో, పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన, ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,లేళ్ల వెంకటరెడ్డి, మరియు వెంగనపాలెం మాజీ ఎంపీటీసీ,దుద్దుకూరు మధుసూదన్ రావు, మరియు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి నివాళు అర్పించిన సీఎం

**–సీఎం రేవంత్ రెడ్డిగారి తో కలిసి నివాళులర్పించిన పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 3 ( తెలంగాణ పత్రిక)



మాజీ మంత్రి దామోదర్ రెడ్డి పార్థివ దేహానికి శుక్రవారం పలువురు ప్రముఖులు నివాళి అర్పించారు సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి నివాళి అర్పించారు అనంతరం దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన అన్న బాలకృష్ణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 3 ( తెలంగాణ పత్రిక )



ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు కాయల చందు రావుల నవీన్ గౌడ్ సిద్దయ్య రోశయ్య మేడిపల్లి నవీన్ చారి మధు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ తండా గ్రామపంచాయతీలో బీసీ సర్పంచ్ రిజర్వేషన్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన ధర్మతండా వాసులు

ఖమ్మం జిల్లా :( తెలంగాణ పత్రిక)అక్టోబర్ 3



నియోజకవర్గం, కుసుమంచి మండలం ధర్మ తండా గ్రామపంచాయతీలో బీసీ సర్పంచ్ రిజర్వేషన్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన ....ధర్మ తండ గ్రామ ఓటర్లులి ఈరోజు సమావేశంలో ధర్మ త0డ పెద్దలు, యువకులు,మహిళలు మాట్లాడుతూ.. తండాలో మా రాజ్యం కావాలని 500 జనాభా కలిగిన తండాలను, గూడాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా గత ప్రభుత్వం ఏర్పాటు చేయడము జరిగి0ది. ఈ తండాలో అది కూడా స్థానికంగా లేకుండా వేరే ఊర్లో (కేశవపురం గ్రామ పంచాయతీ ) ఉన్నటువంటి బీసీ కులస్తులకు కేటాయించడంపై ధర్మ తండ గ్రామ ఓటర్లు తీవ్రంగా ఖండిస్తు.. దీనికి తక్షణమే రిజర్వేషన్లు మార్చి లంబాడి బిడ్డకు కేటాఇంచాలని, లేనియడల హైకోర్టు వెల్లి మా త0డలో మా రిజర్వేషన్ వచ్చేంతవరకు పోరాటం కొనసాగిస్తాం. దీనిపై స్థానిక మంత్రి పొంగులేటి , పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క , అలాగే CM రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి న్యాయం చేయకపోతే MPTC, ZPTC ఎలక్షన్లు బహిష్కరిస్తామని, తండావాసులు చెప్పడం జరిగింది.

# చిల్కానగర్ ఘనంగా దసరా ఉత్సవాలు

**–దసర ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో రావణ దహన కాండ జమ్మి పూజ**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 3 ( తెలంగాణ పత్రిక )





చిల్కానగర్ దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా దసరా సంబరాలు జరిపారు. చిల్కానగర్ చౌరస్తాలో రావణ సంహారం మేళా నిర్వహించారు. గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ దసరా ఉత్సవ సమితి స్థాపించి పది సంవత్సరాలు పూర్తి అవుతుందిని అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తున్నా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. భారీ సంఖ్యలో పాల్గొన్నా ప్రజలు శ్రీరాముడి ఊరేగింపు, జమ్మి పూజ, ఆడపడుచుల ఆటపాటల మధ్యలో రంగు రంగుల బాణాసంచా వెలుగులతో ఎంతో ఘనంగా దసరా ఉత్సవాలు జరిగాయి. కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిగా చిల్కానగర్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోనె శైలజ పాల్గొన్ని చిల్కానగర్ డివిజన్ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసి రావణ సంహారం చేశారు. కార్యకమం అసాతం చూపరులను కన్నుతిపకుండా నడిచింది. చిల్కానగర్ వివేకానంద చౌరస్తా మొత్తం జనసంద్రంగా మారింది. స్థానిక పెద్దలు, యువకులు మాట్లాడుతూ గోనె శ్రీకాంత్ ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ ప్రజలందరినీ ఒకచోట చేసి అందరం కలిసికట్టుగా సంఘటితంగా ఉండాలని ఉత్సవాల ప్రాముఖ్యతను మన సంస్కృతికి, సాంప్రదాయాలను ఉట్టిపడేలా ధర్మం యొక్క గొప్పతనం గురించి గోనె శ్రీకాంత్ తెలియజేస్తున్నారని ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ... ప్రజాసమస్యలపై పోరాడుతూ తన వంతుగా పేద ప్రజలకు అండగా సహాసహాకారలు అందిస్తూ.. ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ చిల్కానగర్ అభివృద్ధి కోసం ప్రజల పక్షాన గోనె శ్రీకాంత్ పోరాడుతున్నారని అన్నారు ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు గోనె అంజయ్య ముదిరాజ్, బూరుగుల రమేష్ గౌడ్, దాసరి కృష్ణ, అంబటి జగదీష్ ముదిరాజ్, కొంపల్లి బాలరాజు ముదిరాజ్ , గంగిరెడ్డి గోపాల్ రెడ్డి, ముక్కాలు రామకృష్ణ, చాతరాసి సిద్ధిరాజు, ఆడెపు అంజయ్య, కొంపల్లి రవీందర్, దాసరి సిద్ధయ్య, జిన్నా లక్ష్మి నారాయణ, పైడిపాల సాయిలు, రామచంద్రర్, పారుపాటి రాంరెడ్డి, కావాలి నర్సింహ్మా, గుర్రాల మల్లేష్, బొమ్మ రమేష్, సిక్కరి కృష్ణ ముదిరాజ్, అశోక్ చారి, తన్నీరు కొండల్ రావు, కంచర్ల అరవింద్ రెడ్డి, సంఘీ స్వామి యాదవ్, ఎక్కలదేవి నర్సింహ్మాలు, గుర్రాల భీమ్మయ్య, తౌటి కృష్ణ ముదిరాజ్, కుమ్మరి దశరథ, శ్రీనివాస్ యాదవ్, కేశవులు, నలవేలి రఘు(శేఖర్), చెక్క శ్రీను, మహేందర్, రాజు, జైదు రమేష్ మాధవేని మమత, దొంతి ప్రభావతి పాల్గొన్నారు. దసరా ఉత్సవ సమితి సభ్యులు మడిపడిగే శ్రీనివాస్, దప్పు దత్తసాయి, వేంకటేష్ యాదవ్, దివిటి రామరాజ్, కొట్టం ఉపేందర్ రెడ్డి, జి.పరశురామ్, ఇంద్రరాల రమేష్, ఆకుల రుషికేశ్, సునీల్ నాయక్, పెరుమాళ్ శివ కుమార్, శివనందు (Lion), తమ్మల సాయి, రాచకొండ శివకుమార్, శ్రీకాంత్ చారి, సబ్బని సత్యనారాయణ, జేమ్స్, సాధు గౌడ్, ఆడెపు భాను, దండు నవీన్, సుమన్ నాయక్, చల్లా నివాస్, బాలు ముదిరాజ్, దప్పు కిరణ్, చిన్నబోయిన అనిల్, చింతపండు సురేష్, శ్రీపాల్ పటేల్, బూడిద సదనంద్ గౌడ్, సబినయ్ యాదవ్, అభినయ్, నిఖిల్, సంతోష్, ఆర్ఎస్ రాజు, జైదు అక్కు, రాజేష్, సురేష్ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ లో అంబరాన్ని అంటిన దసరా సంబరాలు

**–పల్లె వాతావరణం ఉట్టిపడేలా దసరా ఉత్సవాలు**
**–భారీగా తరలివచ్చిన పట్టణ ప్రజలు**
**–పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 3 ( తెలంగాణ పత్రిక )





ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందుముల పరమేశ్వర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ కార్పొరేటర్లు మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి భూపతి రెడ్డి నర్సిరెడ్డి తదితరులు విచ్చేశారు ఈ సందర్భంగా జమ్మి పూజ రావణ దహనం తదితర కార్యక్రమాలు అతిథుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో ఉప్పల్ పట్టణ పెద్దలు, ప్రముఖులు దుబ్బ నరసింహారెడ్డి కందికంటి అశోక్ కుమార్ గౌడ్ సల్ల రాజిరెడ్డి, పాశికంటి నాగరాజు, బజార్ జగన్నాథ్ గౌడ్ బాకారం లక్ష్మణ్ గారు, బోపనపల్లి సుధాకర్ రెడ్డి చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి తెల్కల మోహన్ రెడ్డి ఈగ అంజయ్య బొమ్మగోని దాస్ గౌడ్ లింగంపల్లి రామకృష్ణ బజారు రామరాజ్ గౌడ్ బజారు పాండు పూజాల ప్రభాకర్ మేకల రామకృష్ణ రెడ్డి బూసం రఘునాథ్ రెడ్డి,ఈగ సంతోష్ ముదిరాజ్ సల్ల ప్రభాకర్ రెడ్డి,ఆగం రెడ్డి,గొరిగ ఐలయ్య దేవి రెడ్డి మంద మురళి కృష్ణ రెడ్డి,గొరిగే నాగేష్, వర్కల మదన్, సుంకు శేఖర్ రెడ్డి, మరియు ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక పోరులో.. సత్తా చాటుదాం





**–బిఆర్ఎస్ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేయాలి**
**–సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య..**

కల్లూరు అక్టోబర్ 3(తెలంగాణ పత్రిక):

జరగనున్న స్థానిక సంస్థల పోరులో బిఆర్ఎస్ అభ్యర్థులే లక్ష్యంగా పనిచేసి బిఆర్ఎస్ సత్తా చాటాలని మున్సిపాలిటీ కేంద్రంలోని డి యన్ పి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో సత్తుపల్లి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా నాయకులకు, కార్యకర్తలకు దిశ,నిర్దేశాలు తెలియజేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను విజయం దిశగా తీసుకెళ్లే క్రమంలో ప్రతి కార్యకర్త నిబద్ధతతో కృషి చేయాలని అన్నారు. అందరూ సమిష్టిగా కృషి చేసి పార్టీ విజయానికి కారకులవ్వాలని అన్నారు. అదే క్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, చేసిన మోసం ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించి వారి పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతను బహిర్గతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి నిబద్ధతతో పనిచేయాలని, అందరూ కలిసికట్టుగా ముందడుగు వేస్తే విజయాన్ని సాధించగలమని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# అంతా మా ఇష్టం సమయపాలన పాటించని కనకదుర్గ వైన్స్ షాపు

**-రాత్రి 10 దాటినా మద్యం అమ్మకాలు మామూలే**

**-వైన్స్ యాజమాన్యం చెప్పిందే మాట ఆడిందే ఆట**

నార్సింగి అక్టోబర్ 03 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో కనకదుర్గ వైన్స్ దుకాణ దారులు ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి ఇష్టా రీతిన వ్యవహరించడం తో పేదల జేబులకు చిల్లు పడుతుంది. కూలీలు చేస్తూ కాయా కష్టం చేస్తూ సంపాదించిన డబ్బులు మద్యం దుకాణదారులు దోచుకుంటున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 గం నుంచి రాత్రి 10 గం వరకు అమ్మకాలు జరపాల్సి ఉన్నా తమకు అడిగే వారు ఎవరు అంటూ ఇష్టా రీతిన వ్యవహరిస్తున్నారు.పట్టణంలో కనకదుర్గ వైన్స్ యాజమాన్యం చెప్పిందే మాట ఆడిందే ఆటగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉదయం 9 గం నుంచే మద్యాన్ని అక్రమంగా అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్నారు.క్వార్టర్ మందు నిర్ణీత ధర కంటే రూ.40 నుంచి రూ.50 ఎక్కువగా



అమ్ముతూ గరిబోల్ల జేబులను గుల్ల చేస్తున్నారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాత్రి పది గంటలకే మద్యం దుకాణం మూయ వలసి ఉండగా ఈ నెల 2వ తేదిన గురువారం గాంధీ జయంతితో పాటు దసరా పండుగ రావడంతో 1 న బుధవారం రాత్రి సుమారు 11:30 గం వరకు దుకాణం తెరిచి అమ్మకాలు సాగించారు. సమయం దాటినా దుకాణం తెరిచి ఉంచడం మద్యం అమ్మకాలు సాగిస్తుండడం పట్ల పలువురు ప్రశ్నించగా దుకాణ దారుడు "మా ఇష్టం మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి"అంటూ దురుసుగా వ్యవహరించారు.సమయం మించినా అమ్మకాలు కొనసాగిస్తుండడం రోజు ఉదయం నిర్ణిత సమయానికన్నా ముందే అమ్మకాలు మొదలుపెట్టడం ఇష్టా రీతిన ధర వసూలు చేయడం పట్ల పలువురు మండి పడుతున్నారు.ఈ తతంగం అంతా దాదాపు రోజూ జరుగుతున్నా సంభందిత ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం పట్ల పలువురు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు.ఈ తతంగం అంతా ఎక్సైజ్, పోలీసు అధికారులకు తెలిసినా పట్టించుకోక పోవడానికి మామూళ్లు కారణమని పలువురు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా కలెక్టర్ సంభందిత శాఖల ఉన్నత అధికారులు స్పందించి తగు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.కనక దుర్గా వైన్స్ వ్యవహారం పై వివరణ కోసం రామాయంపేట ఎక్సైజ్ సీఐ ను ఫోన్ లో సంప్రదించడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

# ముప్పనపల్లి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కి ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు

**-అందజేసినా తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కుంజా సూర్య,**

కన్నాయిగూడెం (తెలంగాణ పత్రిక)అక్టోబర్ 3,జిల్లా బ్యూరో,

ములుగు జిల్లా, కన్నాయిగూడెం, మండలం, ముప్పె నాపెల్లి, అంబేద్కర్ యువజన సంఘం, ఆధ్వర్యంలో, నిర్వహించిన, వాలీబాల్ టోర్నమెంట్ ఫైనల్ ఆటల్లో గెలుపు ఓటములు సహజం ఎవరు కూడా బాధపడవద్దు... కుంజా సూర్య, శుక్రవారం అనగా ఈరోజునా మంత్రివర్యలు సీతక్క ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షుడు పైడకుల అశోక్ సూచనల మేరకు కన్నాయిగూడెం మండలం ముప్పనపల్లి గ్రామంలో గత మూడు రోజుల నుండి నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్లో భాగంగా ఈరోజు ఫైనల్స్ ఉండగా విజేతలకు బహుమతుల పంపిణికి ముఖ్య అతిథులుగా వచ్చిన కుంజా సూర్యమొదటి బహుమతి పూసురు 20000/వెలతో పాటు శిల్డ్ ని కుంజాసూర్య అన్న ఇచ్చారు రెండవ బహుమతి సర్వాయి 10000/వెలతో పాటు శిల్డ్ కుంజా సూర్య అన్న ఇచ్చారు మూడవ బహుమతి నిమ్మగూడెం 7000/వెలతో పాటు శిల్డ్ కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఎండీ, అప్సర్ ఇచ్చారు స్పెషల్ బహుమతి కిందాత నాలుగవ బహుమతి ముప్పనపల్లి కి 4000/వేల రూపాయలు కుంజా సూర్య అన్నఇచ్చారు.వీటితో పాటు ముప్పనపల్లి మేనేజ్మెంట్ టీంకు దాతలుగా డ్రస్ కోడ్ ను





కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ ఇంచార్జి జాడి రాంబాబు,మాజీ సర్పంచ్ చిదరీ మౌనిక సుమన్ పంపిణీ చేసారు విజేతలకు మూడు బహుమతుల శిల్డ్ ని జే ఏ సి అధ్యక్షులు ముదురుకొల్లా బిక్షపతి ఇచ్చారు ఈ టోర్నమెంట్ కు చాలా మంది దాతలు ముందుకు వచ్చి వారికీ తోచినంత సహాయం చేసారని అంబేద్కర్ యువజన కమిటీ తరుపున శాలువతతో సన్మానం చేసి పేరు పేరునా ధన్యవాదములు తెలియజేసారు,సూర్య అన్న, మాట్లాడుతూ ముందుగా గెలిచినా జట్లకు కృతజ్ఞతలు తెలియజేసి ఆటలో గెలుపు ఓటములు సహజం ఎవరు కూడా బాధపడవద్దు యువతరం కదలి రావాలి ఆటలతో పాటు విద్య, చక్కగా చదుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని ముఖ్యంగా యువత ఈ కాలంలో డ్రగ్స్, మద్యం, సెల్ ఫోన్స్, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు అవుతున్నారు దానికి దూరంగా ఉండి గొప్పగొప్ప చదువులు చదువుకొని ఆటల్లో పాటల్లో అన్ని రంగాల్లో ముందుకు వెళ్లి మీ తల్లిద్రంద్రులకి పేరు తీసుకురావాలి కన్నాయిగూడెం మండలం వెనక పడ్డ ప్రాంతం కాబట్టి మీకు ఎలాంటి అవసరం ఉన్న మీకు కావాల్సిన ఆట వస్తువులు కానీ ఇతర యువకుల అభివృద్ధి కార్యక్రమాలు ఇంకా మరి ఎన్నో టోర్నమెంట్ ఆటలు, ప్లే గ్రౌండ్స్ కి సంబదించి ఏమైనా సమస్యలు ఉన్నా పార్టీలు అని కాకుండా నాకు తెలియజేయండి నా ద్వారా కాకపోయినా అమ్మగారితో మాట్లాడి అభివృద్ధి చేయడానికి సిద్ధంగా ఉన్న మీకు సూర్య అన్న, ఉన్నారని మారవవద్దు మీకోసం మీ కన్నాయిగూడెం మండలం కోసం అభివృద్ధి చేయడానికి నేను సిద్ధంగా ఉన్న అని మాట్లాడారు,ఈ కార్యక్రమం లో కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ నాయకులు, జిల్లా నాయకులు, జిల్లా నాయకులు, వివిధ హెూదాల నాయకులు, యూత్ నాయకులు, మాజీ ప్రతినిధులు, అన్ని సంఘాల అధ్యక్షుడు నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

గొల్లపల్లి అకోబర్ 03తెలంగాణ పత్రిక

వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ వక్త, శ్రీ వేముల సంతోష్ జీ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా గొల్లపల్లి మండలం లోని ఇస్రాజ్ పల్లి ఆర్ ఎస్ ఎస్, ఉప మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక యాదవ సంఘ్ భవనం లో విజయదశమి ఉత్సవం కార్యక్రమంలో ప్రధాన వక్తగా పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు





హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా. శ్రీ బాలసాని లక్ష్మణ స్వామి, బుదారపు శ్రీహరి జిల్లా సంపర్క్ ప్రముఖ్, అందే శ్రీనివాస్, శ్రీగద్దె రవి, కందుకూరి చిరంజీవి, బైరం నారాయణ, బత్తుల శ్రీనివాస్, గండ్ర ప్రసాద్ రావు, సంగెం మల్లేశం, మతులపురం సతీష్, సిద్దుల రాజేశం, స్వయం సేవక్ లు, మాతలు, తదితరులు పాల్గొన్నారు

# కూసుమంచి గ్రామంలో బీసీ బిడ్డగా బీజేపీ పార్టీ ఎంపిటిసి రేసులో ఉన్న మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్

(తెలంగాణ పత్రిక)అక్టోబర్ 3కూసుమంచి



ఖమ్మం జిల్లా: కూసుమంచి మండలం గ్రామంలో మంద చంద్రశేఖర్ గౌడ్ భారతీయ జనతా పార్టీ యువ మోర్చా మండల అధ్యక్షుడు 2018 బీజేపీ పార్టీ లో జాయినింగ్ అయ్యారు కూసుమంచి మండలం గ్రామంలో బీసీ బిడ్డగా ఎంపిటిసి రేసులో ఉన్నాడు మరియు పలు అభివృద్ధి కార్యక్రమంలో..పార్టీ కార్యక్రమంలో తరచుగా చురుకుగా ఆయా కార్యక్రమంలో నవ్య పాల్గొన్నారు . ఈమె మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని ఉన్నాను బీసీలకు అన్యాయం చేయకూడదని బీసీ బిడ్డగా బీసీ నాయకత్వంలో మండలంలో గ్రామంలో ఏ ప్రాబ్లంస్ వచ్చిన నేనున్నానంటూ ఎ టైం లొ ఐన సమస్యలు వచ్చినా ప్రజలకు ఎప్పుడు నేను అందుబాటులో ఉంటానని ఫోన్ చేసిన సమస్యను పరిష్కరిస్తానని మండలంలో గ్రామాల్లో చాలా సమస్యలు ఉన్నాయి , ఏ సమస్య అయినా పరిష్కరిస్తానని అన్నరు బీజేపీ పార్టీ ని నమ్ముకుంటూ బి ఫాం టికెట్ నాకు వస్తుందని కుసుమంచి గ్రామస్తులు మరియు ప్రజలు నావైపు ఉన్నారని , ఒక్కసారి నాకు అవకాశం ఇచ్చి సీటు -అధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీటీసీ గ అవకాశం కోరుకుంటుంది అని ఈమె తెలిపారు ఈమె నా భర్త కూడా పార్టీ నమ్ముకుని పని చేస్తున్నాడని 24 గంటలు పని చేస్తున్నాడని బిజెపి పార్టీ నమ్ముకొని ఉన్నాడని బీసీ బిడ్డగా ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నాడు మంద చంద్రశేఖర్ తెలిపారు.

# ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థినీకి

**-ఏ బ్యాక్ టు ది సొసైటీ సన్మానం**



అక్టోబర్ 3. ఖమ్మం (తెలంగాణ పత్రిక)

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన మెడికల్ సిట్లల్లో హైదరాబాద్ టాప్ గాంధీ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ లో మొదటివిడతలోనే సీట్ సాధించిన ఎం.వేణుమాధవ్ శోభారాణి దంపతుల కుమార్తె, ఎం. "వైష్ణవి" ని పే బ్యాక్ టు ది సొసైటీ తరపున సిహెచ్.కనకయ్య, జె.లక్ష్మణ్ రావు, వి.మోహన్ తదితరులం అభినందించి శాలువాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు సిహెచ్ కనకయ్య మాట్లాడుతూ నేటి యువత కు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పినట్లు ఈ వ్యవస్థ లో సామాజిక మార్పు తేవాలంటే అత్యంత శక్తివాంతమైన ఆయుధం విద్య అని ఆ విద్యతోనే ఏదైనా సాధించవచ్చని అన్నారు.

# సెప్టెంబర్ లో పామాయిల్ టన్ను గెలలు ధర రూ.19,400

**-రెండు నెలలుగా రూ 19 వేలకు తగ్గని గెలలు ధర**

**- టన్ను గెలలు ధర రూ.25 వేలు స్థిరీకరించాలి**

**- పామాయిల్ సాగు దారులు**



(తెలంగాణ పత్రిక)

సెప్టెంబర్ లో సేకరించిన పామాయిల్ గెలలు ధరను ఆయిల్ ఫెడ్ అక్టోబర్ లో ప్రకటిస్తుంది.గత నెలకు చెల్లించాల్సిన టన్ను గెలలు ధర రూ.19400 లు నిర్ణయించారు. ఆగస్ట్ లో టన్ను గెలలు ధర రూ.19107 లు చెల్లించారు. సెప్టెంబర్ టన్ను కు ధర 293 లు స్వల్పంగా పెరిగింది. అయితే ఈ రెండు నెలలు లోనూ టన్ను గెలలు ధర రూ 19 వేలకు తగ్గకుండా నిలకడగా ఉంది. ప్రస్తుతం పామాయిల్ గెలలు సేకరణ కూలీలు, డ్రైవర్ ల వేతనాలు,డీజిల్ ధరలు పెంపుతో రవాణా వ్యయం పెరిగిన దృష్ట్యా టన్ను గెలలు కనీస ధర రూ.25 వేలుగా స్థిరీకరించే విధంగా ఆయిల్ ఫెడ్, ప్రభుత్వం రైతుకు అండగా ఉండాలని పామాయిల్ సాగు దారులు కోరుతున్నారు.

# నిజాంసాగర్ ప్రాజెక్టుకు భారీ వరద



(తెలంగాణ పత్రిక)

ఎక్కువ ప్రాంతాలతో పాటు జిల్లాలో వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి నిజాంసాగర్ ప్రాజెక్టులోకి భారీ వరద కొనసాగుతుంది. శుక్రవారం సాయంత్రం 6 గంటల వరకు ప్రాజెక్టులోకి 1,08,363 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరగా.. 5 వరద గేట్లు ఎత్తి మంజీరా నదిలోకి నీటిని విడుదల చేస్తున్నారు. మంజీరా నదిలోకి 38,935 క్యూసెక్కుల నీటిని, ప్రధాన కాలువ ద్వారా 900 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్టు ప్రాజెక్టు ఏఈఈ సాకేత్, అక్షయ్ తెలిపారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 17.802టీఎంసీలకు గాను ప్రస్తుతం ప్రాజెక్టులో 14.803టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు చెప్పారు. కాబట్టి కాలువ,నది పరివాహక ప్రాంతలలోనీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.